మన సమగ్ర ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY




| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 20.09.2026 | సంపుటి : 01 | సంచిక : 261 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SUNDAY | 20.09.2026 | Volume : 01 | Issue : 261 | Pages : 12 | Cost : 2/- |



# యూపీఐపై చార్జీల కత్తి

- ప్రజల చెల్లింపులపై కొత్త భారానికి రంగం సిద్ధం
- మోడీ సర్కారు డిజిటల్ మోడల్‌కు ఇదేనా కొత్త దిశ?
- డిజిటల్ ఇండియా అంటూ కేంద్రం ప్రచారం
- ఎండీఆర్ పేరుతో వినియోగదారులపై పరోక్ష వడ్డన!
- కేంద్రం నిర్ణయంపై ఆర్థిక నిపుణులు విస్మయం

**న్యూఢిల్లీ 19 :** డిజిటల్ ఇండి యా.. నగదు రహిత ఆర్థిక వ్యవస్థ.. ఆర్థిక సాధికారత అంటూ ప్రచారం చేసుకుంటున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇప్పుడు యూపీఐ వ్యవస్థలో ఛార్జీల చర్చను తెరపైకి తెచ్చింది. ప్రజల రోజువారీ జీవితంలో అంతర్భాగంగా మారిన యూపీఐపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించే నిర్ణయం.. డిజిటల్ చెల్లిం పుల సౌలభ్యంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రజల కు ఉచితంగా, సులభంగా అందుబాటులో ఉన్న వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన సమ యంలో.. నిర్వహణ ఖర్చుల పేరుతో కొత్త ఆర్థిక నమూనాను తీసుకురావడం ఎందుకు? ప్రజలపై పరోక్ష భారం పడనుందా? మిగతా2లో...

# వికసిత్ భారత్‌లో తెలంగాణది
# కీలక పాత్ర



- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం
- దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ వాటాను 5 నుంచి 10 శాతానికి పెంచే దిశగా ప్రణాళిక
- ప్రభుత్వ రుణాలపై ఆధారపడే విధానం నుంచి ప్రయివేటు, సంస్థాగత పెట్టుబడుల సమీకరణ వైపు అడుగులు
- క్యూర్-ప్యూర్-రేర్ విధానంతో రాష్ట్రవ్యాప్తంగా సమతుల్య అభివృద్ధి
- 30 వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీ
- యువతే తెలంగాణకు అతిపెద్ద బలం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 19 :**వికసిత్ భారత్-2047 లక్ష్య సాధనలో తెలంగాణ కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. దేశం నిర్దేశించుకున్న భారీ ఆర్థిక లక్ష్యాలను సుదూర ఆశయాలుగా కాకుండా, తక్షణ కార్యాచరణ బాధ్యతగా తెలంగాణ భావిస్తోందని వివరించారు. కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో న్యూఢిల్లీలో జరిగిన 'వికసిత్ భారత్ దిశగా భారతదేశ ప్రయాణానికి ఆర్థిక వనరుల సమీకరణ' సదస్సులో శనివారం డిప్యూటీ సీఎం ప్రసంగించారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, ఆర్థిక నిపుణులు ఈ సదస్సులో పాల్గొన్నారు. తెలంగాణ నుంచి డిప్యూటీ సీఎంతో పాటు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.వికసిత్ భారత్ నిర్మాణాన్ని కేంద్రం లేదా రాష్ట్రాలు విడివిడిగా సాధించలేవని, సహకార సమాఖ్య స్ఫూర్తితో కేంద్రం--రాష్ట్రాలు కలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు వనరులను సమర్థంగా సమీకరించడంతో పాటు బలమైన సంస్థలు, పరస్పర సహకార విధానాలు అవసరమన్ని తెలిపారు. తెలంగాణ కేవలం నిధులను కోరేందుకు కాకుండా, స్పష్టమైన అభివృద్ధి ప్రణాళిక, ఆర్థిక వనరుల సమీకరణకు నిర్దిష్ట విధానం, దీర్ఘకాలిక లక్ష్యంతో ఈ చర్చలో భాగస్వామ్యమవుతోందని తెలిపారు. **ప్రయివేటు పెట్టుబడుల సమీకరణకు ప్రాధాన్యం** 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను నిర్మించాలంటే మౌలిక వసతులకు నిధులు సమకూర్చే విధానంలో మిగతా2లో...

## రష్యాపై కఠిన ఆంక్షల బిల్లుపై
# ట్రంప్ సంతకం

**- భారత్‌కు 100 శాతం టారిఫ్ ముప్పు..!**



**వాషింగ్టన్ సెప్టెంబర్ 19 :** రష్యా నుంచి చమురు, గ్యాస్ దిగుమతి చేసుకునే దేశాలపై అత్యధికంగా 100 శాతం వరకు సుంకాలు విధించే నూతన ఆంక్షల బి ల్లుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధి కారికంగా సంతకం చేశారు. మిగతా2లో...

## మరిన్ని రంగుల్లో
# యూనిఫామ్స్ ఇవ్వండి

- వచ్చే ఏడాది కోసం ఇప్పటి నుంచే ప్రణాళిక చేయాలి
- విద్యార్థులకు నాణ్యమైన సామాగ్రి ఇవ్వాలి
- సమీక్షా సమావేశంలో సీఎం ఏ రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబర్ 19 :** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించే యూనిఫాం మరింత ఆకర్షణీయమైన రంగుల్లో ఉండాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి సూచించారు. డిజైన్లలో వైవిధ్యానికి ప్రయత్నించాలని చెప్పారు. శనివారం నాడాయన విద్యార్థులకు అందించే యూనిఫాం, ఇతర సామగ్రి పంపిణీపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పీ సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులుతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు సబ్యసాచి ఘోష్, బాల మాయాదేవి, అహ్మద్ నదీమ్, దివ్య దేవరాజన్, నవీన్ నికోలస్, శ్రుతి ఓజా, మిగతా2లో...



## వరంగల్ విమానాశ్రయానికి పేరును
# సూచించండి :సీఎం

**హైదరాబాద్,సెప్టెంబర్ 19 :** ప్రజలు సుదీర్ఘకాలంగా ఎదురు చూసిన కల సాకారం కాబోతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రపంచస్థాయి ప్రమా ణాలతో కూడిన వరంగల్ ఎయిర్ పోర్టులో విమానాలు ఎగరబోతున్నాయని తెలిపారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ దీర్ఘకాలంగా పెండింగ్ కలను నెరవేర్చలేదని తెలిపారు. దానికి బదులుగా ఆ పార్టీ నాయకులు విలాసవంతమైన ఫాంహౌస్‌లు, మిగతా2లో...

## హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు
# శ్రీరామరక్ష

- ఫిరాయింపులను ప్రోత్సహించిన బీఆర్ఎస్ కు చెంపపెట్టు
- ఎప్పుడు ఉప ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ సిద్ధం
- కేసీఆర్ ఫాంహౌజ్ పై ప్రజలకు నిజాలు తెలియాలి
- బీజేపీది పార్టీలను చీల్చేతత్వం
- మోదీ, అమిత్‌షా ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారు : పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్







## తెలంగాణలో మరో 5 రోజుల వరకు
# భారీ వర్షాలు..

- బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా పెరగనున్న వానలు
- ములుగు, ఖమ్మం సహా పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- రాష్ట్రంలో ఇప్పటివరకు 19 శాతం లోటు వర్షపాతం నమోదు
- అప్రమత్తంగా ఉండాలన్న అధికారులు

## ఎల్‌నినో రాష్ట్రంలోనే ఉందా!
# ఆంధ్రా, కర్నాటకలో లేదా.?

- ప్రకృతిది కాదు..కాంగ్రెస్ తెచ్చిన కరువు
- రేవంత్ రెడ్డిది అసమర్థ పాలన..ఎకరం ఎండినా సీఎందే బాధ్యత
- పార్టీ ఫిరాయింపులో హైకోర్టు తీర్పు చెంపపెట్టు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- వనపర్తి జిల్లాలో జూరాల కాలువ, సబ్ స్టేషన్ల పరిశీలన



ప్రజావాణి
తెలుగు డైలీ



# యూపీఐపై చార్జీల కత్తి

(మొదటి పేజీ తరువాయి)

అన్నదే ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది. కేంద్రం తాజా నిర్ణయంపై ఆర్థిక నిపుణులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. **'నాలుగు శాతమే' అంటూ ప్రభావాన్ని తగ్గించి చూపే ప్రయత్నం** రూ. 2,000లోపు లావాదేవీలు 96 శాతం ఉన్నాయని, కేవలం 4 శాతం వ్యాపారి లావాదేవీలకే ఎండీఆర్ వర్తిస్తుందని ఎన్‌పీసీఐ వివరణ ఇచ్చింది. అయితే లావాదేవీల సంఖ్యను మాత్రమే చూపిస్తూ సమస్యను చిన్నదిగా చూపడం సరైన విధానం కాదని ఆర్థిక నిపుణులు అంటున్నారు. మొత్తం వ్యాపారి లావాదేవీల విలువలో 67 శాతం రూ. 2,000కు మించిన లావాదేవీల నుంచే వస్తున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. వైద్య ఖర్చులు, పాఠశాల ఫీజులు, ఇంటి అద్దెలు, నెలవారీ సరుకులు, మొబైల్ ఫోన్ కొనుగోళ్లు వంటి సాధారణ అవసరాల్లోనూ రూ. 2,000కు మించిన చెల్లింపులు ఉంటాయి. అందువల్ల ఎండీఆర్ ప్రభావం కొద్దిమంది సంపన్నులకు మాత్రమే పరిమితమవుతుందని చెప్పడం వాస్తవ పరిస్థితిని పూర్తిగా ప్రతిబింబించదని వారు చెప్తున్నారు. **వ్యాపారుల ఖర్చులు.. ప్రజలపై పరోక్ష భారం** ఎండీఆర్ ఛార్జీలను వినియోగదారులపై మోపకూడదని ప్రభుత్వం చేప్తోంది. అయితే వ్యాపారుల ఖర్చులు పెరిగినప్పుడు వాటిని ఇతర మార్గాల్లో భర్తీ చేసే అవకాశాన్ని పూర్తిగా కొట్టిపారేయలేం. ఇప్పటికే వివిధ డిజిటల్ సేవల్లో కన్వీనియెన్స్ ఫీజులు, ప్లాట్‌ఫామ్ ఫీజులు, ఇతర రుసుముల పేరుతో వినియోగదారులపై ఖర్చులు పెరుగుతున్నాయి. యూపీఐ లావాదేవీలకు సంబంధించిన ఖర్చులు పరోక్షంగా వినియోగదారులకు చేరకుండా పటిష్ఠమైన నియంత్రణ వ్యవస్థ ఉందా? అన్నదే కీలకంగా మారింది. ప్రజలకు అందుబాటులో ఉన్న డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చే ముందు, దాని ప్రభావాలపై ప్రభుత్వం సమగ్రంగా వివరాలు వెల్లడించాలని మేధావులు సూచిస్తున్నారు.

# రష్యాపై కఠిన ఆంక్షల బిల్లుపై ట్రంప్ సంతకం

(మొదటి పేజీ తరువాయి)

ఈ చట్టాన్ని అమలు చేసే విషయంలో ట్రంప్ యంత్రాంగానికి విస్తృతమైన అధికారాలు లభించాయి. దీంతో భారత్, చైనా దేశాలు తీవ్రమైన అమెరికా సుంకాల ముప్పును ఎదుర్కొనే అవకాశం ఉంది. ఈ నూతన చట్టం ప్రకారం.. రష్యా నుంచి అత్యధికంగా ముడిచమురు లేదా గ్యాస్ దిగుమతి చేసుకునే టాప్–5 దేశాల నుంచి అమెరికాలోకి దిగుమతయ్యే వస్తువులపై 30 రోజుల్లోపు 100 శాతం వరకు టారిఫ్‌లు విధించడానికి వీలుంటుంది. అదే విధంగా ఈ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత కొత్తగా రష్యా ఇంధనాన్ని కొనుగోలు చేసే దేశాలు లేదా రష్యా ఆంక్షల నుంచి తప్పించుకోవడానికి సహకరిస్తున్న టాప్–5 దేశాలను కూడా ఈ నిబంధన వర్తింపజేయనున్నారు. భారత్, చైనా దేశాలు రష్యన్ ఆయిల్‌ను కొనుగోలు చేస్తున్న ప్రధాన దేశాల జాబితాలో ఉన్నప్పటికీ ఈ బిల్లులో నిర్దిష్ట దేశాల పేర్లను స్పష్టంగా పేర్కొనలేదు. అలాగే టాప్–5 జాబితాను ఏ ప్రాతిపదికన లెక్కిస్తారనే దానిపై కూడా స్పష్టత లేదు. దీనివల్ల ఏ దేశాలపై సుంకాలు విధించాలనే అంశంపై ట్రంప్ యంత్రాంగానికి పూర్తి విచక్షణాధికారం లభించింది. నవంబర్‌లో మధ్యకాలిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వినియోగదారులపై భారం పడకుండా, ఇంధన ధరలు పెరగకుండా ట్రంప్ ఈ నిర్ణయం అమలులో కొంత సమయం తీసుకోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. గత 40 ఏళ్లలో కార్యనిర్వాహక శాఖకు కాంగ్రెస్ కొత్త టారిఫ్ అధికారులను కట్టబెట్టడం ఇదే మొదటిసారని వైట్‌హౌస్ లెజిస్లేటివ్ డైరెక్టర్ జేమ్స్ బ్రైడ్ తెలిపారు. కాగా ఏ దేశాలను లక్ష్యంగా చేసుకుంటారనే దానిపై స్పష్టత లేకపోవడం పట్ల ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత్, బ్రెజిల్, జపాన్, యూరోపియన్ యూనియన్ దేశాల పేర్లు పరిశీలనలో ఉన్నట్లు నేషనల్ ఫారిన్ ట్రేడ్ కౌన్సిల్ ఉపాధ్యక్షురాలు జెనెట్ చు తెలిపారు. కొత్త టారిఫ్‌లు తమ ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం చూపుతాయని భారత్ ఇప్పటికే హెచ్చరించగా, అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధంగా అమెరికా అనుసరిస్తున్న ఏకపక్ష విధానాలను చైనా తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ బిల్లులోని నిబంధనలు అస్పష్టంగా ఉన్నాయని, అధ్యక్షుడు తన విచక్షణాధికారాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని కొందరు

# వికసిత్ భారత్‌లో తెలంగాణది కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

మార్పు అవసరమని భట్టి విక్రమార్క వివరించారు. రోడ్లు, వంతెనలు, ఇతర మౌలిక వసతుల కోసం ప్రభుత్వ రుణాలపైనే అధికంగా ఆధారపడే పద్ధతి నుంచి క్రమంగా మారాల్సిన అవసరం ఉందన్నారు. ప్రయివేటు పెట్టుబడులు, సంస్థాగత నిధులు, సావరిన్ ఫండ్స్ నుంచి అధిక మొత్తంలో పెట్టుబడులను సమీకరించి, ప్రభుత్వ నిధులను వ్యూహాత్మకంగా వినియోగించే నమూనా వైపు తెలంగాణ అడుగులు వేస్తోందన్నారు. ప్రాజెక్టుల్లో పెట్టుబడిదారుల రిస్కును తగ్గించడం, వయబిలిటీ గ్యాప్‌లను పూడ్చడం, ప్రయివేట్ పెట్టుబడులకు విశ్వాసం కల్పించడం వంటి అంశాల్లో ప్రభుత్వ నిధులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఇందుకోసం పబ్లిక్––ప్రయివేట్ భాగస్వామ్యాలు (పీపీపీ), గ్రీన్ బాండ్లు, బ్లెండెడ్ ఫైనాన్స్ వంటి మార్గాలను బలోపేతం చేస్తున్నట్టు చెప్పారు. **క్యూర్–ప్యూర్–రేర్‌తో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి** అభివృద్ధి ఒకే నగరానికి పరిమితం కాకూడదని, అదే సమయంలో గ్రామీణ ప్రాంతాలు వెనుకబడకూడదన్న లక్ష్యంతో తెలంగాణ క్యూర్–ప్యూర్–రేర్ పేరుతో మూడు పరస్పర అనుసంధానిత ఆర్థిక ప్రాంతాలతో ప్రత్యేక అభివృద్ధి నమూనాను రూపొందించిందని డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ కేంద్రంగా క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్)ను అత్యున్నత సేవలు, కృత్రిమ మేధ, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, ఫిన్‌టెక్, లైఫ్ సైన్సెస్, నాలెడ్జ్ ఆధారిత పరిశ్రమలకు కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. ప్రధాన రవాణా మార్గాల వెంట ప్యూర్ (పెరీ–అర్బన్ రీజియన్)ను పారిశ్రామిక, తయారీ రంగాలకు కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్టు తెలిపారు. రేర్ (రూరల్ అగ్రికల్చరల్ అండ్ రీసోర్సెస్ ఎకానమి) ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు తీసుకురానున్నట్టు చెప్పారు. **30 వేల ఎకరాలకు పైగా భారత్ ఫ్యూచర్ సిటీ** దేశంలో భవిష్యత్ నగరాలకు నమూనాగా 30 వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలో తొలి నెట్–జీరో, ఏఐ ఆధారిత గ్రీన్ మెగాసిటీగా దీన్ని తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలు, అంతర్జాతీయ పరిశోధనా కేంద్రాలు, క్లీన్ టెక్నాలజీ పార్కులు, పర్యావరణహిత నివాస ప్రాంతాలు ఇందులో భాగంగా ఉంటాయని వివరించారు. **3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం** తెలంగాణ బలమైన ఆర్థిక పునాదులతో తదుపరి దశ వృద్ధికి సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. 2025–26లో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) రూ. 17.82 లక్షల కోట్లకు చేరిందని, ప్రస్తుత ధరల ప్రకారం 10.7 శాతం వృద్ధి నమోదైందన్నారు. స్థిర ధరల ప్రకారం వాస్తవ జీఎస్‌డీపీ వృద్ధి 8.5 శాతంగా అంచనా వేస్తున్నట్టు చెప్పారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 4,18,931కు చేరిందని, ఇది జాతీయ సగటు రూ. 2,19,575తో పోలిస్తే దాదాపు రెండింతలని వివరించారు. సేవల రంగం 13.5 శాతం, ద్వితీయ రంగం 9.4 శాతం వృద్ధి సాధించాయని తెలిపారు. ప్రస్తుత వృద్ధి పథంలో కొనసాగితే 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థ 1.21 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా ఉందని, అయితే 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని సంకల్పించామని ప్రకటించారు. తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ వాటాను ప్రస్తుతం ఉన్న దాదాపు 5 శాతం నుంచి 10 శాతానికి పెంచాలన్నది లక్ష్యమని తెలిపారు. **యువతే తెలంగాణకు అతిపెద్ద బలం** 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు మౌలిక వసతులు, పెట్టుబడులతో పాటు మానవ వనరులే అసలైన పునాది అని డిప్యూటీ సీఎం అన్నారు. తెలంగాణ యువతే రాష్ట్రానికి అతిపెద్ద బలమని వివరించారు. ఉన్నత విద్యకు, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు ప్రముఖ అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఆర్థిక వృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికీ చేరాలని, సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యం రాష్ట్రానికే పరిమితమైనది కాదని, 2047 నాటికి సుసంపన్నమైన, స్వావలంబనతో కూడిన వికసిత్ భారత్ నిర్మాణానికి తెలంగాణ అందించే భాగస్వామ్యమని డిప్యూటీ సీఎం

# హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు శ్రీరామరక్ష

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 :** పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్ష అని పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. రాష్ట్రంలో ఈ ఫిరాయింపుల కల్చర్ ను తెచ్చిన కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీలకు ఇది చెంపపెట్టు అని విమర్శించారు. మూడు రోజులుగా ఢిల్లీలో ఉన్న మహేశ్ కుమార్ గౌడ్... శనివారం తెలంగాణ భవన్ లోని శబరీ బ్లాక్ లో మీడియాతో చిట్‌చాట్ చేశారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. 2014, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వమే పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందని గుర్తు చేశారు. టీడీపీలో గెలిచిన తలసాని, కాంగ్రెస్ నుంచి గెలిచిన సబిత, ఇతర పార్టీల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలకు నేరుగా మంత్రి పదవులు ఇచ్చిన చరిత్ర బీఆర్ఎస్ ది అని మండిపడ్డారు. అలాగే కాంగ్రెస్‌కు చెందిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లోకి తీసుకుని ప్రతిపక్షానికి శాసనసభలో సరైన హోదా లేకుండా చేశారన్నారు. ఇప్పుడు పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతలు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పార్టీ ఫిరాయింపుల విషయంలోనూ అప్పటి ప్రభుత్వం అనుసరించిన విధానాలను రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదన్నారు. **ప్రభుత్వాన్ని కూల్చుతామన్నారు...** పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే ముందు తమ ప్రభుత్వ



హయాంలో జరిగిన పరిణామాలను గుర్తు చేసుకోవాలని బీఆర్ఎస్ నేతలకు పీసీసీ చీఫ్ హితవు పలికారు. ప్రధానంగా ఆనాటి సీఎం కేసీఆర్ అనేక నిబంధనలు ఉల్లంఘించి, ఫిరాయింపులను ప్రోత్సహించారని మండిపడ్డారు. **బీజేపిది పార్టీలను చీల్చే సంస్కృతి...** దేశవ్యాప్తంగా పార్టీ ఫిరాయింపులను బీజేపీ కూడా ప్రోత్సహించిందని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. ఫిరాయింపులతో ఆగకుండా... పార్టీలను చీల్చి లబ్ది పొందే సంస్కృతికి తెరలేపిందని తీవ్రంగా మండిపడ్డారు. టీ–ఎంసీ, శివసేన, ఎన్‌సీపీ వంటి పార్టీలను చీల్చి పలు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీశారని ఆరోపించారు. పార్టీ ఫిరాయింపులపై దేశవ్యాప్తంగా ఒకే విధమైన రాజకీయ ప్రమాణాలు ఉండాలని అన్నారు. కాగా... ఎవరికి మంత్రి పదవులు ఇవ్వాలి, ఎప్పుడు ఇవ్వాలనే నిర్ణయం పూర్తిగా సీఎం రేవంత్‌రెడ్డిదేనన్నారు. పార్టీ, ప్రభుత్వానికి సంబంధించిన అంశాల్లో అధిష్టానం, ముఖ్యమంత్రి నిర్ణయాలకు అనుగుణంగానే ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.

# వరంగల్ విమానాశ్రయానికి పేరును సూచించండి :సీఎం

(మొదటి పేజీ తరువాయి)

వారి కుటుంబ ఇష్టాలను తీర్చుకోవడంలోనే శ్రద్ధ చూపించారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో కల నిజం కాబోతుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మామునూరు ఎయిర్ పోర్ట్ భూసే కరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించిందని గుర్తుచేశారు. అవసరమైన భూమిని పూర్తిగా సేకరించి ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించినట్టు తెలిపారు. అది ఒక విమానా శ్రయం మాత్రమే కాదనీ, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉద్యోగాలు, పెట్టుబడులకు ప్రవేశ ద్వారమని ముఖ్యమంత్రి అభివర్ణించారు. మామునూరు ఎయిర్ పోర్ట్ నుంచి విమానాలు గాలిలో ఎగరడం అంటే అది అభివృద్ధి చెందుతున్న, అనుసంధానమవుతున్న తెలంగాణకు సంకేతమని తెలిపారు. వరంగల్ లో రాబోయే నూతన విమానాశ్రయానికి పేరు పెట్టేందుకు సూచనలు ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు.

# మరిన్ని రంగుల్లో యూనిఫామ్స్ ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

సైదులు, సంతోష్, సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్ పిల్లలకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన వస్తువుల పంపిణీ వివరాలను అధికారులు సీఎంకు నివేదించారు. విద్యార్థులకు ఒక జత యూనిఫాం పంపిణీ పూర్తయిందనీ, రెండో జత యూనిఫాంను నెలాఖరులోగా అందజేస్తామని తెలిపారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు అందజేశామన్నారు. విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు పంపిణీ పూర్తయిందని చెప్పారు. ప్రభుత్వ వసతిగృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోని విద్యార్థులందరికీ ప్లేట్లు, గ్లాసులు, కటోరాలు, స్పూన్లు, కప్పులు, కార్పెట్లు, బెడ్ షీట్లు, టవళ్లు పంపిణీ పూర్తయిందని అధికారులు సీఎంకు వివరించారు. ఆయా వివరాల పట్ల ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తంచేశారు. వచ్చే ఏడాది పాఠశాలలు తెరిచిన రోజే యూనిఫాం, ఇతర సామగ్రి విద్యార్థులకు అందేలా ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. వచ్చే ఏడాది ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు అదనంగా 10 శాతం విద్యార్థులు పాఠశాలల్లో చేరే అవకాశం ఉన్నందున, అందుకు తగినట్లు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు వచ్చిన తక్షణం ముఖ్యమంత్రి కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది అనుకున్న లక్ష్యాల ప్రకారం పనిచేసిన అధికారుల్ని అభినందించారు.

# ఎల్‌నినో రాష్ట్రంలోనే ఉందా!... ఆంధ్రా, కర్నాటకలో లేదా.?

**పెబ్బేరు,సెప్టెంబర్ 19 :** 'ఎల్‌నినో ప్రభావం తెలంగాణ రాష్ట్రంలోనే ఉందా! ఆంధ్రా, కర్నాటక రాష్ట్రాలలో లేదా.? రైతులకు నీళ్లు ఇవ్వలేని రేవంత్ రెడ్డిది.. అసమర్థ పాలన. ఎకరం పొలం ఎండినా సీఎందే బాధ్యత. ఇది ప్రకృతి తెచ్చినది కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు అన్నారు. శనివారం కొల్లాపూర్ పర్యటనలో భాగంగా వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో పర్యటించిన కేటీఆర్ జూరాల కాల్వలల్లోని నీటిని పరిశీలించారు. ఈ సందర్బంగా మాజీ మున్సిపల్ చైర్మెన్ కరుణశ్రీ సాయి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డితో కలిసి మాట్లాడారు. ఎల్ నినో పేరుతో ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని, పంటలకు సాగునీరు ఇవ్వకపోవడమే కాకుండా విద్యుత్ కోతలతోనూ పంటలు ఎండిపోతున్నాయన్నారు. జూరాల డ్యామ్ లో నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్ కు ఎగువ ఉన్న పోతిరెడ్డిపాడు వెలిగొండ ప్రాజెక్టులకు 100 టీఎంసీల నీరు విడుదల చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం సాగుకు కృష్ణా జలాలను పాలమూరు రైతులకు ఇవ్వలేకపోతుందన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని, అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి నీటిని జూరాలకు తరలించవచ్చు కదా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఆల్మట్టి నారాయణపూర్ ప్రాజెక్టుల వద్ద ఐదు మీటర్ల ఎత్తు పెంచడానికి కర్నాటక ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల అనేక రిజర్వాయర్లకు సాగునీరు అందించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు ను రూ. 84 వేల కోట్లతో 40 టీఎంసీల నీటి కోసం కేసీఆర్ నిర్మిస్తే దానికి రేవంత్‌రెడ్డి కాకిగోల చేస్తున్నారని విమర్శించారు. కింద ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సాగునీరు పోతుంది, కానీ పైన ఉన్న తెలంగాణకు నీళ్లు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఇది కేవలం గురువు మీద ఉన్న ప్రేమతోనే రేవంత్ రెడ్డి ప్రశ్నించడం లేదని విమర్శించారు. అత్యల్పంగా కృష్ణా నీటిని వినియోగించుకున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డిదే అని అన్నారు. కల్వకుర్తి లిఫ్టులను కొనసాగించకుండా రైతులకు సాగునీరు అందించకుండా ప్రభుత్వమే ఇబ్బందులు పెడుతుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు 24 గంటలు కరెంటు సరఫరా చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం 6 గంటలు కూడా సరఫరా చేయడం లేదన్నారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుపై ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు చెంపపెట్టు అన్నారు. తొలి వికెట్ దానం నాగేందర్ అని, మిగతా వారిని కూడా తొందర్లోనే పడగొడతామన్నారు. పార్టీ ఫిరాయించిన వారందరూ రాజీనామా చేసి గెలవాలన్నారు. మళ్లీ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని, ప్రజల కష్టాలన్నీ తీరుస్తుందని తెలిపారు. సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, పెబ్బేరు మండల పట్టణ పార్టీ అధ్యక్షులు వనం రాములు, దిలీప్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు కరుణశ్రీ, హరి శంకర్ నాయుడు, సౌజన్య, మన్యం, పార్టీ నాయకులు కర్రే స్వామి, పెద్దింటి వెంకటేష్, సాయి, విశ్వరూపం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మరో 5 రోజుల వరకు భారీ వర్షాలు..



**హైదరాబాద్: సెప్టెంబర్ 19 :** వర్షాల కోసం ఎదురుచూస్తున్న రాష్ట్ర ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) చల్లటి కబురు అందించింది. రాష్ట్రంలోఈ నెల 24 వరకు పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ హైదరాబాద్ కేంద్రం తెలిపింది. ఇది క్రమంగా బలపడి దక్షిణ ఒడిశా– ఉత్తర ఆంధ్ర తీరాల వైపు కదులుతుందని, దీని ప్రభావంతో తెలంగాణలో వర్షాలు పుంజుకుంటాయని అంచనా వేసింది. ఈ వానాకాలంలో ఇప్పటివరకు రాష్ట్రంలో సాధారణం కన్నా 19 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఈ కొత్త అల్పపీడనంతో ఆ లోటు కొంతవరకు భర్తీ అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఆదివారం, సోమవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, సిద్ధిపేట, మెదక్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. తర్వాతి రోజుల్లో ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్ సహా మరిన్ని జిల్లాలకు ఈ హెచ్చరికలు వర్తించనున్నాయి. హైదరాబాద్ నగరంలోనూ ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. రుతుపవనాల తిరోగమనం ఆలస్యమయ్యే సూచనలు ఉన్నాయని, అక్టోబర్ రెండో వారం వరకు వర్షాలు కొనసాగవచ్చని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

## కరకగూడెం తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి కరక సాంబ తల్లి అకాల మరణం



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం సెప్టెంబర్ 19** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కరకగూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కరక సాంబు గారి తల్లి అకాల మరణం చెందరు ఈ విషయాన్ని తెలుసుకున్న కూనవరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించడం జరిగింది వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ఎల్లవేళలా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి కూనవరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు , సీనియర్ నాయకులు శ్రీమంతుల సతీష్ యునిట్ దాసరి నాగేశ్వరరావు బూత్ ఇంచార్జ లు జగిని విజయ్ బోడ వెంకటేశ్వర్లు కరక సర్వేశ్వరరావు దన్నూరు శ్రీనివాసరావు శ్రీమంతుల సతీష్ తదితరులు హాజరవడం జరిగింది

## కరీంనగర్‌లో ఎంఆర్‌పీఎస్ అత్యవసర సమావేశం

- అక్టోబర్ 2న మద్యపాన నిషేధం కోసం మహిళల మహా ప్రదర్శనపై చర్చ
- అక్టోబర్ 7న అమరావతి జాతీయ సదస్సు.. త్వరలో మహిళల జిల్లా మహాసభ
- కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్: మంద రాజు మాదిగ



**కరీంనగర్, సెప్టెంబర్ 19:** పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలోని ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలతో అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు ఎంఆర్‌పీఎస్ కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంద రాజు మాదిగ తెలిపారు. ఈ నెల 19న ఉదయం 10 గంటలకు కరీంనగర్ జిల్లా కార్ఖానాగడ్డలోని బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో అక్టోబర్ 2న నిర్వహించనున్న 'ఛలో కలెక్టరేట్' కార్యక్రమం, మద్యపాన నిషేధం కోసం మహిళల ఆధ్వర్యంలో చేపట్టనున్న మహా ప్రదర్శనపై చర్చించనున్నట్లు తెలిపారు. అలాగే అక్టోబర్ 7న అమరావతిలో జరగనున్న జాతీయ సదస్సు, త్వరలో నిర్వహించనున్న మహిళల జిల్లా మహాసభకు సంబంధించిన కార్యాచరణపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

మండలాల ఇన్‌చార్జీలు తప్పక హాజరుకావాలి

కరీంనగర్ జిల్లాలోని 16 మండలాల ఇన్‌చార్జీలు, ఎంఆర్‌పీఎస్ నూతన మండల అధ్యక్షులు, అధికార ప్రతినిధులు, ఎంఎస్‌పీ నూతన మండల అధ్యక్షులు, అధికార ప్రతినిధులు సమావేశానికి తప్పక హాజరుకావాలని మంద రాజు మాదిగ విజ్ఞప్తి చేశారు.

నల్ల ప్యాంటు.. తెల్లచొక్కా డ్రెస్ కోడ్ సమావేశానికి హాజరయ్యే నాయకులు నల్ల ప్యాంటు, తెల్లచొక్కాతో రావాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తూ ఉదయం 10 గంటలకు సమావేశ ప్రాంగణానికి చేరుకోవాలని కోరారు.

## రంగంపల్లి అంగన్వాడీ సెంటర్ లో 9వ రాష్ట్రీయ పోషణ్ మాసంలో భాగంగా అనుభవాల మార్పిడి మరియు బాలల మెదడు వికాసం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం





**దండేపల్లి: సెప్టెంబర్ 19 గూడెం సెక్టార్:** రంగంపల్లి అంగన్వాడీ సెంటర్ లో 9వ రాష్ట్రీయ పోషణ్ మాసంలో భాగంగా అనుభవాల మార్పిడి మరియు బాలల మెదడు వికాసం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

"మన అంగన్ వాడీ – మన బాధ్యత" అనే ప్రధాన నినాదంతో నిర్వహిస్తున్న 9వ రాష్ట్రీయ పోషణ్ మాసం ఉత్సవాలలో భాగంగా సెప్టెంబర్ 19, 2026 (శనివారం) నాడు గ్రామ/వార్డు స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

నేటి ముఖ్య కార్యక్రమాలు:

తల్లుల అనుభవాల మార్పిడి సమావేశం

ఆరోగ్యవంతమైన పిల్లల తల్లులు మరియు పోషణ లోపం ఉన్న పిల్లల తల్లుల మధ్య పరస్పర అనుభవాల మార్పిడి సమావేశం నిర్వహించబడుతుంది.

ఇందులో భాగంగా పిల్లలకు సరైన పోషకాహారం అందించే విధానాలు మరియు సంరక్షణా పద్ధతులపై తల్లులు తమ అనుభవాలను పంచుకుంటారు.

తండ్రులు మరియు పురుషులకు ప్రత్యేక అవగాహన:

పిల్లల జీవితంలో మొదటి 1000 రోజులలో (తల్లి గర్భం దాల్చినప్పటి నుండి 2 సంవత్సరాల వయస్సు వరకు) మెదడు అభివృద్ధి ఎంతో కీలకమైనది.

ఈ సమయంలో పిల్లల పోషణ, సంరక్షణ మరియు మెదడు వికాసంలో తండ్రులు మరియు కుటుంబంలోని ఇతర పురుషుల పాత్రపై అవగాహన కల్పిస్తారు.

పిల్లల సమగ్ర వికాసం మరియు ఆరోగ్య పరిరక్షణకు సమాజంలోని పురుషులు, తండ్రులు మరియు కుటుంబ సభ్యులందరికి అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ మమత, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు హరి ప్రసాద్, హెల్త్ సూపర్ వైజర్ శాంతి కుమారి ఖఅఎ విజయ, అంగన్వాడీ టీచర్స్ వసంత, సునీత,రమాదేవి, స్వప్న, శైలజ,ఆయా అమృత,ఆశా వరలక్ష్మీ తల్లులు, పిల్లలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## మూగబోయిన బుద్ధ వందన గొంతు

- బౌద్ధ ఉపశకులు హరినాథ్ బౌద్ గార్కి దమ్మ నివాళులు: మద్దెల గిరి





**కూకట్పల్లి : సెప్టెంబర్ 19 (ప్రజావాణి )** ప్రముఖ అంబేద్కర్వది బౌద్ధ ఉపశకులు హరినాథ్ బౌద్ గారు వృద్యప్ప కారణాలతో కోది రోజుల నుండి ఆరోగ్యం బాగాలేక నిన్న రాత్రి యశోద హాస్పిటల్ లో మహానిర్వణం చెందారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి లోని దయర్ గూడా అంబేద్కర్ పార్క్ లో బుద్ధ వందనం చేసి దమ్మ నివాళులు అర్పించరు. కార్యక్రమంలో జ్ఞానమాల కన్వీనర్ సింగూరు పాండు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కళ్లెం శంకర్, సభ్యులు నర్సింలు, రమేష్, వినోద్, మహేష్, ఝాను,రాములు, రాజేష్ తదితరులు పాల్గొని దమ్మ నివాళులు అర్పించరు.

## అభ్యర్థులకు అవసరమైన అన్ని రకాల పోటీ పరీక్షల పుస్తకాలను, ప్రామాణిక మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలి

- కేంద్ర గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.





**అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 19 ప్రజా వాణి** అనంతపురం నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రంథాలయ ప్రాంగణాన్ని కలియతిరిగి, పాఠకులకు అందుతున్న సౌకర్యాలు మరియు మౌలిక వసతుల గురించి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జె.శివప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఏపీపీఎస్సీ విడుదల చేసిన ఉద్యోగ నోటిఫికేషన్లను దృష్టిలో ఉంచుకుని, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన అన్ని రకాల పోటీ పరీక్షల పుస్తకాలను, ప్రామాణిక మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి ఏ విధమైన పుస్తకాలు కావాలి, ఇతర వసతులు ఎలా ఉన్నాయనే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం, ప్రాంగణంలోని ఎన్.టి.ఆర్. స్టడీ సెంటర్ పురోగతిపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్, దానికి సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేసి పాఠకులకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అనంతపురం జిల్లాలోని మున్సిపాలిటీలు మరియు స్థానిక సంస్థల నుండి గ్రంథాలయానికి రావాల్సిన బకాయి ఉన్న 'లైబ్రరీ సెస్' వివరాలను కార్యదర్శి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ కమ్మన్న, ప్రతాప్ రెడ్డి, జయరాం, రవికుమార్ నాయుడు, రామాంజినేయులు, గోవిందు, సీనియర్ అసిస్టెంట్ రాజు, సిబ్బంది రామాంజినమ్మ, కిరణ్, జీవన ఇతర గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై 'కణేకల్లు'లో వైసీపీ సన్నాహక సమావేశం

- రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఐడీ కార్డులు పంపిణీ
- ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి
- స్థానిక ఎన్నికలకు సన్నద్ధం.. కరువు పరిస్థితులపై పోరాడేందుకు దిశానిర్దేశం






**అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 19 ప్రజా వాణి** రాయదుర్గం నియోజకవర్గంలోని కణేకల్లులో వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం..ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి. స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం.. కరువు పరిస్థితులపై రైతాంగానికి అండగా పోరాటాలు చేసేలా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన అనంత వెంకటరామిరెడ్డి. అనంత కామెంట్స్. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయి. ఐదేళ్ల పాలనలో సంక్షేమ పథకాల ద్వారా రూ.2.80 లక్షల కోట్లనే నేరుగా ప్రజలకే అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది. గతంలో మనం చేసిన మంచిని చెప్పుకోకపోవడం వల్లే ఓటమిపాలయ్యాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ దౌర్జన్యాలకు ఎవరూ భయపడొద్దు. గతంలో బొమ్మనహాళ్ మండలంలో మనకు మెజార్టీ ఉన్నా టీడీపీ వాళ్లు ఎలా వ్యవహరించారో అందరికీ తెలుసు. వైసీపీ హయాంలో 65 లక్షల మందికి పింఛన్ అందేది. రెండేళ్లలో మూడున్నర లక్షల మందికి కోత పెట్టారు. ఎన్నికలు వస్తున్నాయని ఇప్పుడు కొత్త పింఛన్లు అంటున్నారు. గతంలో నేను ఎంపీగా పోటీ చేస్తే కార్యకర్తలంతా అండగా ఉండి.. సమిష్టిగా పని చేసి గెలిపించారు. ఇకపై జరిగే ఏ ఎన్నిక అయినా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలి. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మన జిల్లాలో మెజార్టీ స్థానాలు గెలిచాం. త్వరలో జరిగే ఎన్నికల్లోనూ వైసీపీ సత్తా ఏంటో చూపుదాం. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం. ఈ రోజు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం. రానున్న మన ప్రభుత్వంలో కార్యకర్తలకి పెద్దపీట వేస్తాం. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన గురించి ప్రజలకు తెలియజేయండి. ఇంటింటికీ వెళ్లి వైఎస్ జగన్ హయాంలో జరిగిన మంచిని గుర్తు చేయండి. అధికార పార్టీ నేతలకు ప్రజా సంక్షేమం పట్టలేదు. మట్టి, ఇసుకను దోచుకుంటున్నారు. గ్రామగ్రామాన మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. తుంగభద్ర డ్యాంలో 83 టీఎంసీలు ఉన్నా మనకు నీళ్లు రావడం లేదు. శ్రీశైలంలోనూ అదే పరిస్థితి. 109 టీఎంసీలు ఉన్నా నీటిని తీసుకురాలేకపోతున్నారు. ఎన్నడూ లేని విధంగా హంద్రీనీవా ద్వారా 52 టీఎంసీలు తెచ్చామని ప్రచారం చేసుకుంటున్నారు. వచ్చిన నీళ్లన్నీ ఎక్కడికెళ్లాయి? ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 మంది ఎమ్మెల్యేలు అధికార కూటమికి చెందిన వాళ్లే. రైతుల కష్టాలు తెలిసిన వాళ్లు ఎమ్మెల్యేలుగా ఉన్నా ఈ రోజు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదు. అసలు రైతుల గురించి ఆలోచించే తీరికే ప్రజాప్రతినిధులకు లేదు. ఈ రోజు ఏ నియోజకవర్గంకు వెళ్లినా పంటలు ఎండిపోయిన పరిస్థితి మనం చూస్తున్నాం. కూటమి ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి బుద్ధి చెప్పే టైం వచ్చింది. మనం అధికారం కోల్పోయినా రైతుల కోసం, ప్రజల కోసం పోరాటాలు చేస్తున్నాం. రానున్న స్థానిక ఎన్నికల్లో మీ అభ్యర్థులను మీరే సెలెక్ట్ చేసుకుని, వాళ్ళని మీరే ఎలెక్ట్ చేసుకోండి.. సెలెక్ట్--ఎలెక్ట్ అంతా మీరే చేసుకోండి.

రానున్న స్థానిక ఎన్నికల్లో మన పార్టీ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులను ప్రతి ఒక్కరినీ గెలిపించుకోవాలి.

ఇప్పుడున్న కార్యకర్తలే రేపటి నాయకులు. అందరూ కలిసి ఒకరికొకరు అండగా నిలిస్తూ కూటమి అరాచకాలు ఎదుర్కొందాం. జిల్లా పరిషత్ మొదలు మండల, మున్సిపల్, గ్రామ పంచాయితీలు అన్నింటిలో మన పార్టీ జెండా ఎగరవేస్తాం. కరువుపై ప్రభుత్వాన్ని నిలదిద్దాం.. ప్రభుత్వం మెడలు వంచి రైతులను న్యాయం జరిగేలా చూద్దాం. మెట్టు గోవిందరెడ్డి కామెంట్స్ :స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం గా ప్రతి ఒక్కరూ పని చేయండి. మీ పంచాయితీల్లో మీరే అభ్యర్థిని నియమించుకుని, మీరే వారి గెలిపించాలి. పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం. మీ కష్టానికి ఫలితం తప్పక ఉంటుంది. కూటమి కుట్రలకు ఏ ఒక్కరూ భయపడకుండా ఎన్నికల్లో ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి. కరోనా సమయంలో కూడా ప్రజలకు సంక్షేమాన్ని అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి. ఎన్నికల్లో హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చాక ప్రజలకు వెన్నుపోటు పొడిచిన మోసగాడు చంద్రబాబు అని మెట్టు గోవిందరెడ్డి విమర్శించారు.

## విఘ్నేశ్వరుని సన్నిధిలో మతసామరస్యానికి మధుర సందేశం

- కులమతాలకు అతీతంగా మనమంతా ఒక్కటేనని చాటిన రేష్మ మీర్జా షాహీర్



**ఓదెల, సెప్టెంబర్ 19:** కులమతాలకు అతీతంగా మానవత్వమే అత్యున్నత విలువ అని చాటుతూ వశిష్ఠ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, పోత్కపల్లిలో డ్రైవర్‌గా పనిచేస్తున్న రేష్మ మీర్జా షాహీర్ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పోత్కపల్లిలోని విఘ్నేశ్వరుని మండపాన్ని సందర్శించిన ఆయన భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని, అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు కేవలం ఒక కులానికి, ఒక మతానికి మాత్రమే పరిమితమైనవి కావని, ప్రతి పండుగ సమాజంలోని ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే గొప్ప అవకాశమని పేర్కొన్నారు. పండుగల అసలు ఉద్దేశం పరస్పరం సంతోషాలను పంచుకోవడం, ఆప్యాయతను పెంపొందించడం, సోదరభావాన్ని బలపరచడం, మానవత్వాన్ని చాటిచెప్పడమేనని అన్నారు.

కులాలు వేరు కావచ్చు.. మతాలు వేరు కావచ్చు.. ఆచారాలు, సంప్రదాయాలు వేరు కావచ్చు.. కానీ మనుషులంతా ఒక్కటే. ఒకరి పండుగను మరొకరు గౌరవించుకోవడం, ఒకరి సంతోషంలో మరొకరు భాగస్వాములు కావడం మన సంస్కృతిలోని గొప్పతనం" అని ఆయన పేర్కొన్నారు.

భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిందని, వివిధ మతాలు, కులాలు, భాషలు, సంస్కృతులకు చెందిన ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి జీవించడం దేశం యొక్క గొప్ప ప్రత్యేకత అని అన్నారు. చిన్నచిన్న భేదాలను పక్కనపెట్టి మనుషుల మధ్య ప్రేమ, ఆప్యాయత, సోదరభావం పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

విఘ్నేశ్వరుని మండపానికి వెళ్లి స్వామివారిని దర్శించుకోవడంతో పాటు అక్కడికి వచ్చిన భక్తులకు స్వయంగా ప్రసాదాలు పంపిణీ చేయడం ద్వారా రేష్మ మీర్జా షాహీర్ మతసామరస్యానికి ఒక చక్కటి సందేశాన్ని అందించారు. మతం కంటే మానవత్వం గొప్పదని, పండుగలు మనుషుల మధ్య ఉన్న అనుబంధాలను మరింత బలపరిచే వేదికలుగా మారాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా మండపం వద్ద ఉన్న పలువురు భక్తులు రేష్మ మీర్జా షాహీర్‌ను అభినందించారు. కులమతాలకు అతీతంగా వినాయకుని సన్నిధికి వచ్చి భక్తిభావంతో పూజల్లో పాల్గొనడం, అనంతరం ప్రసాదాలను అందరికీ పంచడం సమాజానికి మంచి సందేశాన్ని అందించిందని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు ప్రజల మధ్య పరస్పర విశ్వాసాన్ని పెంచడంతో పాటు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు.

పండుగల సమయంలో ఒకరి పండుగలను మరొకరు గౌరవించుకోవడం, పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకోవడం, సంతోషాలను పంచుకోవడం ద్వారా సమాజంలో ఆత్మీయత పెరుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. మత సామరస్యం, సోదరభావం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టినప్పుడే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలపడుతాయని పేర్కొన్నారు.

విఘ్నేశ్వరుని సన్నిధిలో భక్తిశ్రద్ధలతో అడుగుపెట్టి, అందరితో కలిసి పండుగ సంతోషాన్ని పంచుకున్న రేష్మ మీర్జా షాహీర్ చర్య "పండుగలు మన మధ్య గోడలు నిర్మించడానికి కాదు.. మనసులను కలపడానికి" అనే గొప్ప సందేశాన్ని చాటిచెప్పింది. కులమతాల పేరుతో మనుషుల మధ్య దూరాలు పెరగకుండా, మానవత్వం పేరుతో అందరూ ఒక్కటిగా నిలవాలనే ఆలోచనకు ఈ కార్యక్రమం చక్కటి నిదర్శనంగా నిలిచింది.

సమాజంలో పరస్పర గౌరవం, విశ్వాసం, సోదరభావం పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని, ప్రతి పండుగ మతసామరస్యానికి, మానవత్వానికి, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలవాలని స్థానికులు ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా పోత్కపల్లిలో చోటుచేసుకున్న ఈ సంఘటన పండుగల అసలైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ అందరి ప్రశంసలను అందుకుంది.

## పిల్లల చదువుపై తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం: చల్లగాలి శ్రీదేవి

- పారిగాం పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం
- విద్యార్థుల చదువు, హాజరుపై సమీక్ష
- ఇంటివద్ద చదువును పర్యవేక్షించాలని సూచన
- పాఠశాల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి





**కొమురంభీమ్/సిర్పూర్ టీ, సెప్టెంబర్ 19, ప్రజావాణి** సిర్పూర్(టి): మండలంలోని పారిగాం గ్రామం ఎస్సీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు చల్లగాలి శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో విద్యార్థుల చదువు, హాజరు, విద్యా ప్రగతిపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ.. విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పిల్లలు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని, ఇంటివద్ద కూడా చదువును పర్యవేక్షించాలని కోరారు. విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.

# రాణీ ప్రసాద్ కు మలేషియా అంతర్జాతీయ పురస్కారం

- ఇండో -మలేషియా గ్లోబల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.
- బాలసాహిత్యంలో విశేష కృషికి అంతర్జాతీయ గుర్తింపు.
- 60కిపైగా పుస్తకాల రచనతో రాణీ ప్రసాద్‌కు అరుదైన గౌరవం

**సిరిసిల్ల, ప్రజావాణి** బాలసాహిత్య రంగంలో విశేష కృషి చేస్తున్న సిరిసిల్ల సృజన్ పిల్లల హాస్పిటల్ డాక్టర్ కందేపి రాణీ ప్రసాద్‌కు ఇండో--మలేషియా గ్లోబల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పురస్కారం లభించింది. మలేషియా తెలుగు సంఘం బాలసాహితీ పురస్కారానికి రాణీ ప్రసాద్‌ను ఎంపిక చేసిన విషయం తెలిసిందే.అయితే రాణీ ప్రసాద్ కౌలాలంపూర్



వెళ్లలేకపోవడంతో శనివారం విజయవాడలోని అధికార భాషా సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు త్రివిక్రమరావు చేతుల మీదుగా ఆమె ఈ అంతర్జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా త్రివిక్రమరావు మాట్లాడుతూ తెలుగు భాషకు విస్తృత ప్రచారం కల్పించేందుకు రాణీ ప్రసాద్ చేస్తున్న కృషిని అభినందించారు. తెలుగు భాషను ప్రోత్సహించాలని చెప్పేవారు చాలామంది ఉన్నప్పటికీ, ఆచరణలో పెట్టేవారు తక్కువగా ఉంటారని, రాణీ ప్రసాద్ మాత్రం తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తూ పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. బాలసాహిత్యంలో వివిధ ప్రక్రియల్లో రచనలు చేస్తూ విశేష సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు.రాణీ ప్రసాద్ ఇప్పటివరకు బాలసాహిత్యంలో సుమారు 60 పుస్తకాలను రచించడంతో పాటు, పిల్లల కోసం అనేకపాఠ్యాంశాలకు సంబంధించిన చార్టులను రూపొందించారు. ఆసుపత్రిలో పిల్లల కోసం ప్రత్యేక లైబ్రరీని నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా చిన్నారుల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు ఆసుపత్రి గోడలపై పొడుపుకథలను ఏర్పాటు చేశారు.బాల సాహిత్య రంగంలో రాణీ ప్రసాద్ చేస్తున్న విశేష కృషికి గుర్తింపుగా అంతర్జాతీయ పురస్కారం లభించడంపై పలువురు సాహితీవేత్తలు, సాహితీ అభిమానులు అభినందనలు తెలిపారు.

# వాత్సల్య ఫౌండేషన్‌కు ఉత్తమ సేవ అవార్డు

- 8సం రాలుగా నిరంతర సేవలో.
- ఇప్పటివరకు 6056 రక్తదానలు అందించిన వాత్సల్య ఫౌండేషన్.




**రాజన్న సిరిసిల్ల,ప్రజావాణి** గత 8సంవత్సరాలనుండి నిరంతరం సేవకు ఉత్తమ సేవా అవార్డు దక్కించుకున్న వాత్సల్య ఫౌండేషన్. భారత్ రక్తదాన్ సేవా మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వాత్సల్య ఫౌండేషన్‌కు "ఉత్తమ సేవ అవార్డు--2026" లభించింది.గత కొన్నేళు గా 8 సంవత్సరాలు. నిరంతరంగా రక్తదాన సేవలను అందిస్తూ, ఇప్పటివరకు 6,056 రక్తదానాలను అందించిన వాత్సల్య ఫౌండేషన్ సేవలను గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందజేశారు. అత్యవసర సమయాల్లో రక్తం అవసరమైన వారికి స్వచ్ఛంద రక్తదాతలను సమకూర్చుతూ, ప్రాణాలను కాపాడేందుకు ఫౌండేషన్ చేస్తున్న సేవలను నిర్వాహకులు అభినందించారు.ఈ సందర్భంగా వాత్సల్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆకారపు సుధాకర్ మాట్లాడుతూ,.. ఈ అవార్డు తమ సభ్యులు, రక్తదాతలు సేవాభావంతో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ దక్కిన గౌరవమని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరింత మంది రక్తదాతలను ప్రోత్సహిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# విద్యార్థుల అభ్యాసానికి తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల భాగస్వామ్యం

- మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రావుల రమేష్
- చదువుతోపాటు పిల్లల ప్రవర్తన, క్రమశిక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
- పాఠశాలలోనే కాదు.. ఇంటివద్దా చదువుకు తల్లిదండ్రులు మార్గనిర్దేశం చేయాలి

**ప్రజావాణి హనుమకొండ జిల్లా నవీన్ బ్యూరోకొకొండ సెప్టెంబర్ 19** :మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు, వారి సమగ్ర అభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఉపాధ్యాయులు సూచించారు. విద్యార్థుల చదువు, హాజరు,క్రమశిక్షణ,వ్యక్తిత్వ వికాసంపై సమావేశంలో చర్చించారు.

పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ

పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నప్పటికీ, ఇంటి వద్ద కూడా తల్లిదండ్రులు పిల్లల చదువును పర్యవేక్షించాలని సూచించారు. సాయంత్రం పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన తర్వాత కొంత సమయం ఆటలకు కేటాయించడంతో పాటు, ప్రతిరోజూ నిర్ణీత సమయాన్ని చదువుకు కేటాయించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. పిల్లలు



పాఠశాలలో నేర్చుకున్న అంశాలను ఇంటివద్ద పునశ్చరణ చేసేలా చూడాలని సూచించారు.

విద్యార్థుల్లో క్రమశిక్షణ, మంచి అలవాట్లు పెంపొందించాలి

విద్యార్థులు ప్రతిరోజూ సమయపాలన పాటిస్తూ పాఠశాలకు హాజరు కావాలని, ఉపాధ్యాయులు చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలని సూచించారు. ఇంటి పనులు, పాఠశాల పనులను నిర్లక్ష్యం చేయకుండా పూర్తి చేయడంతో పాటు పుస్తక పఠనం,



రాత, గణిత సాధన వంటి వాటికి ప్రతిరోజూ సమయం కేటాయించాలని తెలిపారు.

తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి చేయకుండా వారితో స్నేహపూర్వకంగా మాట్లాడి, చదువులో ఎదురయ్యే ఇబ్బందులను తెలుసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. పిల్లల పురోగతిపై ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులతో చర్చిస్తూ, పాఠశాల--ఇంటి మధ్య సమన్వయంతో విద్యార్థుల అభ్యాసాన్ని మరింత మెరుగుపరచాలని కోరారు.

పాఠశాలలో ఉపాధ్యాయుల బోధనతోపాటు ఇంటివద్ద తల్లిదండ్రుల మార్గనిర్దేశం కలిస్తే విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ మరింత పెరుగుతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# బోడ మాణిక్యం తండాలో 'ఆరోగ్య రక్షణ' శిబిరం..సర్పంచ్ చొరవపై వెల్లువెత్తిన ప్రశంసలు





**చెన్నారావుపేట సెప్టెంబర్ 19 ప్రజావాణి** 'ప్రజారోగ్యమే గ్రామాభివృద్ధికి మూలస్తంభం' అనే లక్ష్యంతో మండలంలోని బోడ మాణిక్యం తండాలో సర్పంచ్ భూక్య ఉమా మోహన్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. వర్షాకాలం ప్రభావంతో వ్యాపించే మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకర వ్యాధుల నుంచి ప్రజలను రక్షించేందుకు ముందస్తు జాగ్రత్తగా చెన్నారావుపేట పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సరోజ బృందంచే ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వృద్ధులు, మహిళలకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. గ్రామస్తుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, ముందస్తుగా హెల్త్ క్యాంప్ నిర్వహించి అండగా నిలిచిన సర్పంచ్‌కు తండావాసులు హృదయపూర్వక ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సునీత వీరన్న నాయక్, వార్డు సభ్యులు, ఏఎన్ఎమ్ కవిత, ఆశా వర్కర్ జమున, వైద్య సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అడవిదేవులపల్లిలో మండల సమీక్షా మరియు సామర్థ్యవృద్ధి సమావేశం నిర్వహణ

**మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 19** లోకీలాల్ , PD హౌసింగ్ మరియు మండల ప్రత్యేక అధికారి, మండల ప్రజా పరిషత్, అడవిదేవులపల్లి అధ్యక్షతన మండల సమీక్షా మరియు సామర్థ్యవృద్ధి సమావేశం (సర్వసభ్య సమావేశం) 19.09.2026 తేదీన ఉదయం 10:30 గంటలకు MPDO, అడవిదేవులపల్లి కార్యాలయంలో నిర్వహించబడింది.ఈ సమావేశంలో మండలంలోని సర్పంచ్ , మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులతో వివిధ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు.

ముఖ్యంగా VB-G RAM G పథకం ద్వారా జల సంరక్షణకు సంబంధించిన పనులను గుర్తించి, చేపట్టి, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి సూచించారు.

అదేవిధంగా, ప్రభుత్వ పథకాలైన పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు మరియు ఇతర సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. అర్హులైన లబ్ధిదారులు ఎవరూ ప్రభుత్వ పథకాలకు దూరం కాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన చర్యలు



చేపట్టాలని తెలిపారు.ఈ సందర్భంగా ×జణా సూపర్వైజర్లు పోషణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిరోజూ తీసుకోవాల్సిన పోషకాహారం, ఆహారంలో చేర్చుకోవాల్సిన వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు మరియు ఇతర పోషక పదార్థాల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా పిల్లలు, గర్భిణీలు, బాలింతలు మరియు మహిళలకు అవసరమైన పోషకాహారాన్ని అందిస్తూ, ఆరోగ్యం మరియు శారీరక బలాన్ని పెంపొందించే విధంగా ఆహారపు అలవాట్లను పాటించాలని



సూచించారు.ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు, పోషకాహారం, ఆరోగ్యం మరియు పరిశుభ్రతపై కూడా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశంలో సూచించారు.

ఈ కార్యక్రమంలో MPDO ASGA హందాని, MPO MD. మొహసిన్ బీన్ అహ్మద్, సర్పంచ్ , ICDS సూపర్వైజర్లు, వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# దాస్యం వినయ్ భాస్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

- దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు ఏక్ కార్తీక్, పరకాల 4వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు మేకల అశోక్ భేటీ



**ప్రజావాణి హనుమకొండ జిల్లా నవీన్ బ్యూరో హనుమకొండ సెప్టెంబర్ 19:** బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌ను దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు ఏక్ కార్తీక్, పరకాల 4వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు మేకల అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు తమ శుభాకాంక్షలు తెలిపారు.

దళితుల సమస్యలు, రాజకీయ పరిణామాలపై చర్చ

ఈ భేటీలో దళిత బంధు పథకం అమలు, అర్హులైన లబ్ధిదారుల సమస్యలు, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అంశాలు తదితర విషయాలపై చర్చ జరిగినట్లు తెలిపారు. ప్రజా సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరంపై నాయకులు అభిప్రాయాలు పంచుకున్నట్లు పేర్కొన్నారు.

పరకాలలో బీఆర్ఎస్ శ్రేణుల సమన్వయంపై దృష్టి

పరకాల పట్టణంలో పార్టీ కార్యకలాపాలు, వార్డు స్థాయిలో బీఆర్ఎస్ శ్రేణుల సమన్వయం, ప్రజా సమస్యలపై స్పందించే విధానం తదితర అంశాలపై కూడా చర్చ జరిగినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ప్రభుత్వ, పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లేలా కార్యక్రమాలను కొనసాగించాలని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏక్ కార్తీక్, మేకల అశోక్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# చల్లా పరామర్శ.. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

**ప్రజావాణి హనుమకొండ జిల్లా నవీన్ బ్యూరోసంగెం సెప్టెంబర్ 19:** సంగెం మండలంలోని కుంటపల్లి, నార్లావాయి, మొండ్రాయి గ్రామాల్లో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శనివారం పర్యటించారు. ఇటీవల మృతిచెందిన వారి కుటుంబాలను పరామర్శించి, బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు.

కుంటపల్లిలో చిర్ర సుశీల కుటుంబానికి పరామర్శ

కుంటపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన చిర్ర సుశీల కుటుంబాన్ని చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. సుశీల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

నార్లావాయిలో బూర ప్రకాష్ కుటుంబానికి..

నార్లావాయి గ్రామంలో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బూర ప్రకాష్ తండ్రి నర్సయ్య ఇటీవల మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. నర్సయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నర్సయ్య మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబానికి ధైర్యం చెప్పారు.

మొండ్రాయిలో బాధితులకు పరామర్శ

మొండ్రాయి గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై విశ్రాంతి తీసుకుంటున్న గుర్రం సుమన్‌ను చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదే గ్రామంలో రోడ్డు







ప్రమాదంలో గాయపడి కాలు కోల్పోయిన బొల్ల వెంకటయ్యను కూడా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాధితులకు ధైర్యం చెబుతూ అవసరమైన సమయంలో అండగా ఉంటామని తెలిపారు.

కార్యకర్తల కుటుంబాల్లో ఏ కష్టం వచ్చినా తాము అండగా నిలుస్తామని చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుమారస్వామి కుటుంబాన్ని పరామర్శించిన చల్లా

- మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు
- కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా





**ప్రజావాణి అనుమకొండ జిల్లా బ్యూరో నవీన్‌పరకాల సెప్టెంబర్ 19:** విద్యుత్‌ఘాతానికి గురై ఇటీవల మృతిచెందిన పరకాల మండలం మల్లక్కపేట గ్రామానికి చెందిన రాసమల్ల కుమారస్వామి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుమారస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరమని పేర్కొంటూ, ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని చల్లా ధర్మారెడ్డి భరోసా ఇచ్చారు. కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదు

- డీజేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవు.. దామర ఎస్సై వీరభద్రరావు
- మండపాల కమిటీ సభ్యులు పోలీసుల సూచనలు తప్పక పాటించాలి




ప్రజావాణి హనుమకొండ నవీన్ బ్యూరో దామర సెప్టెంబర్ 19: వినాయక నిమజ్జనం సందర్భంగా డీజేలకు ఎలాంటి అనుమతి లేదని దామర ఎస్సై వీరభద్రరావు స్పష్టం చేశారు. పోలీసుల నిబంధనలను ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దామర పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు.

కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి

వినాయక మండపాల ఏర్పాటుకు నమోదు చేసుకున్న కమిటీ సభ్యులు నిమజ్జనం సందర్భంగా పోలీసుల సూచనలు తప్పక పాటించాలని ఎస్సై సూచించారు. నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

చెరువుల వద్ద జాగ్రత్తలు తప్పనిసరి

వినాయక విగ్రహాల నిమజ్జనం సమయంలో చెరువులు, ఇతర నిమజ్జన ప్రదేశాల వద్ద నిర్వాహకులు, భక్తులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని వీరభద్రరావు సూచించారు. ప్రజల భద్రత కోసం గ్రామాల్లో పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఏవైనా సమస్యలు తలెత్తినా, అనుమానాస్పద పరిస్థితులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్సై కోరారు.

# మెగా జాబ్ మేళాలో పాల్గొన్న తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 19 నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కోదాడ పట్టణంలో మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం ఘనంగా జరిగింది...ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - BLR తో కలిసి మెగా జాబ్ మేళాలో ఎంపికైన యువతీ యువకులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు...

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి -BLR మాట్లాడుతూ... యువత తమ విద్యా అర్హతలు, నైపుణ్యాలను సద్వినియోగం చేసుకొని అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు...ఇలాంటి మెగా జాబ్ మేళాల ద్వారా నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు లభించడం అభినందనీయమన్నారు... యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు చేస్తున్న కృషికి ఆయన అభినందనలు తెలిపారు. ఉద్యోగాలు పొందిన యువతీ యువకులకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి BLR శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ ను సన్మానించిన దూలిమిట్ట మండల సర్పంచులు

- సర్పంచుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా
- రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షులు కమలాకర్ యాదవ్



మద్దూరు సెప్టెంబర్ 19, ప్రజా వాణి,ఇటీవల రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఎన్నికయిన మండలంలోని జాలపల్లి గ్రామ సర్పంచ్ చెట్టుకూరి కమలాకర్ యాదవ్ ను దూలిమిట్ట మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు దూలిమిట్ట మండల కేంద్రంలోని రైతు వేదికలో శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో దోర్నాల సర్పంచ్ రాము, కూటిగల్ సర్పంచ్ దాచారం బాలకృష్ణ, దుబ్బ తండ సర్పంచ్ పాలిత్య రమేష్, లింగాపూర్ సర్పంచ్ నారాయణ రెడ్డి, రెడ్యా నాయక్ తండ సర్పంచ్ రూపేష్ నాయక్, ఏం అర్ పి ఎస్ మండల అద్యక్షులు నల్ల రాజేష్, బండి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటా: చల్లా ధర్మారెడ్డి

- సీతారాంపురంలో నాలుగు కుటుంబాలకు పరామర్శ.. మృతుల చిత్రపటాలకు నివాళులు







ప్రజావాణి హన్మకొండ జిల్లా బ్యూరో నవీన్‌పరకాల సెప్టెంబర్ 19: పరకాల మున్సిపాలిటీలోని విలీన గ్రామమైన సీతారాంపురంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శనివారం పర్యటించారు. గ్రామంలో ఇటీవల మృతిచెందిన ఇండ్ల ఐలయ్య, రాగుల నీలమ్మ, గునిగంటి సుగుణ, దుంపేటి సారయ్య కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.బాధిత కుటుంబాలకు భరోసా మృతుల కుటుంబాల పరిస్థితులను అడిగి తెలుసుకున్న చల్లా ధర్మారెడ్డి, వారి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. కష్టకాలంలో కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.5 లక్షల కమిషన్ బకాయిలు చెల్లించాలి

- వేధింపులు, ప్రాణహాని నుంచి రక్షణ కల్పించాలి
- అధికారులను కోరిన గాజుల నాగభూషణం






ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 19 భూ విక్రయానికి సంబంధించిన తనకు రావాల్సిన రూ.5 లక్షల కమిషన్ బకాయిలు చెల్లించకుండా వేధిస్తున్నారని, తనపై తప్పుడు ఎస్సీ, ఎస్టీ కేసులతో ఒత్తిడి తెస్తున్నారని గాజుల నాగభూషణం ఆరోపించారు కొలిపాక శ్రీనివాస్, ఆయన అనుచరుల నుంచి తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని అధికారులను కోరారు.శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాగభూషణం మాట్లాడుతూ.. ఆరేపల్లి శారదకు చెందిన భూమి విక్రయంలో తాను మధ్యవర్తిగా వ్యవహరించి విక్రయం పూర్తిచేశానని తెలిపారు. ఈ వ్యవహారంలో తనకు రావాల్సిన రూ.5 లక్షల కమిషన్‌ను కొలిపాక శ్రీనివాస్ చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.

కొలిపాక శ్రీనివాస్‌తో తనకు ఎలాంటి ఆర్థిక సంబంధాలు లేవని ప్రచారం చేయడం వాస్తవం కాదన్నారు. ఇందుకు సంబంధించి జూన్‌లో శ్రీనివాస్ నుంచి రూ.50 వేలు, ఆగస్టు 12న కొలిపాక చిరంజీవి నుంచి రూ.40 వేలు, ఆగస్టు 14న రెండు విడతల్లో రూ.30 వేల చొప్పున తన బ్యాంకు ఖాతాకు నగదు బదిలీ అయినట్లు పేర్కొంటూ బ్యాంకు రశీదులు, స్క్రీన్‌షాట్‌లను మీడియాకు చూపించారు.

సెప్టెంబర్ 17న నిర్వహించిన మీడియా సమావేశంలో కొలిపాక శ్రీనివాస్ అనుచరులు ఆరేపల్లి శారద, దయ్యాల శివలు తనకు పరిచయం లేదని చెప్పారని నాగభూషణం పేర్కొన్నారు. అయితే అదే సమావేశంలో కుక్క కనకరాజు మాట్లాడుతూ తనకు రావాల్సిన కమిషన్ డబ్బులు పూర్తిగా చెల్లించామని చెప్పారని తెలిపారు. పరిచయం లేని వ్యక్తికి కమిషన్ డబ్బులు ఎందుకు చెల్లించాల్సి వచ్చిందో స్పష్టం చేయాలని ఆయన ప్రశ్నించారు.

భూ వివాదం, ఎస్సీ, ఎస్టీ కేసు తదితర విషయాలను బయటకు చెప్పకుండా తనను మౌనం పాటించేలా చేసేందుకు కొలిపాక శ్రీనివాస్ తన ఇంటికి వచ్చి పూజలు చేయడంతో పాటు ఉచితంగా బోరింగ్ వేయించారని నాగభూషణం ఆరోపించారు. తాను వెల్లడిస్తున్న విషయాలన్నీ నిజమని, తన ఇద్దరు పిల్లలపై ప్రమాణం చేసి కులదైవం పోషమ్మ ఆలయంలో ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. తనపై చేస్తున్న ఆరోపణల్లో నిజాయితీ ఉంటే కొలిపాక శ్రీనివాస్ కూడా తన పిల్లలపై ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉండాలని సవాల్ చేశారు.ప్రస్తుతం కొలిపాక శ్రీనివాస్‌తో పాటు ఆయన అనుచరుల నుంచి తనకు తీవ్ర ప్రాణహాని ఉందని నాగభూషణం ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, డీసీపీ, ఏసీపీ తదితర ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని తనకు రక్షణ కల్పించాలని కోరారు. అలాగే తనకు రావాల్సిన రూ.5 లక్షల కమిషన్ బకాయిలను ఇప్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు

# విద్యార్థుల్లో ప్రవర్తనా మార్పులను గుర్తించి సమస్యలను ముందుగానే పరిష్కరించాలి

- ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల





ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 19: పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, రక్షణతో పాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల అన్నారు. పిల్లల హక్కులు, పోక్సో చట్టం, బాలల రక్షణ అంశాలపై ప్రతి ఉపాధ్యాయుడు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

మిషన్ బాల సురక్ష--శిక్షా, న్యాయ 2026లో భాగంగా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా నామినేట్ చేసిన ఉపాధ్యాయులకు శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల, అదనపు జిల్లా సెషన్స్ జడ్జి (పోక్సో) కె. స్వప్నరాణి, డీసీపీ బి. రాంరెడ్డి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జడ్జి సునీత కుంచాల మాట్లాడుతూ.. పిల్లలు తల్లిదండ్రుల కంటే ఎక్కువ సమయం పాఠశాలలో ఉపాధ్యాయులతో గడుపుతారని, కొన్ని సందర్భాల్లో తల్లిదండ్రులతో పంచుకోలేని సమస్యలను సైతం ఉపాధ్యాయులతో పంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులను చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా నామినేట్ చేసి బాధ్యతలు అప్పగించినట్లు వివరించారు.

పోక్సో చట్టంపై అవగాహన కల్పించాలి

చిన్నారులపై లైంగిక వేధింపులు, అఘాయిత్యాలను అరికట్టడంతో పాటు వారికి రక్షణ కల్పించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సునీత కుంచాల సూచించారు. పిల్లలపై నేరాలకు పాల్పడేవారిలో వారికి పరిచయం ఉన్నవారు కూడా ఉండే అవకాశం ఉన్నందున బాలల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు.

పిల్లలకు విద్యతో పాటు మంచి నడవడిక, వ్యక్తిగత భద్రత, రక్షణ ప్రమాణాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందన్నారు. బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించే పోక్సో చట్టం, బాలురు, బాలికలకు అందుబాటులో ఉన్న చట్టపరమైన రక్షణలు, న్యాయపరమైన చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.

పిల్లలు అకస్మాత్తుగా మౌనంగా ఉండటం, చురుకుదనం తగ్గడం, ప్రవర్తనలో మార్పులు కనిపించడం వంటి సంకేతాలను ఉపాధ్యాయులు గమనించాలని తెలిపారు. సమస్యలను తొలిదశలోనే గుర్తించి అవసరమైన సహాయం అందించడం ద్వారా పిల్లలను ప్రమాదాల నుంచి రక్షించవచ్చన్నారు.

మాదకద్రవ్యాల నివారణపై ప్రత్యేక దృష్టి

పాఠశాల విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉపాధ్యాయులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని డీసీపీ బి. రాంరెడ్డి సూచించారు. విద్యార్థుల స్నేహితుల వలయం, వారి ప్రవర్తనలో వచ్చే మార్పులను కూడా గమనించాలని తెలిపారు.

ప్రస్తుత పరిస్థితుల్లో 6, 7, 8వ తరగతుల విద్యార్థుల్లో కూడా కొన్ని రకాల వ్యసనాల ప్రభావం కనిపిస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగానికి సంబంధించిన సంకేతాలు లేదా అనుమానాలు కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు, 112 నంబర్‌కు సమాచారం అందించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.ఉపాధ్యాయులు కేవలం పాఠాలు బోధించడానికే పరిమితం కాకుండా విద్యార్థుల మానసిక స్థితి, ప్రవర్తనను కూడా గమనించాలని డీసీపీ తెలిపారు. శిక్షణ పొందిన చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు తమ పాఠశాలలకు వెళ్లిన అనంతరం తోటి ఉపాధ్యాయులకు కూడా బాలల హక్కులు, రక్షణ, పోక్సో చట్టం, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించాలని కోరారు.

'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్' పోస్టర్ ఆవిష్కరణ

అనంతరం సాధన సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్' పోస్టర్‌ను ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల ఆవిష్కరించారు. బాలల హక్కులు, వారి రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేశం, జిల్లా విద్యాశాఖ అధికారి (ఇన్‌చార్జి) వి. హన్మంతు, గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కవిత, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ జితేందర్, లీగల్ కం ప్రొవిషన్ ఆఫీసర్ రజిత, న్యాయ, పోలీస్, విద్యాశాఖ అధికారులు, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా నామినేట్ చేసిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 22ఏపై కాంగ్రెస్ సర్కారు మాయమాటలు

- నిషేధిత భూముల పేరుతో సామాన్య రైతులకు ఇబ్బందులు
- వైట్‌ఫీల్డ్‌లో లిక్కర్ ఫ్యాక్టరీకి అనుమతిస్తే రాజీవ్ రహదారి దిగ్బందిస్తాం



బెజ్జంకి, సెప్టెంబర్ 19 (ప్రజావాణి)22ఏ నిషేధిత భూముల జాబితా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భూ దందాలు, అవినీతికి తెరలేపుతోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆరోపించారు.శనివారం బీఆర్ఎస్ మండల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని పలు గ్రామాల్లో సామాన్య రైతుల పట్టా, వ్యవసాయ భూములను 22ఏ జాబితాలో చేర్చి రిజిస్ట్రేషన్లు, రుణాలు, ఇతర అవసరాల కోసం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.సర్వే నంబర్ 386లో ఎన్‌ఓసీ పొందిన మాజీ సైనికులకు కేటాయించిన భూములు సైతం నిషేధిత జాబితాలో చేర్చారని అన్నారు.

గుగ్గిళ్ల, పోతారం గ్రామాల్లోని సర్వే నంబర్ 96లో సుమారు 300 ఎకరాల భూమి ఉండగా, ఇథనాల్ ఫ్యాక్టరీకి సంబంధించిన వైట్‌ఫీల్డ్, గ్రీన్‌ఫీల్డ్ భూముల్లో సుమారు 17 ఎకరాలను నిషేధిత జాబితాలో లేకుండా రిజిస్ట్రేషన్ చేశారని మహిపాల్ రెడ్డి ఆరోపించారు. అదే ప్రాంతంలో వైట్‌ఫీల్డ్‌లో బీర్, లిక్కర్ ఫ్యాక్టరీల ఏర్పాటుకు టీఎస్ఐపాస్ ద్వారా అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.వైట్‌ఫీల్డ్‌లో లిక్కర్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇస్తే రాజీవ్ రహదారిపై ధర్నా చేసి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే గ్రీన్‌ఫీల్డ్, వైట్‌ఫీల్డ్ ఇథనాల్ ఫ్యాక్టరీల వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.సర్వే నంబర్ 559లో నిషేధిత భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్లు జరిగినట్లు ఆరోపిస్తూ, సామాన్య ప్రజలకు ఒక న్యాయం, అధికార పార్టీ నేతలకు మరో న్యాయమా అని ప్రశ్నించారు.బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్ మాట్లాడుతూ 22ఏ జాబితా కారణంగా రిజిస్ట్రేషన్లు, పట్టాలు, రుణాల కోసం ఏళ్లుగా ఎదురు చూస్తున్న సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన అనుమతులను పరిగణనలోకి తీసుకోకుండా ఆ భారాన్ని ప్రజలపై మోపుతోందని ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్ రావు 22ఏ సమస్యపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు కాంగ్రెస్ చర్యలకు బీఆర్ఎస్ భయపడదని అన్నారు.ఈ సమావేశంలో సర్పంచ్ బొల్లం శ్రీధర్ పెద్దన్న, ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దిటి బాల నర్సు, ఉప సర్పంచ్ దుమాల మహేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎల శేఖర్ బాబు, పట్టణ అధ్యక్షుడు వంగల నరేశ్, నిమ్మ వెంకట నర్సయ్య, రాగుల మహేష్,మాశం బాబు, కనగండ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచన

- మున్సిపల్ చైర్మెన్ బిరుదు కృష్ణ





ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి సెప్టెంబర్ 19సుల్తానాబాద్, వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని నిమజ్జన ప్రాంతాలను మున్సిపల్ కౌన్సిల్ బృందం శనివారం పరిశీలించింది. పట్టణంలోని పెద్ద చెరువుతో పాటు పూసాలలోని రెండు చెరువులు, శాస్త్రినగర్‌లోని చెరువులను సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా చెరువుల వద్ద పారిశుద్ధ్య పనులను ప్రత్యేకంగా చేపట్టాలని, చెత్తాచెదారం తొలగించడంతో పాటు పెరిగిన చెట్లు, పొదలను తొలగించి నిమజ్జనానికి అనుకూలంగా ప్రాంతాలను సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ రమేష్‌ను కౌన్సిల్ సభ్యులు కోరారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగేలా మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.వినాయక నిమజ్జనం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని కౌన్సిల్ బృందం పేర్కొంది. చెరువుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భద్రతా చర్యలు కూడా చేపట్టాలని అధికారులను కోరారు.ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, కౌన్సిల్ సభ్యులు స్వరూప శేఖర్, రాజమల్లు, సమతా కుమార్, శోభ శ్రీనివాస్, సాయికుమార్, వరప్రదీప్, రాజు, ప్రభాకర్, శంకరమ్మ, ఓదేలు, శ్రావణి రాకేష్, సిద్ధ తిరుపతి, పద్మ అబ్బయ్య గౌడ్, మంజుల రవీందర్, మున్సిపల్ కమిషనర్ రమేష్, సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలి

- ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం.. రాష్ట్ర స్థాయి క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు
- సీఐ ప్రవీణ్ కుమార్






**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 19** విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, వ్యక్తిత్వ వికాసంలోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని పెద్దపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణంలోని రైజింగ్ సన్ పాఠశాలలో శనివారం ఉత్తమ ఉపాధ్యాయుల సత్కార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ విశిష్ట సేవలు అందిస్తున్న హిందీ ఉపాధ్యాయురాలు లలిత, ఆంగ్ల ఉపాధ్యాయురాలు హుమేరాలను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి మొమెంటోలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా రైజింగ్ సన్ పాఠశాల నుంచి ప్రతి ఏడాది జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దుతూ పాఠశాలకు గుర్తింపు తీసుకొస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు తగురం తిరుపతిని ప్రత్యేకంగా సత్కరించారు.

అనంతరం రాష్ట్ర స్థాయి వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చిన విద్యార్థులకు సీఐ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ వారిని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, ఓటీపీ మోసాలు, పోక్సో చట్టం తదితర అంశాలపై విద్యార్థులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సాంకేతికతను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని, అనుమానాస్పద సంఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయుడు హకీమ్ ఖాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రంగాపూర్ ప్రభుత్వ పాఠశాలలకు వెంటనే పెయింటింగ్ పనులు చేపట్టాలి

- రెండేళ్లుగా నిల్వ ఉన్న పెయింట్ డబ్బాలను వినియోగించాలని సర్పంచ్ విజ్ఞప్తి






**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మంచాల మండలం రంగాపూర్, సెప్టెంబర్ 19:(ప్రజా వాణి )**రంగాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల భవనాలకు రంగులు వేయేందుకు తెచ్చిన పెయింట్ డబ్బాలు దాదాపు రెండేళ్లుగా నిల్వ ఉన్నాయని గ్రామ సర్పంచ్ నేనావత్ బాలకృష్ణ తెలిపారు. పాఠశాల భవనాలకు ఇప్పటివరకు రంగులు వేయకపోవడంతో గోడలు పాతబడి, భవనాల రూపురేఖలు దెబ్బతింటున్నాయని ఆయన పేర్కొన్నారు. గోడలపై వాల్ పోస్టర్లు తొలగించి, పాఠశాల భవనాలకు అవసరమైన రంగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. పెయింట్ డబ్బాలను అధికారులు వెంటనే పరిశీలించి, వాటి నాణ్యత మరియు గడువును నిర్ధారించాలని, వినియోగానికి అనుకూలంగా ఉంటే ఆలస్యం చేయకుండా పెయింటింగ్ పనులు ప్రారంభించాలని సర్పంచ్ కోరారు. అవసరమైతే గడువు ముగిసిన లేదా వినియోగానికి పనికిరాని పెయింట్‌ను తొలగించి, కొత్త పెయింట్‌ను సమకూర్చి పాఠశాల భవనాలకు రంగులు వేయించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకుని సంబంధిత ఉన్నతాధికారులు పాఠశాలలను పరిశీలించి, పెయింటింగ్ పనులకు అవసరమైన నిధులు, సామగ్రి సమకూర్చి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సర్పంచ్ నేనావత్ బాలకృష్ణ కోరారు.

# రాబోయే కాలమంతా బ్రహ్మచర్యమే...?

- నేటి సమాజంలో పెళ్లి కాని అబ్బాయి అమ్మాయి లెందరో.
- భవిష్యత్తు బ్రహ్మచర్య యుగం అవుతుందా..!
- రానున్న కాలంలో అమ్మాయిలు దొరకడం కష్టమే..!
- హాలీవుడ్ బాలీవుడ్ టాలీవుడ్ ఇండస్ట్రీ దుస్థితి ఏంటి..?
- బెండకాయ ముదిరిన వయసు ముదిరిన అంతే..?
- నేటి అమ్మాయిలు విద్యను ప్రోత్సహిస్తూ కెరీర్ కు ప్రాధాన్యత.
- అమ్మాయిలు ఆర్థికంగా స్వతంత్రులు ఎవరిపై ఆధారపడరు.
- స్వేచ్ఛను ప్రేమిస్తారు తమ జీవిత నిర్ణయాలు తామే తీసుకుంటారు.
- ఇదే ధోరణి కొనసాగితే సాంప్రదాయ కుటుంబ వ్యవస్థ సామాజిక నిర్మాణం కూలుతుంది.
- జనాభా తగ్గుదల అవివాహిత పురుషుల సంఖ్య పెరుగుతోంది.
- వృద్ధాప్యంలో ఒంటరి తనం సమస్యలు.
- చివరకు అన్నీ ఉన్న సమయం ఉండదు.
- అమ్మాయిలు 30-35 ఏళ్ల వరకు అవివాహితులే.
- అబ్బాయిలు 35 తర్వాత కూడా అవివాహితులే.
- మరి భవిష్యత్తులో పెళ్లిల మాట ఏంటి..?
- ఆలస్య వివాహాలు ఆపై విడాకులు.
- రాబోయే కాలంలో పెళ్లిళ్లు జరుగుతాయా అన్నది ప్రశ్నార్థకం..?
- ఆరు సం//లలో 45 శాతం మంది అమ్మాయి లు అవివాహితులే..?
- భవిష్యత్తు పెళ్లిళ్లపై మన ప్రజావాణి ప్రత్యేక కథనం.

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 19 మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**
ఒక ఇటీవలి అంతర్జాతీయ సర్వే ప్రకారం రాబోయే ఆరు సంవత్సరాలలో ప్రపంచం లోని దాదాపు 45 శాతం మంది అమ్మాయిలు అవివాహితులుగానే ఉండిపోతారు. ఈ నివేదిక 1 ఫిబ్రవరి , 2025న లోక్ మత్ వార్తాపత్రికలో ప్రచురితమైంది , మరియు ఇది మోర్గాన్ స్టాన్లీ సంస్థ చేసిన వివరణాత్మక అధ్యయనంపై ఆధార పడింది.

సర్వేలో కనుగొన్న ప్రధాన కారణాలు...

1:- నేటి అమ్మాయిలు ఉన్నత విద్యను పొందు తూ తమ కెరీర్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారు.

2:- వారు ఆర్థికంగా స్వతంత్రులు మరియు ఎవరిపైనా ఆధార పడాలని కోరుకోవడం లేదు.

3:- వారు స్వేచ్ఛను ప్రేమిస్తారు , తమ జీవిత నిర్ణయాలను తామే తీసు కోవాలనుకుంటున్నారు.

4:- వారు వివాహం , మాతృత్వం , కుటుంబ బాధ్యతలను తమ పురోగతికి అడ్డంకులుగా చూడటం ప్రారంభించారు.

5:- ఈ ధోరణి కొనసాగితే, సాంప్రదాయ కుటుంబ వ్యవస్థ , సామాజిక నిర్మాణం కూలిపోవచ్చు.

6:- జనాభా తగ్గుదల , అవి వాహిత పురుషుల సంఖ్య పెరగడం , మరియు వృద్ధాప్యంలో ఒంటరితనం సమస్యలు తలెత్తవచ్చు.

7:- ప్రశ్న కూడా తలెత్తు తుంది: జీవితం చివరిలో తోడుగా ఉండటానికి ఎవరూ లేకపోతే , పురో గతి , హోదా , డబ్బు వల్ల ఏమి ప్రయోజనం..? చాలా మంది తల్లిదండ్రులు తమ కూతుళ్లకు సంబంధాలు చూస్తున్నారు , కానీ అమ్మాయిలకు మాత్రం వివాహం పై ఆసక్తి లేదు. ఫలితంగా , ప్రతి ప్రతి పాదన తిరస్కరించ బడుతోంది. సమాజంలోని ఒక పెద్ద వర్గం ఇప్పటికీ ఈ మార్పు యొక్క తీవ్రత గురించి తెలియకుండా ఉంది , కాబట్టి మనం సమయానికి అప్రమత్తం కావడం అవసరం.

అమ్మాయిల వివాహానికి తగిన వయస్సు 23 నుండి 26 సంవత్సరాల మధ్య ఉండాలి , లేదా సాధ్య మైతే అంతకంటే




ముందు గానే. దీని కోసం , సామూ హిక స్థాయిలో అవగాహన మరియు చొరవ అవసరం.

ఈ అంశం ఎవరికీ వ్యతి రేకంగా లేవనెత్తలేదు , కానీ భవిష్యత్తు స్థిరత్వం మరియు సమతుల్యత పట్ల ఆందోళనతో లేవనెత్త బడింది. సమాజం , కుటుంబం మరియు వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యతను కాపాడు కోవడమే నిజమైన పురోగతి..!; మనమందరం దీని గురించి ఖచ్చితంగా ఆలోచించాలి.

భవిష్యత్తులో మండుతున్న సమస్య...

పిల్లలు 20 ఏళ్లకు పెళ్లి చేసుకునేటప్పుడు , ఒక శతాబ్దంలో 5 తరాలు ఉండేవి. పిల్లలు 25 ఏళ్లకు పెళ్లి చేసుకున్నప్పుడు , ఒక శతాబ్దంలో 4 తరాలు ఉండేవి. ఇప్పుడు పిల్లలు 30 ఏళ్లకు పెళ్లి చేసు కుంటున్నప్పుడు , ఒక శతాబ్దంలో 3 తరాలు ఉన్నాయి.

ఆలోచించదగిన విషయాలు...

మన సమాజం తదుపరి శతాబ్దం వరకు మనుగడ సాగిస్తుందా..? ఈ రోజు ఒక వింత చీకటి వ్యాపిస్తు న్నట్లు కనిపిస్తోంది.

వీధులు మరియు పరిస రాలు నిర్మానుష్యంగా ఉన్నాయి , సమీపంలోని ఇళ్ళు ఖాళీగా ఉన్నాయి. ఈ రోజు , ఇళ్లలో పిల్లల శబ్దం తక్కువ , భార్యా భర్తల గొంతులు ఎక్కువగా వినిపిస్తున్నాయి. అమ్మాయిలు 30--35 ఏళ్ల వరకు అవివాహితులుగా ఉంటున్నారు.

అబ్బాయిలు 35 తర్వాత కూడా అవివాహితులుగా ఉంటున్నారు.

ఆలస్య వివాహాలు..ఆపై (విడాకులు) విడి పోవడాలు.

విరిగిన కుటుంబాలు...

అసంతృప్త తల్లిదండ్రులు. తల్లిదండ్రులు ఒంటరిగా...

మొత్తం తరం శూన్యతను అనుభవిస్తోంది. దీనిని మనం "విద్యావంతమైన సమాజం" అని పిలవాలా లేక "స్వీయ-వినాశక సమాజం" అని పిలవాలా..? ఇది జనాభా ను తగ్గించడానికి ఒక నిశ్శబ్ద కుట్రలా కని పిస్తోంది. 50 జంటలలో ఒక్కొక్కరికి ఒక్క పిల్ల వాడు మాత్రమే ఉంటే , తరువాతి తరంలో పిల్లల సంఖ్య నామమాత్రంగా ఉంటుంది. ఇది కొన సాగితే , మూడవ తరం దాదాపు కనుమరుగై పోతుంది. పరిసరాలు మరియు వీధులు ఖాళీగా ఉన్నాయి. అందరూ రోడ్ల పైనే ఉన్నారు. జీవితంలో సగం రోడ్లపైనే గడుస్తోంది.

మొత్తం గ్రామాలు కను మరుగవుతున్నాయి.

నగరాల్లో ఎత్తైన భవనాలు ఉన్నాయి , కానీ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ముగిసింది. కొత్త కోడళ్లు "ఒక్క పిల్లవాడు మాత్రమే" కావాలను కుంటున్నారు. ఇదేనా సమాజం..? ఇదేనా మన పూర్వీకుల వారసత్వం..?

అసలు నిజం ఏమిటంటే...

పిల్లలు ఇక ప్రేమకు చిహ్నం కాదు. బదులుగా, పిల్లలను కనడం ఒక బలవంతం లాగా అని పిస్తోంది. అతిపెద్ద తప్పు--- అమ్మాయి తండ్రిది ,

అదే తండ్రి 20--22 లో పెళ్లి చేసుకొని కుటుం బాన్ని ప్రారంభించాడు. ఇప్పుడు అదే తండ్రి 30 వరకు కూతురికి పెళ్లి చేయకుండా ధైర్యాన్ని ప్రదర్శిస్తున్నాడు. చివరిగా ఫలితం..?

అబ్బాయిలు-అమ్మాయిలు డిప్రెషన్‌లోకి వెళ్తున్నారు...

ఈ రోజు , పిల్లలకు సరైన సమయంలో పెళ్లి కానీ , సరైన సమయంలో ఉద్యోగం కానీ రావడం లేదు. సమాజం క్రమంగా క్షీణిస్తోంది. అందుకే పిల్లలు సమాజంతో కలిసి ఉండటం కంటే ఒంటరిగా ఉండటానికి ఇష్టపడు తున్నారు. అంటే , అణు కుటుంబాలు--- పిల్లలను కూడా కోరుకోవడం లేదు.

ఆలస్యంగా పెళ్లి-ఆలస్యంగా పిల్లలు , ఆపై ఒక పిల్లవాడి తర్వాత వైద్య మరియు పెంపకం సమస్యల గురించి సాకులు. ఇది సాధారణ మైపోయింది. వయస్సు కారణంగా వేలాది మంది యువతీ యువకులు అవి వాహితులుగా తిరుగు తున్నారు. సమాజంలోని విజ్ఞులు మౌనంగా ఉన్నారు. వివాహం-కుటుంబంపిల్లలు-అన్నీ భారంగా చూడబడుతున్నాయి...

వివాహం ప్రాపంచిక బంధం కాదు , ఇది ఇల్లు , కుటుంబం



మరియు సమాజం యొక్క స్తంభం.

ఇది జాతి , నాగరికత మరియు సంస్కృతిని ముందుకు తీసుకెళ్లే మార్గం. ఇప్పుడు మన మందరం అర్థం చేసు కోవాల్సిన సమయం.

పిల్లలకు "చాలా ఎక్కువ" స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా,

మనం వారి వివేచనను తీసేసాము. వివాహం ఆలస్యం అవుతూ వచ్చింది , మరియు అది జరిగే సమయానికి అప్పటికే ఆలస్యం అయిపోయింది.

మళ్ళీ..అదే ఒంటరితనం...

వివాహానికి సరైన వయస్సు:అబ్బాయిలకు: 25 లోపు , అమ్మాయిలకు: 20 లోపు లేకపోతే చరిత్ర రాస్తుంది. "ఆ సమాజం నిశ్శబ్దంగా తనను తాను నాశనం చేసుకుంది."

ఆలోచించి తెలివిగా వ్యవహరించండి.

మీ పిల్లలకు సమయానికి పెళ్లి చేయండి...

ఎందుకంటే..కుటుంబం సంరక్షించబడకపోతే ,

సమాజం కూడా కూలి పోవడానికి ఎక్కువ సమయం పట్టదు. అందుకే డేవిడ్ సెల్బోర్న్ మరియు బిల్ వార్నర్ వంటి రచయితలు ఇస్లాం యొక్క బలమైన కుటుంబ వ్యవస్థ కారణంగా , ఆలస్యంగా అయినా సరే, చాలా దేశాలలో..

భారత దేశంలో కూడా, కుటుంబ సంప్రదాయం యొక్క క్షీణత ప్రారంభ మైంది. ఐదు రక్త సంబంధాలు అంతరించి పోయే అంచున ఉన్నాయి:

పెదనాన్న , చిన్నాన్న , అత్త , మామ , పిన్ని లాంటి అలాంటి బంధాలు భవిష్యత్తులో కనిపించక పోవచ్చు..లేదా విని పించకపోవచ్చు.

దీనిని ఇలా అర్థం చేసుకోవచ్చు...

| కొడుకు | కూతురు | |
|---|---|---|
| 2 | 1 | (పిన్ని X) |
| 1 | 2 | (పెదనాన్న/చిన్నాన్న X) |
| 1 | 1 | (పెదనాన్న/చిన్నాన్న , పిన్ని X) |
| 1 | 0 | X |
| 0 | 1 | X |
| ఫలితం | | |
| 0 | 0 | |

ఒకే పిల్లవాడు ఉన్న కుటుంబాల నిర్ణయం మూడవ తరాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది-

మీరు తాత/నానమ్మ/అమ్మమ్మ అయ్యే తరం.

అసలు కంటే వడ్డీని ఎక్కువగా ప్రేమించే తాత---అసలును కూడా కోల్పోతాడు. దానికి అతనే బాధ్యుడు అవుతాడు. అందువల్ల, జంటలు ఒకే పిల్లవాడు అనే నిర్ణయం గురించి తీవ్రంగా ఆలోచించాలి.

ఈ తగ్గుతున్న జనాభా గణాంకాలు మాట్లాడు తున్నాయి. ఈ విశ్లేషణ ప్రభుత్వ డేటాను అధ్యయనం చేయడం ద్వారా వచ్చింది. మీ మనవడు లేదా ముని మనవడు ఈ ప్రపంచంలో ఒంటరిగా నిలబడతాడు.

అతనికి రక్త సంబంధాలు అవసరమైతే , ఈ మొత్తం విశ్వంలో అతనికి చెందినవారు ఎవరూ ఉండరు.

ఇది లోతైన ఆందోళన కలిగించే విషయం...

ఇది మన పిల్లలను ఒంటరి జీవితాలను జీవించమని బలవంతం చేయడమే కాకుండా మన కుటుంబ నాగరికతను కూడా నాశనం చేస్తుంది. మనం ఐక్యత గురించి మాట్లాడతాము-కానీ నాగరికతే కనుమరుగై పోతుంది..ఇవన్నింటికీ ప్రస్తుత తరం బాధ్యత వహిస్తుంది. మీరు ఈ సమస్యను తీవ్రంగా పరిగణిస్తే , అప్పుడు ఈ సమస్య గురించి ఆలోచించండి. ఇంట్లో, భార్యా భర్తల మధ్య బంధువుల మధ్య , స్నేహితుల మధ్య ,మరియు వివిధ సమావేశాలు మరియు కార్యక్రమాలలో దీని గురించి చర్చించండి. మీ నాగరికత , విలువలు భవిష్యత్ తరాలను కాపాడండి.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి

- దామెర ఆంధ్రజ్యోతి రిపోర్టర్ మన్నెం ఇంద్రారెడ్డి తల్లి సరోజన మృతి
- దుర్గణాల నరసింహారావు, బీఆర్ఎస్ నాయకుడు ఉప్పుల శ్రీను తండ్రి రామిరెడ్డికి నివాళులు





**ప్రజావాణి హనుమకొండ జిల్లా నవీన్ హీరోదామెర సెప్టెంబర్ 19:** దామెర మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ మన్నెం ఇంద్రారెడ్డి తల్లి సరోజన, దామెర గ్రామానికి చెందిన దుర్గణాల నరసింహారావు, సింగరాజుపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకుడు, ఉపసర్పంచ్ ఉప్పుల శ్రీను తండ్రి ఉప్పుల రామిరెడ్డి (రాములు) ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆయా కుటుంబాలను పరామర్శించారు.

మృతుల పార్థివదేహాలను సందర్శించిన చల్లా ధర్మారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ, తాను ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కష్టకాలంలో కుటుంబసభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత శాలువాలతో ఘనంగా సన్మానం



**ఆర్మూర్ టౌన్ సెప్టెంబర్ 19(మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి సంఘం నూతన అధ్యక్షుడిగా చెన్న రవికుమార్, వైస్ ప్రెసిడెంట్‌గా బెనికి గంగా మోహన్ ఎన్నికైన సందర్భంగా ఆర్మూర్ మండల గౌడ సంఘం అధ్యక్షుడు మందాపురం దశ గౌడ్, 6వ వార్డు కౌన్సిలర్, కోటర్మూర్ వీడీసీ మాజీ అధ్యక్షుడు శేర్ల గంగాధర్ గౌడ్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా చెన్న రవికుమార్, బెనికి గంగా మోహన్‌లు దశ గౌడ్, శేర్ల గంగాధర్ గౌడ్‌లను ఆర్మూర్‌లో తయారైన చేనేత శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం దశ గౌడ్, శేర్ల గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యావంతులైన చెన్న రవికుమార్, బెనికి గంగా మోహన్‌లు సహకార సంఘాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని ఆకాంక్షించారు. చేనేత కార్మికులకు నిరంతరం పని లభించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన కార్మికులు, నేతన్నలకు చేరేలా కృషి చేయాలని సూచించారు. సహకార సంఘం ఉత్పత్తిని పెంచి, కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తూ సంఘాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలపాలని కోరారు. నూతన అధ్యక్షుడు చెన్న రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ బెనికి గంగా మోహన్‌లకు వారు శుభాకాంక్షలు తెలిపారు.

# ఓవరాల్ ఛాంపియన్‌గా మామిడిపల్లి పాఠశాల





**ఆర్మూర్ టౌన్ సెప్టెంబర్ 19(మన సమగ్ర ప్రజావాణి):**ఇటీవల నిర్వహించిన ఆర్మూర్ అర్బన్ అంతర్ పాఠశాలల క్రీడోత్సవాల్లో మామిడిపల్లి పాఠశాల విద్యార్థులు సత్తా చాటి ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు మొదటి స్థానాన్ని అందించారు. కోకోలో నాలుగు విభాగాల్లో మామిడిపల్లి పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాలు సాధించారు. కబడ్డీలో రెండు విభాగాల్లో మూడో, నాలుగో స్థానాలను దక్కించుకున్నారు. అథ్లెటిక్స్‌లోనూ విద్యార్థులు ప్రతిభ చూపారు. విద్యార్థిని మనోజ్ఞ 100 మీటర్ల పరుగులో, 200 మీటర్ల పరుగులో ప్రథమ స్థానాలు సాధించింది. పూజ షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. విద్యార్థుల ప్రతిభతో మామిడిపల్లి పాఠశాల మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ దొంతుల రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్, శారదా దినేష్, రవి గౌడ్, వి.డి.సి. సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడల్లో విద్యార్థులను తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయుడు భాజం రాజేశ్వర్‌ను ఘనంగా సన్మానించారు. విజేతలైన విద్యార్థులను అభినందించారు.

# లేబర్ సెల్ జిల్లా ఆధ్యక్షుడిగా బద్రి సేన గౌడ్



**డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి , సెప్టెంబర్ 19, ప్రజావాణి :**బీజేపీ మహబూబాబాద్ జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడిగా కురవి మండలం తట్టుపల్లికి చెందిన బుడిగే భద్రసేన గౌడ్ ఎన్నికయ్యారు. శనివారం బీజేపీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర కన్వీనర్ అందే శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు వల్లభ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా భద్రసేన గౌడ్ మాట్లాడుతూ... కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన జాటోత్ హుస్సేన్ నాయక్, శ్యామ్, చీకటి మహేష్, గడ్డం అశోక్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# నవ వధువు ఆత్మహత్య...

- పెళ్లయిన 18 రోజులకే కాలేజ్ బిల్డింగ్‌పై నుంచి దూకి బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య.
- వరకట్న వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థిని.



**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 19 మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామానికి చెందిన ఏనుగు మధు సూదన్ రెడ్డి కుమార్తె పల్లవి (20) ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతోంది. ఈ ఏడాది ఆగస్టు 30న చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో కాని స్టేబుల్‌గా పనిచేస్తున్న శ్రీకాంత్ రెడ్డితో పల్లవికి వివాహం జరిపించిన పెద్దలు. పెళ్లయిన కొద్ది రోజులకే అదనపు కట్నం కోసం భర్త నుంచి శారీ రకంగా , మానసికంగా వేధింపులు మొదలవడం తో వాటిని భరించలేక తాను చదువుతున్న కళాశాల భవనం మూడో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య. తొలుత జీడి మెట్లలోని నీలిమ ఆసు పత్రికి , అనంతరం మేడి పల్లిలోని శ్రీకర ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో పల్లవి మృతి చెందింది. పల్లవి తల్లి సంధ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్న ఘట్‌కేసర్ పోలీసులు..!

# కూకట్పల్లి ప్రైమరీ స్కూల్ రోడ్డుపై ఆక్రమణలు..

- విద్యార్థులకు ఇబ్బందులు!
- చెరుకు బండ్లు, చికెన్ పకోడీ సెంటర్లతో రాకపోకలకు ఆటంకం
- క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి ఆక్రమణలు తొలగించాలని స్థానికుల డిమాండ్






**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 19 (ప్రజావాణి):**కూకట్‌పల్లి విలేజ్‌లోని ప్రైమరీ స్కూల్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై చెరుకు బండ్లు, చికెన్ పకోడీ సెంటర్లు, ఇతర చిరు వ్యాపారులు రహదారిని ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో ముఖ్యంగా ఉదయం వేళల్లో పాఠశాలకు వెళ్లే చిన్నారులు, ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రభుత్వ రహదారిని ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న ప్రాంతాలకు విద్యుత్ మీటర్లు ఎలా మంజూరయ్యాయనే అంశంపై కూడా స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. సంబంధిత వ్యాపార స్థలాలకు అనుమతులు ఉన్నాయా? విద్యుత్ కనెక్షన్లు ఏ నిబంధనల ప్రకారం మంజూరయ్యాయో అధికారులు పరిశీలించాలని కోరుతున్నారు.ఈ విషయంపై ఇప్పటికే టౌన్ ప్లానింగ్ విభాగానికి ఫిర్యాదు చేయగా, 'Encroachments removed" అని రిమార్క్స్‌లో నమోదు చేసి ఫిర్యాదును పరిష్కరించినట్లు చూపించారని స్థానికులు తెలిపారు. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందని, అధికారులు స్వయంగా ప్రదేశాన్ని పరిశీలించి రహదారిపై ఉన్న ఆక్రమణలను పూర్తిగా తొలగించాలని కోరుతున్నారు. ఈ మేరకు కంప్లైంట్ ఐడీ నంబర్ 1909266151802తో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# గణనాథుడి సన్నిధిలో.. మాణిక్ యాదవ్

- అమీన్పూర్, బీరంగూడలో అన్నదాన కార్యక్రమాల్లో మాణిక్ యాదవ్





**అమీన్పూర్, సెప్టెంబర్ 19 (ప్రజావాణి):** వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా అమీన్పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని వివిధ గణేష్ మండపాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ పాల్గొన్నారు. పలు మండపాలను సందర్శించిన ఆయన గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించిన మాణిక్ యాదవ్.. అన్నదాన కార్యక్రమాల నిర్వాహకులను అభినందించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, సామాజిక సమైక్యతను పెంపొందించేలా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, బీఆర్ఎస్ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతాహి సేవపై విద్యార్థులకు అవగాహన



**ప్రజావాణి,ఇనుగుర్తి:**స్వచ్ఛతాహి సేవ పై ఇనుగుర్తి మండలం కోమటిపల్లి హై స్కూల్ విద్యార్థులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ఆ గ్రామ సర్పంచి మద్దెల బిక్షపతి గౌడ్ హాజరై మాట్లాడుతూ భారత ప్రభుత్వం చెత్త ఉత్పత్తి అయ్యే ప్రదేశంలోనే వేర్వేరుగా ఉండేందుకు ప్రత్యేక విధానాన్ని రూపొందించిందని చెప్పారు.నాలుగు డస్ట్ బిన్ ల ద్వారా దీనిని వేరు చేయాలన్నారు. ఆకుపచ్చ డస్ట్ బిన్ లో తడి చెత్త, నీలం రంగు డస్ట్ బిన్ లో పొడి వ్యర్థాలు, ఎరుపు రంగు డస్ట్ బిన్ లో వ్యక్తిగత పరిశుభ్రతకు సంబంధించిన వ్యర్థాలు, నలుపు రంగు డస్ట్ బిన్ లో గృహ విషపూరిత పదార్థాలు ఉదాహరణకు కాలం చెల్లిన మెడిసిన్ వంటి వాటికి ఉపయోగించాలన్నారు. ఈ తరహాలో వేరు చేసినట్లయితే గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచి ఇస్లావత్ బాబు, పంచాయతీ కార్యదర్శి రమణ మూర్తి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కంటాత్మకూర్ వాగు మాటు వద్ద మైనింగ్ అనుమతులు రద్దు చేయాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పగడాల కాళీ ప్రసాద్ రావు డిమాండ్





**ప్రజావాణి హనుమకొండ జిల్లా నవీన్ బ్యూరో నడికూడ సెప్టెంబర్ 19:** కంటాత్మకూర్ వాగు మాటు వద్ద మైనింగ్‌కు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేసి, స్థానిక ప్రజల జీవనాధారాలను కాపాడాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. నడికూడ మండల బీజేపీ అధ్యక్షులు ఎరుకల దివాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యవేక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

**మైనింగ్‌తో ప్రకృతి వనరులకు ముప్పు**

కంటాత్మకూర్ వాగు మాటు చుట్టుపక్కల ప్రాంత ప్రజల జీవనాధారంతో ముడిపడి ఉన్న ముఖ్యమైన సహజ వనరని డా. పగడాల కాళీ ప్రసాద్ రావు పేర్కొన్నారు. మైనింగ్ కార్యకలాపాలు కొనసాగితే గుట్ట, నీటి వనరులు, వ్యవసాయం, తాటి వనం తదితర సహజ వనరులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. అందువల్ల మైనింగ్ అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**గుట్ట గ్రామానికి సహజ రక్షణగా ఉంది**

మాటు వద్ద ఉన్న గుట్ట స్థానిక గ్రామాలకు సహజ రక్షణగా నిలుస్తోందని డా. కాళీ ప్రసాద్ రావు తెలిపారు. ఈ గుట్ట స్థానిక ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో కూడా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. గుట్టను తొలగించడం లేదా దెబ్బతీయడం వల్ల భవిష్యత్తులో పర్యావరణపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**ఐదు గ్రామాల రైతులకు జీవనాధారం**

కంటాత్మకూర్ వాగు మాటు సుమారు ఐదు గ్రామాల రైతుల వ్యవసాయ అవసరాలకు కీలకమైన నీటి వనరుగా ఉందని ఆయన తెలిపారు. మైనింగ్ కారణంగా నీటి వనరులు దెబ్బతింటే వ్యవసాయంపై ఆధారపడే రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మైనింగ్ అనుమతులను పునఃపరిశీలించి రద్దు చేయాలని కోరారు.

**తాటి వనం, గీత కార్మికుల ఉపాధిని కాపాడాలి**

మాటు పరిసరాల్లో ఉన్న తాటి వనం స్థానిక గీత కార్మికులకు ముఖ్యమైన జీవనాధారంగా ఉందని డా. కాళీ ప్రసాద్ రావు తెలిపారు. మైనింగ్ కార్యకలాపాలతో తాటి చెట్లు, వన ప్రాంతం దెబ్బతింటే గీత కార్మికుల ఉపాధిపై ప్రభావం పడుతుందని అన్నారు. తాటి వనాన్ని పరిరక్షించడం ద్వారా స్థానిక కార్మికుల జీవనోపాధిని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు.

**ముదిరాజ్ కుటుంబాల ఉపాధికీ మైనింగ్‌తో ముప్పు**

మాటు స్థానిక ముదిరాజ్ కుటుంబాలకు కూడా ఉపాధి కల్పించే వనరుగా ఉందని ఆయన పేర్కొన్నారు. చేపల వేట తదితర ఉపాధి అవకాశాలపై ఆధారపడుతున్న కుటుంబాల జీవనోపాధికి మైనింగ్ కార్యకలాపాలు ఇబ్బందులు కలిగించే అవకాశం ఉందన్నారు. రైతులు, గీత కార్మికులు, ముదిరాజ్ కుటుంబాలు సహా అన్ని వర్గాల ప్రజల జీవనాధారాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

**పురాతన దేవాలయాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి**

డా. కాళీ ప్రసాద్ రావు కంటాత్మకూర్ వాగు మాటు ప్రాంతాన్ని పరిశీలించడంతో పాటు శిథిలావస్థలో ఉన్న పురాతన మడేలమ్మ, గణపతి, శివాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురాతన దేవాలయాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**మైనింగ్ అనుమతులు రద్దు చేసి ప్రజల జీవనాధారాలను కాపాడాలి**

కంటాత్మకూర్ వాగు మాటు వద్ద ఇచ్చిన మైనింగ్ అనుమతులను వెంటనే రద్దు చేసి గుట్ట, మాటు, తాటి వనం, నీటి వనరులు, వ్యవసాయ భూములు, స్థానిక ఉపాధి వనరులను రక్షించాలని డా. పగడాల కాళీ ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాలను వెల్లడించారు.

**కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, రైతులు**

ఈ కార్యక్రమంలో మండల బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పున్నం వేణు, జేఏసీ చైర్మన్ రేకుల సతీష్, గునిపర్తి సర్పంచ్ కరుణాకర్, మదన్నపేట సర్పంచ్ రమేష్, శనిగరం సర్పంచ్ రాజ్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు తిప్పారపు సుధీర్, దండు సురేష్, ఎస్సీ జిల్లా ఉపాధ్యక్షులు మేకల నరేష్, తాళ్లపెల్లి హరికృష్ణ, బీజేపీ జిల్లా, మండల నాయకులు, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గుడికందుల శివ,మాజీ సర్పంచ్ శివకుమార్,మండల ఉపాధ్యక్షులు బండ్ల వేణు, బూత్ అధ్యక్షులు కృష్ణమూర్తి గౌడ్, పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, కందుల రవి వర్మ, బోసు రాజేష్, గోల్కొండ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో రైతులు, గౌడ, ముదిరాజ్ వర్గాలకు చెందిన ప్రజలు కార్యక్రమానికి హాజరయ్యారు.

# మహా గణనాథుని దర్శించుకున్న బీసీ జేఏసీ నాయకులు

- హుజురాబాద్ వివేకానంద కాలనీ 21వ వార్డు గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.
- బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు సందేల వెంకన్న,
- హుజురాబాద్ మండల బిఆర్ఎస్ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వన్నాల శివాజీ.



**హుజురాబాద్ ( ప్రజావాణి), సెప్టెంబర్ 19..**హుజురాబాద్ పట్టణంలోని 21వ వార్డు వివేకానంద కాలనీలో గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినగణనాయకుని హుజురాబాద్ బీసీ జేఏసీ నాయకులు దర్శించు కొన్నారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్దన్, అధ్యక్షులు సందేల వెంకన్న,మాట్లాడుతూ,గణేష్ యూత్ అసోసియేషన్ గణనాయకుని దర్శనానికి తమను ఆహ్వానించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, గణేష్ యూత్అసోసియేషన్ సభ్యులనుహృదయపూర్వకముగా అభినందించినారు. వినాయకుని అనుగ్రహంతో వివేకానంద కాలనీ వాసుల తో పాటు హుజురాబాద్ పట్టణ ప్రజలందరూ ఎలాంటి విఘ్నాలు లేకుండా అన్నింట విజయంతో ముందుకు సాగి సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా కలకాలం జీవించాలని ఆవినాయకుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియ జేసినారు. అదేవిధంగా ప్రజలందరూ భక్తి భావంతో అందరి ఆనందమే తమ ఆనందంగా భావించి అందరి కొరకు మనం మన కొరకు అందరు అనే విధంగామెదిలి ఆ వినాయకుని కృపా కటాక్ష మునకు పాత్రులు కావాలని ఆకాంక్షించినారు. ఇదే స్ఫూర్తితో గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రతి సంవత్సరం వినాయక ఉత్సవాలను ఇంతకన్నా ఘనంగా నిర్వహించి ఆ వినాయకుని ఆశీస్సులతో అందరి మెప్పు పొందాలని అసోసియేషన్ సభ్యులకు సూచించినారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వన్నాల శివాజీ, బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, బీసీ జేఏసీ ఉపాధ్యక్షులు మామునూరి ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి కుమార్, తిరునహరి రమేష్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు అందజేశారు.

# అధికారం కోల్పోయామనే అక్కసుతోనే బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తుంది

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజావాణి):**బీఆర్ఎస్ నాయకులు, కల్వకుంట్ల కుటుంబం ఏ రకంగా పేదల భూములను ఆక్రమించుకున్నారో అసెంబ్లీ సాక్షిగా సీఎం తెలిపారని, తెలంగాణ పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన కల్వకుంట్ల కుటుంబం వందల ఎకరాలు సంపాదించుకున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.జిల్లాలోని రఘునాథపల్లి మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అంతకు ముందు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి-షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రఘునాథపల్లి మండలానికి సంబంధించిన 24 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ.24,02,784 విలువగల చెక్కులను మరియు 35 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ.18,25,500 విలువగల చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం రఘునాథపల్లి మండల కేంద్రంలో రూ.33 లక్షలతో నిర్మించనున్న ఆహార ధాన్యపు గోదాం, రూ.10 లక్షలతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్, రూ.10 లక్షలతో నిర్మించనున్న కుర్మ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.10 లక్షలతో నిర్మించిన వివో భవనం, రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లతో పాటు గ్రామంలో నూతనంగా నిర్మించిన పలు ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ..."తెలంగాణ పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన కల్వకుంట్ల కుటుంబం 10 ఏళ్లలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని వందల ఎకరాల భూమిని ఆక్రమించుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు ధరణిని అడ్డం పెట్టుకొని ఏ రకంగా పేదల భూములను ఆక్రమించుకున్నారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అసెంబ్లీ సాక్షిగా వివరాలతో సహా వెల్లడించారు.

2014 ఎన్నికల అఫిడవిట్ లో ఒక్క ఎకరం కూడా లేదని చెప్పి 2024 వచ్చేసరికి వందల ఎకరాలు ఎలా వచ్చాయి? 2014కు ముందు మీ ఆస్తులు ఎన్ని? ఇప్పుడు మీ ఆస్తులు ఎన్ని? నిజంగా మీరు నీతిమంతులే అయితే ఆస్తులు ఎలా వచ్చాయో తెలంగాణ ప్రజలకు చెప్పి నిజాయితీ నిరూపించుకోవాలి. ఆ ఆస్తులు ఏ రకంగా వచ్చాయో చెప్పకుండా ఎదురు దాడి చేస్తున్నారు."



"స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా రూ.1600 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతుంటే కొంతమందికి కళ్ళకు కనిపించడం లేదు. 15 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి ఏం చేశాడో ప్రజలు ఆలోచించాలి. 100 పడకల ఆసుపత్రి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, కాలువల మరమ్మత్తులతో ప్రతీ గ్రామానికి చేరుతున్న గోదావరి జలాలతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు, సీసీ రోడ్లు, వివో భవనాలు, కమ్యూనిటీ హాళ్లు, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయి."ద

"నియోజకవర్గంలోని అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడమే నా లక్ష్యం. అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదు. అలా ఎవరైనా అడిగితే నా దృష్టికి తీసుకురావాలి."

"ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ నియోజకవర్గంలో వానాకాలం పంటలకు సరిపడే నీళ్లు రిజర్వాయర్లలో ఉన్నాయి. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారం రోజులలో కాలువల ద్వారా సాగు నీరు విడుదల చేస్తాం." అని తెలిపారు.రఘునాథపల్లి గ్రామంలో తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన ఈ 3 ఏళ్లలో రూ.3 కోట్ల 50 లక్షల అభివృద్ధి పనులకు మంజూరు ఇచ్చానని, గ్రామానికి 50 ఇందిరమ్మ ఇండ్లతో పాటు సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె మహేందర్ రెడ్డి, తహసీల్దార్, ఎంపీడీవో,వివిధ శాఖల అధికారులు, జిల్లా, మండల స్థాయినాయకులు,కార్యకర్తలు,మహిళలు, లబ్ధిదారులు పాల్గొన్నారు

# 22-ఏ భూములపై బీఆర్ఎస్ నేతల ప్రచారాన్ని తిప్పికొట్టిన కాంగ్రెస్

- అసెంబ్లీ వేదికగా వాస్తవాలను వెల్లడించిన సీఎం రేవంత్‌రెడ్డి
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. కోటూరి మానవతారాయ్
- హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామిరెడ్డి



**ప్రజావాణి హనుమకొండ జిల్లా నవీన్ బ్యూరోహనుమకొండ, సెప్టెంబరు 19:** 22-ఏ నిషేధిత జాబితాలోని భూముల విషయంలో బీఆర్ఎస్ నేతలు ప్రజల్లో అపోహలు, అనుమానాలు సృష్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి, వరంగల్--హనుమకొండ సమన్వయకర్త డా. కోటూరి మానవతారాయ్ విమర్శించారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అయూబ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మతో పాటు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**నిషేధిత భూములపై తప్పుడు ప్రచారం**

రాష్ట్రంలోని కోట్ల ఎకరాల ప్రజల భూములను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందంటూ బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మానవతారాయ్ ఆరోపించారు. అయితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా వాస్తవాలను ప్రజలకు వివరించి ఈ ప్రచారాన్ని తిప్పికొట్టారని తెలిపారు. అధికారంలో ఉన్న సమయంలో 22-ఏ నిషేధిత జాబితా సమస్య కొనసాగినా, ప్రస్తుతం రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వమే ఈ సమస్యను సృష్టించినట్లుగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సరికాదన్నారు. ప్రభుత్వ నిషేధిత జాబితాలో మొత్తం 1,02,00,000 ఎకరాల భూమి ఉందని, అందులో కేవలం 3,73,000 ఎకరాలు మాత్రమే ప్రైవేటు భూములు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మిగిలిన 98,31,000 ఎకరాల భూములు శాశ్వతంగా నిషేధిత జాబితాలో ఉండే భూములని వివరించారు.

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచే సమస్య**

22-ఏ నిషేధిత జాబితాలోని భూముల సమస్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచే ఉందని మానవతారాయ్ తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్నప్పటికీ ఈ సమస్య కొనసాగిందన్నారు.

ధరణి అంతర్జాల వేదికలో పొరపాటున 22-ఏ నిషేధిత జాబితాలో చేరిన ప్రైవేటు భూములను సరిచేసేందుకు 2022 నవంబరు 3న అప్పటి భూపరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయం నుంచి మార్గదర్శకాలు జారీ అయ్యాయని గుర్తుచేశారు. 22-ఏ జాబితాలో మార్పులు చేయాలని న్యాయస్థానం ఆదేశించిన నేపథ్యంలో, కొందరు జిల్లా అధికారులు పొరపాటున పాత జాబితానే తిరిగి పొందుపరచడంతో ప్రస్తుత సమస్య ఉత్పన్నమైందని వివరించారు.

ఈ సాంకేతిక, పరిపాలనా పొరపాటు కారణంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసం కూడా నిషేధిత జాబితాలో చేరిందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సంబంధిత అధికారులు పొరపాట్లను సరిచేస్తామని ప్రకటించారని తెలిపారు.

**ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు**

22-ఏ నిషేధిత జాబితాలో పొరపాటున చేరిన ప్రైవేటు భూములపై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని మానవతారాయ్ తెలిపారు. ఇప్పటివరకు 980 ఫిర్యాదులు అందాయని, వాటిని పరిశీలించి పొరపాటున నిషేధిత జాబితాలో చేరిన ప్రైవేటు భూములకు పరిష్కారం చూపుతూ రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు.

ఇది రాష్ట్రంలోని కోట్లాది మంది ప్రజల సమస్యగా బీఆర్ఎస్ నేతలు చిత్రీకరించడం సరికాదని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూముల విషయంలో జరిగిన వ్యవహారాలపై కూడా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.

**కేసీఆర్ కుటుంబ భూములపై ప్రశ్నలు**

2004 వరకు ఎకరం భూమి కూడా లేని కేసీఆర్ కుటుంబ సభ్యులకు 2026 నాటికి తొమ్మిది జిల్లాలు, 24 మండలాలు, 31 గ్రామాల్లో మొత్తం 439.30 ఎకరాల భూములు ఎలా వచ్చాయో తెలంగాణ సమాజానికి వివరించాలని మానవతారాయ్ డిమాండ్ చేశారు. అలాగే కేటీఆర్ కుమారుడు హిమాన్షుకు మేజర్ అయిన కొద్ది కాలంలోనే 46 ఎకరాల భూమి ఎలా సమకూరిందో కేటీఆర్ సమాధానం చెప్పాలని కోరారు.

కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నాయకుల భూముల వ్యవహారాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించడంతో దానికి నష్టనివారణ చర్యగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి 175 ఎకరాల భూములు ఉన్నాయంటూ బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

కేసీఆర్ తన వ్యవసాయ క్షేత్రంలో కలుపుకున్న ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుని అణగారిన వర్గాలకు, ముఖ్యంగా దళితులకు పంచాలనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం అభినందనీయమని డా. కోటూరి మానవతారాయ్ అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 22-ఏ భూముల విషయంలో వాస్తవాలను ప్రజలకు వివరించి, అర్హులైన ప్రైవేటు భూ యజమానులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

# విరాపూర్ గ్రామంలో పోషణ్ మాసం కార్యక్రమం

- గర్భిణీలు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన



**బెజ్జంకి, సెప్టెంబర్ 19 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని విరాపూర్ గ్రామంలో సెక్టార్ లెవెల్ పోషణ్ మాసం కార్యక్రమాన్ని సీడీపీఓ సుశీల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన,రెండవ కాన్పులో ఆడపిల్లలకు బేబీ కిట్లను అందజేశారు. బాలామృతం, అందుబాటులో ఉండే కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో వివిధ రకాల పోషకాహార వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. పోషకాహారం ప్రాధాన్యతపై గర్భిణీలు, బాలింతలు, తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి, ఉమెన్స్ హబ్ పద్మ, అంగన్ వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, పిల్లలు, గర్భిణీలు, బాలింతలు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# రేగులపల్లిలో 'సురక్షా నేత్ర' సీసీ కెమెరాల ప్రారంభం

- నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం- సీఐ విద్యాసాగర్



**బెజ్జంకి, సెప్టెంబర్ 19 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని రేగులపల్లి గ్రామంలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా 'సురక్షా నేత్ర' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సిద్దిపేట రూరల్ సీఐ విద్యాసాగర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ విద్యాసాగర్ మాట్లాడుతూ గ్రామంలో నేరాల నియంత్రణతో పాటు ప్రజల రక్షణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన గ్రామస్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి ఎస్సై తోట తిరుపతి, బెజ్జంకి క్రైమ్ బ్రాంచ్ పోలీస్ యాదగిరి,గ్రామ సర్పంచ్ జంగిటి లక్ష్మి, ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ఘనంగా మెగా జాబ్ మేళా ప్రారంభం...

- పోల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.





**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 19 మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** కోదాడలోని సెయింట్ జోసఫ్ సీసీఆర్ విద్యా నిలయంలో శనివారం రోజు రాష్ట్ర నీటిపారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయన సతీమణి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మా వతి రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించి న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ , ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విచ్చేసిన ముఖ్య అతిథుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో వివిధ ప్రముఖ కంపెనీలు పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జాబ్ మేళాకు హాజరైన యువతతో మాట్లాడి , ఉద్యోగ అవ కాశాల పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందు కు ఇలాంటి మెగా జాబ్ మేళాలు ఎంతో ఉపయోగ కరంగా ఉంటాయని పేర్కొన్నారు.

# హనుమాన్ టెంపుల్ గణపతి వద్ద ప్రత్యేక పూజలు..



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మండలంలోని చిన్ననాగారం హనుమాన్ ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద నిత్య ప్రత్యేక పూజలు కొన సాగుతున్నాయి. అర్చక సమాఖ్య రాష్ట్ర నాయకులు ప్రముఖ వేద పండితులు శ్రీ శ్రీ శ్రీ తిరుణహరి కృష్ణమాచార్యులు స్వామివారికి నిత్య పూజాధిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం గణపతికి పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాద నివేదన చేశారు. మహాగణపతి ని దర్శించుకుని భక్తులు స్వామివారి సన్నిధిలో పూజలో పాల్గొన్నారు. ఉడుత యాకాంతం యాదవ్ స్వరూప దంపతులు,జర్నలిస్టులు పంజాల వాసుదేవ గౌడ్,బొలగాని యాకయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యులు బైరు హరి ప్రసాద్ గౌడ్,ఆర్టీసీ కండక్టర్ పోలోజు సుధాకరాచారి తదితరులు విగ్నేశ్వరునికి పూజలు చేశారు.

# ఎన్జీ కళాశాలలో యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో హెరిటేజ్ వాక్స్ మరియు కాంపిటీషన్స్






**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి** శనివారం నాగార్జున ప్రభుత్వ కళాశాల అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన చారిత్రక, పర్యాటక రంగంపై యువకులలో, ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి కళాశాల స్థాయిలో వివిధ రకాల పోటీలు నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా చారిత్రక, పర్యాటక, సాంస్కృతిక రంగాన్ని ప్రోత్సహిస్తూ 2047 నాటికి వికసిత్ భారత్, రైజింగ్ తెలంగాణగా అభివృద్ధి చెందాలని ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి, హెరిటేజ్ వాక్స్, పాటల పోటీలు, డాన్స్, ఆర్ట్ మరియు క్రాఫ్ట్ , రీల్స్, షార్ట్ ఫిల్మ్ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరిగినది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఉపేందర్ మాట్లాడుతూ పర్యాటక రంగాన్ని దేశ అభివృద్ధిలో భాగం చేయడానికి తమ కళాశాల విద్యార్థులు, కోఆర్డినేటర్ మరియు సభ్యులు తమ వంతు కృషి చేయాలని అన్నారు . కళాశాలలో ప్రతిభ చూపించిన విద్యార్థులను జిల్లా స్థాయికి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. శనివారం ఛాయా సోమేశ్వరాలయం ముందు, క్లాక్ టవర్, చర్చి, లతీఫ్ సాహెబ్ గుట్ట దగ్గర హెరిటేజ్ వాక్ చెయ్యడం జరిగినది. ఈ లో బుధవారం కార్యక్రమంలో నల్గొండ టూరిజం ఇంచార్జ్ మహమ్మద్ అక్బర్ అలీ పాల్గొనడంతోపాటు వారు మాట్లాడుతూ నల్గొండ జిల్లా మొత్తం మీద సుమారుగా 40 పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని ఇంకా గుర్తించవలసినటువంటి ప్రాంతాలు చాలా ఉన్నాయని అన్నారు. టూరిజం పట్ల ఎన్జీ కళాశాల విద్యార్థులు చూపిస్తున్న ఆసక్తిని అభినందించారు. జరిగిన కార్యక్రమంలో యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ నర్సింగ్ కోటయ్య, బాటనీ లెక్చరర్ కృష్ణ, చరిత్ర ఉపన్యాసకులు డాక్టర్ ఎస్ కే హబీబ్, కె శివరాణి, శిరీష యువ టూరిజం క్లబ్ సభ్యులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# రోగుల భద్రత--నాణ్యమైన వైద్య సేవలే ధ్యేయం

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి
- డాక్టర్ రామారావు





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** పాలేరు నర్సింగ్ ఓ మెడికల్ కాలేజీలో " పేషంట్ సేఫ్టీ వారోత్సవాలలో భాగంగా, ఈరోజు వరల్డ్ స్నేక్ బైట్ అవేర్నెస్ డే' 19-09-26 పురస్కరించుకొని , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు మాట్లాడుతూ,వైద్య చికిత్సలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం, రోగుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వడం,ప్రతి వైద్యుడి, ఆరోగ్య కార్యకర్త ప్రాథమిక బాధ్యత అని,శనివారం,ఖమ్మం రూరల్ / ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పాలేరు నర్సింగ్ ఓ మెడికల్ కాలేజీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 'పేషెంట్ సేఫ్టీ వీక్' (సెప్టెంబర్ 14 నుంచి 20 వరకు), అలాగే 'వరల్డ్ స్నేక్ బైట్ అవేర్నెస్ డే' అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలేరు మెడికల్ ఓ నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్, వైద్య అధ్యాపకులు, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది మరియు నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే చిన్నారుల ఆరోగ్యకర ఎదుగుదల

- ఈర్య తండా అంగన్‌వాడీలో ఘనంగా 'పోషణ మాసోత్సవం'
- స్థానిక ఆహార పదార్థాల ప్రాధాన్యతపై ఆకట్టుకున్న ప్రదర్శన





**చెన్నారావుపేట సెప్టెంబర్ 19 ప్రజావాణి** చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి పోషకాలతో కూడిన సమతులాహారం ఎంతో అవసరమని అంగన్‌వాడీ టీచర్ మేడి సరోజన అన్నారు. మండల పరిధిలోని ఈర్య తండా అంగన్‌వాడీ కేంద్రంలో 'పోషణ మాసోత్సవం' వేడుకలను టీచర్ సరోజన ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ?ఈ సందర్భంగా పిల్లల తల్లులు, బాలింతలను ఉద్దేశించి టీచర్ సరోజన మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే సరైన పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా పిల్లలలో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పరిసరాల్లో సులభంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లతో పాటు చిరుధాన్యాలను (మిల్లెట్స్) దైనందిన ఆహారంలో భాగం చేయాలని సూచించారు. వీటితో పాటు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్న పోషకాహారాన్ని పిల్లలకు క్రమం తప్పకుండా అందించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, ధాన్యాలు, గుడ్లు, పాలతో తయారు చేసిన పౌష్టికాహార పదార్థాలను ప్రదర్శించారు. ఏ వయస్సు వారికి ఎలాంటి ఆహారం ఇవ్వాలనే దానిపై అవగాహన కల్పించారు. ?ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

## లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట మరియు హైదరాబాద్ జూబ్లీహిల్స్ వైటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత, రక్తహీనత పరీక్షల శిబిరం

- దుబ్బాక నియోజకవర్గం చేగుంట జెడ్పీహెచ్ఎస్ చేగుంట లో ఘనంగా ట్విన్నింగ్ కార్యక్రమం
- ఉచిత వైద్య సేవలు, మందుల పంపిణీ, హరితహారం



**చేగుంట, సెప్టెంబర్ 19, 2026:** లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట మరియు హైదరాబాద్ జూబ్లీహిల్స్ వైటల్ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు చేగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రానా)లో ఉచిత దంత పరీక్షల శిబిరం, రక్తహీనత పరీక్షల శిబిరం, మందుల పంపిణీ, డయాబెటిక్ మిషన్లు, టిఫ్స్ పంపిణీ మరియు హరితహారం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్‌ల ట్విన్నింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా నిర్వహించబడింది. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు,460 మంది విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.?? ముఖ్య అతిథిగా జిల్లా గవర్నర్ హాజరుఈ కార్యక్రమానికి లయన్ డాక్టర్ ఎం. విజయలక్ష్మి, లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320ఁ గవర్నర్, ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, లయన్స్ క్లబ్‌లు చేపడుతున్న ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పాలేరు నుండి పద్మభూషణ్ వరకు'డాక్టర్ బోయి భీమన్న నడక ఉన్నతమైంది.

- దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాకీ చంద్ర భాను



**మద్దూరు సెప్టెంబర్ 19, ప్రజావాణి,** డాక్టర్ బోయి భీమన్న జయంతి సందర్భంగా శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాకీ చంద్ర భాను గారు మాట్లాడుతూ అంటరానితనములో నుండి అత్యున్నతమైనటువంటి శిఖరాలను అందుకొని తన పద్య, గద్య, నాటక రచనల ద్వారా, తాను అనుభవించిన కష్టాలను అన్నింటిని వివరిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని 94 సంవత్సరాలు జీవించి సుదీర్ఘ ప్రయాణం చేసి, దళిత లోకానికి ఒక వేగుచుక్కగా నిలిచాడని అన్నారు. అదేవిధంగా కవి సామ్రాట్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు సాధించి గొప్ప పేరును తెచ్చుకోవడం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎమ్మెల్సీగా కూడా పనిచేసి ఒక గొప్ప మార్పును తీసుకురావడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం అని తెలిపారు. డాక్టర్ బోయి భీమన్న ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని పేదరికం నిర్మూలనలో మరియు సమసమాజ స్థాపనలో కలిసి సమాజ నిర్మాణం చేయవలసినటువంటి బాధ్యత ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో దళిత సేన జిల్లా బాధ్యులు పల్లె ఎల్లశీ పాల్గొన్నారు.

## 'ప్రజావాణి' వార్తకు స్పందన.. కట్టుగూడెం బడికి టీచర్!

- ఒక్క టీచర్‌తో నాలుగు తరగతుల ఇబ్బందులపై విద్యాశాఖ తక్షణ చర్య!
- పెనుగొండ నుంచి వి. కిరణ్ కేటాయింపు.. విద్యార్థులకు ఊరట!


ప్రజావాణి
MANA SAMAGRA PRAJAWANI TELUGU DAILY
ఒకరే టీచరమ్మ.. నలుగుతున్న నలుగు క్లాసుల పిల్లలు!



**కేసముద్రం, సెప్టెంబర్ 19 ప్రజావాణి,** కట్టుగూడెం ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న ఉపాధ్యాయుల కొరతపై 'ప్రజావాణి'లో ప్రచురితమైన కథనానికి విద్యాశాఖ స్పందించింది. విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టింది. పెనుగొండ గ్రామపంచాయతీ పరిధిలోని కట్టుగూడెం పాఠశాలలో ఒకటి నుంచి నాలుగో తరగతి వరకు విద్యార్థులు చదువుతున్నారు ఇంతమంది విద్యార్థులకు ఇప్పటివరకు ఒక్క ఉపాధ్యాయురాలే బోధనతో పాటు పాఠశాల నిర్వహణ బాధ్యతలను చూసుకోవాల్సి వచ్చింది. దీంతో అన్ని తరగతులకు సమయాన్ని కేటాయించడం, విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ చూపించడం కష్టంగా మారిన పరిస్థితిని 'ప్రజావాణి' వెలుగులోకి తీసుకొచ్చింది. విద్యార్థుల చదువుకు ఇబ్బంది కలగకుండా చూడాలన్న ఉద్దేశంతో విద్యాశాఖ అధికారులు స్పందించి పెనుగొండ నుంచి వి. కిరణ్‌ను కట్టుగూడెం పాఠశాలకు కేటాయించారు. అదనపు ఉపాధ్యాయుడి కేటాయింపుతో నాలుగు తరగతుల విద్యార్థులకు బోధనలో మరింత సౌలభ్యం ఏర్పడింది . ఇప్పటివరకు ఒక్క ఉపాధ్యాయురాలిపై ఉన్న బోధన, నిర్వహణ బాధ్యతల్లోనూ కొంత వెసులుబాటు కలిగిందని తల్లిదండ్రులు చెబుతున్నారు. ప్రజావాణి పత్రికలో వచ్చిన కథనానికి స్పందించి మా పిల్లల చదువుకు ఇబ్బంది కలగకుండా అధికారులు స్పందించడం సంతోషంగా ఉంది. పాఠశాలలో బోధన నిరంతరాయంగా జరిగేలా చూడాలి" అని వారు కోరుతున్నారు.

## వెల్గనూర్ గ్రామపంచాయతీలో ఉచిత కంటి వైద్య శిబిరం

- సుమారు 100 మందికి కంటి పరీక్షలు.. రఘునాథ ఎర్రబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ



**దండేపల్లి, సెప్టెంబర్ 19 (సక్రమ ప్రజావాణి):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని దండేపల్లి మండలం వెల్గనూర్ గ్రామపంచాయతీలో రఘునాథ ఎర్రబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించగా, సుమారు 100 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు.
ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోపతి రాజన్న మాట్లాడుతూ.. రఘునాథ ఎర్రబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోర్కుటాల మానస--సంజీవ్ (తులసి), వార్డు సభ్యులు కూటికేల సతీష్, గుర్రాల ఐలయ్య, సీనియర్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రవాణా రంగ కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.కె. యాకూబ్

**గరిడేపల్లి, సెప్టెంబరు 19 (ప్రజావాణి):** రవాణా రంగంలో పనిచేస్తున్న ఆటో డ్రైవర్లు, ఇతర మోటార్ రవాణా కార్మికులందరికీ ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.కె. యాకూబ్ డిమాండ్ చేశారు. గరిడేపల్లిలో శనివారం ఆటో కార్మికుల జనరల్ బాడీ సమావేశం చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ.. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని, మోటార్ రవాణా కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా హామీలు అమలుకు నోచుకోకుండా ప్రకటనలకే పరిమితమయ్యాయని విమర్శించారు.
మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన



నేపథ్యంలో జీవనోపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లను ఆదుకుంటామని ముఖ్యమంత్రి, రవాణా శాఖ మంత్రి ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని కోరారు. ఫైనాన్స్ కంపెనీల వేధింపులు, అప్పుల భారంతో పలువురు కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరగడంతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నప్పటికీ ఆటో కార్మికుల ఆదాయం తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.
ఆటో కార్మికులకు ప్రమాద బీమాను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని, 'మహాలక్ష్మి' పథకం వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు నెలకు రూ.6 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఆత్మహత్యలకు పాల్పడిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ.10 లక్షల నష్టపరిహారం అందించాలని, ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఆటో కార్మికులకు ఆటో స్టాండ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ, మండల కేంద్రాల్లో ప్రభుత్వమే ప్రత్యేక ఆటో స్టాండ్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, ముస్తఫా, చారి, కాసులు, భద్రాచలం, రవి, హుస్సేన్, పోలిశెట్టి, సైదులు, పాండు నాయక్, రామ్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ధశీసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జనం కు ఏర్పాట్లు...!

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. శనివారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని దంసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వినాయక నిమజ్జనం పురస్కరించుకొని కావాలసిన సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ ఉత్సవాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలతో ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువులో నీటిమట్టం ఉన్నందున బారికేడింగ్, గజ ఈతగాళ్లు, క్రేన్లు, బోట్లు, రక్షణ పరికరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, పోలీసులతో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, రాత్రి నిమజ్జనాలకు తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలను ముందుగానే సిద్ధం చేసి, అత్యవసర వాహనాలకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. ఎత్తు కలిగిన గణేష్ విగ్రహాలకు ఇబ్బందులు లేకుండా నిమజ్జన ప్రాంతాలకు తరలించేలా చర్యలు



చేపట్టాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక రూట్, ట్రాఫిక్, పోలీసు బందోబస్తు, రవాణా ఏర్పాట్లు ముందుగానే చేయాలని ఆదేశించారు. భక్తులకు తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్య, అగ్నిమాపక, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ షాక్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. షార్ట్ సర్క్యూట్‌కు అవకాశం లేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనం, పాము కాటు మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జన



పాయింట్ల వద్ద షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బందిని నియమించి నిరంతరం పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్లకు అదనపు డ్రైవర్లు, క్రేన్ మరమ్మతులు చేసే మెకానిక్‌లను అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జనం రోజున ఉదయం 6 గంటలకే క్రేన్లు సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. విగ్రహాల తరలింపుకు అడ్డుగా వచ్చే చెట్టు కొమ్మలను ముందుగానే తొలగించాలని అన్నారు.
నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలని, స్విమ్మర్లతో ముందుగానే చర్చించి వారికి విధుల షిఫ్ట్ వివరాలను తెలియజేయాలని అన్నారు.
గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్‌ను ముందుగానే సిద్ధం చేయాలని, .అన్ని శాఖలు, ఉత్సవ కమిటీలు సమన్వయంతో పనిచేసి గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు జయచందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి:

- డీసీపీ బి. రామ్‌రెడ్డి
- మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 19** వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పెద్దపల్లి పోలీసుల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో వినాయక మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి, ఏసీపీ జి. కృష్ణ సి ఐ ప్రవీణ్ ఎస్ ఐ నరేష్ పోలీస్ అధికారులు,ఎం ఆర్ వో రాజయ్య తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఆకుల వెంకటేష్ విద్యుత్, ఇరిగేషన్, మత్స్యశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్అండ్‌బీ శాఖల అధికారులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా డీసీపీ బి. రామ్‌రెడ్డి మాట్లాడుతూ వినాయక నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ప్రజలు, భక్తులు, మండపాల నిర్వాహకులు పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీసుల సూచనలు, భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మండపాల నిర్వాహకులు నిమజ్జన శోభాయాత్రలో క్రమశిక్షణ



పాటిస్తూ, పోలీసు శాఖ నిర్ణయించిన మార్గాలు, నిబంధనలకు అనుగుణంగా ఊరేగింపు నిర్వహించాలని తెలిపారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.
మినీ ట్యాంక్‌బండ్ నిమజ్జన ప్రాంతం పరిశీలన
సమన్వయ సమావేశం అనంతరం డీసీపీ బి. రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు మినీ ట్యాంక్‌బండ్ నిమజ్జన ప్రాంతాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.
నిమజ్జనం సందర్భంగా భక్తులు ప్రమాదవశాత్తు నీటిలోకి వెళ్లకుండా బారికేడింగ్, లైటింగ్, పోలీస్ బందోబస్తు, రాకపోకల నియంత్రణ, విద్యుత్ భద్రత వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా రక్షణ



చర్యలు, అవసరమైన సిబ్బంది, ఇతర సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖల అధికారులను డీసీపీ ఆదేశించారు.
నిమజ్జనానికి భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, వాహనాల రాకపోకలు, అత్యవసర వాహనాలకు మార్గం కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిమజ్జన ప్రాంతంలో ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.
వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు, భక్తులు, మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జన ఏర్పాట్లు చేపడుతున్నట్లు డీసీపీ బి. రామ్‌రెడ్డి తెలిపారు.

## పాఠశాలల్లో విద్యాబోధనపై కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన



**నల్లబెల్లి, సెప్టెంబరు 19 ప్రజావాణి :** మండల పరిధిలోని బొల్లోనిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, శనిగరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన ఆమె, వారికి గణితంలోని వివిధ అంశాలపై ప్రశ్నలు వేసి లెక్కల సామర్థ్యాన్ని స్వయంగా పరిశీలించారు. పాఠ్యాంశాలపై విద్యార్థుల అవగాహనను, అభ్యసనా ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలల్లో విద్యాబోధన, మౌలిక వసతులు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను మరింత పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు నాణ్యమైన విద్య, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, నల్లబెల్లి తహసీల్దార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధ గురువు హరినాథ్ బౌద్ధ గార్కి అంబేద్కర్ పార్క్ లో దమ్మ నివాళులు

- బుద్ధ వందనంలో మీరు మా ముందే మాలోనే ఉంటారు: జ్ఞానమాల కన్వీనర్ సింగూరు పాండు

**కూకట్ పల్లి న్యూస్ (19 సెప్టెంబర్ 2026)ప్రజావాణి దినపత్రిక** ప్రముఖ అంబేద్కర్వాది బౌద్ధ ఉపశకులు హరినాథ్ బౌద్ధ గారి మృతికి అంబేద్కర్ పార్క్ లో జ్ఞానమాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో వారిని స్మరించుకొని దమ్మ నివాళులు అర్పించరు. అనంతరం జ్ఞానమాల కన్వినర్ సింగూరు పాండు గారు మాట్లాడుతు గతంలో ఇక్కడ మాస్టర్జి గారి అధ్యక్షతన రామభిమోత్సవలు కార్యక్రమని నిర్వహించము, ఆ కార్యక్రమనీకి ప్రారంభ ఉపసకులుగా హరినాథ్ బౌద్ధ గారు పాల్గొని తొలిసారిగా మా గ్రామంలో మా బస్తిలో బుద్ధ వందనంతో మా అందరి చేత ప్రతిజ్ఞ చేయించి మలో కొందరికి బౌద్ధ దీక్ష కంకణాలు కట్టి బౌద్ధం యొక్క ప్రాముఖ్యతను



తెలియచేసారని ఇంతటి గొప్ప వ్యక్తిని మనం కొల్పవడం చాలా బాధాకారం అయ్య మీరు ఎక్కడికి పోరు బుద్ధ వందన ప్రతిజ్ఞ రూపంలో మా ముందే ఉంటారని నేటి కార్యక్రమంలో బుద్ధ వందనంతో అయనకు దమ్మ నివాళులు అర్పించరు.తధానంతరం జ్ఞానమాల కార్యదర్శి మద్దెల గిరి గారు మాట్లాడుతు: పది సంవత్సరాల క్రితం తొలిసారిగా మాట్లాడిన వ్యక్తి పది రోజుల క్రితం చివరి సరిగా మాట్లాడిన బౌద్ధ గురువు ఇక లేరన్నా వార్త నేనేంతగానో కలిచి వేసిందని హరినాథ్ బౌద్ధ గారితో తనకున్న జ్ఞానపాకాలను గుర్తు చేసుకొని వినమ్ర నివాళులు అర్పించరు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కళ్లెం శంకర్ సభ్యులు బచ్చలి వినోద్ రావు మహేష్ బాబు మేకల మీర్ దొడ్డి ఝూను గారు మరియు జ్ఞానమాల నిర్వహణ సలహాదారులు బేగారి నర్సింలు పోతురాజు రమేష్ పసులది రాములు రాజేష్ పాశ్వాన్ తదితరులు పాల్గొని బౌద్ధ గురువుకు దమ్మ నివాళులు అర్పించరు.

# బీజేపీ ఓబీసీ మోర్చా భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా గడ్డం రమేష్

- 20 ఏళ్లుగా బీజేపీలో క్రియాశీ లక సేవలు.. పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించిన రమేష్ కి కీలక బాధ్యత

**ప్రజావాణి శాయంపేట** మండలం రాజుపల్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు గడ్డం రమేష్ కి జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి సత్యపాల్ రెడ్డి ఆశీస్సులతో జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి ఆదేశాల మేరకు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దేశెట్టి గోపాల్ రమేష్ ఈ బాధ్యతలను అప్పగించారు.

రమేష్ గత 20 సంవత్సరాలుగా ఆర్ఎస్ఎస్‌లో స్వయంసేవక్‌గా పనిచేస్తూ సంస్థ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. అనంతరం ఐదు సంవత్సరాల పాటు ఫుల్‌టైమర్‌గా పనిచేసి సంస్థ కార్యక్రమాల విస్తరణకు కృషి చేశారు.బీజేపీలో 2013 సంవత్సరం నుంచి బూత్ అధ్యక్షుడిగా, అనంతరం రెండు పర్యాయాలు మండల ప్రధాన కార్యదర్శిగా, రెండుసార్లు మండల



అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశారు.ఈ సందర్భంగా గడ్డం రమేష్ మాట్లాడుతూ తనకు ఈ బాధ్యత అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, భూపాలపల్లి ఇన్‌చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి , సత్యపాల్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి , ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దేశెట్టి గోపాల్ , రాష్ట్ర నాయకులు రాయరాకుల మొగిలి తో పాటు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఓబీసీ వర్గాల సమస్యలను నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వారి సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానని గడ్డం రమేష్ తెలిపారు. జిల్లాలో ఓబీసీ మోర్చాను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని, పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కార్యకర్తలను సమన్వయం చేస్తానని పేర్కొన్నారు.

పార్టీ అప్పగించిన కొత్త బాధ్యతను పదవిగా కాకుండా బాధ్యతగా భావించి నిబద్ధతతో పనిచేస్తానని గడ్డం రమేష్ తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# గణేష్ మండపాలను సందర్శించిన జిల్లా ఎస్పీ...

- అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 19 మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** పలు గణేష్ మండపాలను సందర్శించిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్ ఈ సందర్భంగా గణ నాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్య క్రమాల్లో పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద భక్తుల రద్దీ , భద్రతా ఏర్పాట్లు , శాంతిభద్రతల పరిరక్షణకు తీసు కుంటున్న చర్యలను పరిశీలించారు. ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడి , ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో పాటు ప్రశాంతమైన వాతా వరణంలో నిర్వ హించేందుకు పోలీసు శాఖకు సహకరించాలని సూచించారు. అనంతరం గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్య క్రమంలో పాల్గొన్నారు.గణేష్ ఉత్సవాలు గణేష్ నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన లకు తావులేకుండా ప్రశాంతంగా , సురక్షితంగా జరిగేలా పోలీసు శాఖ అన్ని ముందస్తు భద్రతా చర్యలు



చేపడుతోందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ “భక్తి శ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను జరుపు కుందాం..పరస్పర సహకారంతో శాంతి భద్రతలను కాపాడు కుందాం.” “గణనాథుని ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖ



శాంతులు , సౌభాగ్యం వెల్లివిరియాలి.” గణేష్ ఉత్సవ కమిటీ నిర్వా హకులు , భక్తులు పోలీసు శాఖ సూచనలు , భద్రతా నిబంధనలను పాటిస్తూ ఉత్సవాలను విజయ వంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# గణేష్ నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు

- నిమజ్జన మార్గం, స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్

**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 19, ప్రజావాణి:** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు మంథని మున్సిపల్ అధికారులు, పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట ఏర్పాట్లు చేపడుతున్నారు. ఇందులో భాగంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, కమిషనర్ ఎన్. మనోహర్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు, ఎల్లంకి వంశీధర్‌లతో కలిసి పోలీసు అధికారులు గోదావరి నది వద్ద నిమజ్జన మార్గం, నిమజ్జన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా బుద్దె స్వామి సీఐ, ఎన్. సందీప్ ఎస్ఐతో కలిసి నిమజ్జన ఏర్పాట్లపై సమీక్షించారు. నిమజ్జన మార్గంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలు, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా



చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మున్సిపల్, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. నిమజ్జన మార్గంలో పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణతో పాటు భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా,



సురక్షితంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎరుకల రమేష్, లైశెట్టి రాజు, గౌతమేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గుండా రాజు, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ చైర్మన్ వంగల తిరుమలేష్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లిలో వెంకటరెడ్డికి నివాళులు..బాధిత కుటుంబానికి పరామర్శ

**చెన్నారావుపేట సెప్టెంబర్ 19 ప్రజావాణి** కష్టాల్లో ఉన్నవారికి తోడుగా నిలిచి ఓదార్చడమే నిజమైన మానవత్వమని సామాజికవేత్త, ప్రభుత్వ ఉపాధ్యాయుడు పులి దేవేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కోనెరెడ్డి వెంకటరెడ్డి ఇటీవల మృతిచెందగా, శనివారం ఆయన చిత్రపటానికి దేవేందర్ ముదిరాజ్ గ్రామస్తులు,బంధువులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.?అనంతరం మృతుని కుటుంబ సభ్యుడు వట్టే రవికిరణ్‌రెడ్డిని పరామర్శించి, వారికి సానుభూతి తెలిపారు. గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా తోడునీడగా ఉండటం మన బాధ్యత అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మధుకర్‌రెడ్డి, ఈర్ల రమేష్, కొంగ్రెడ్డి రాజు, పెరుమాండ్ల రఘుపతిరెడ్డి, కొంగ్రెడ్డి వీరారెడ్డి, అందే ఐలయ్య, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# దూలిమిట్ట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించాలి

- దూలిమిట్ట మండల సభ తీర్మానం
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి
- దూలిమిట్ట మండల స్పెషల్ ఆఫీసర్ శారద





**మద్దూరు సెప్టెంబర్ 19, ప్రజా వాణి,**దూలిమిట్ట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించాలని మండల సభ అధికారుల దృష్టికి తీసుకురావడంతో ఏక గ్రీవ తీర్మానం చేశారు. శనివారం స్పెషల్ ఆఫీసర్ శారద అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. జాలపల్లి సర్పంచ్ చేట్కూరి కమలాకర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులకు శుభవార్త చెప్పిందని అనడంతో బైరాన్ పల్లి, కూటిగల్ గ్రామాల సర్పంచులు బర్మా రాజమల్లయ్య, దాసరం బాలకృష్ణలు కల్పించుకొని గతంలో ఉన్నదే ప్రస్తుతం కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం పెట్టింది ఏమి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వీరరాజు, ఏం ఈ ఓ కర్ణాకర్ రెడ్డి, ఎంపీఓ మోహన్, సి డి పి ఓ రమాదేవి, బైరాన్ పల్లి పశువైద్యాధికరి సాజిద్ అలీ, విద్యుత్ ఏ ఈ రాజు, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రేణుక, ఏ పి ఏం ప్రకాశం,మద్దూరు వైద్యాధికారి రజిత,పి అర్ ఎ ఈ శివ కుమార్, ఏ పి ఓ స్రవంతి,అర్‌డబి ఎ ఈ శ్రీశైలం, ఇరిగేషన్ ఏ ఈ నాజియా, రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షులు కమలాకర్ యాదవ్, ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రోడ్డు మధ్యకే ఆక్రమణలు.. కూకట్‌పల్లిలో వాహనదారులకు తప్పని ట్రాఫిక్ కష్టాలు!





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 19 (ప్రజావాణి):**కూకట్‌పల్లి గ్రామంలోని ఈసేవ రోడ్డులో తాంద్ర పాపారాయుడు విగ్రహం సమీపంలో రోడ్డు ఆక్రమణలతో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్రీస్, టిఫిన్ సెంటర్లకు సంబంధించిన వ్యాపార సామగ్రి రోడ్డుపైకి రావడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని చెబుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు పెరగడంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు తక్షణమే స్పందించి రోడ్డుపై ఉన్న ఆక్రమణలను పరిశీలించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కూకట్‌పల్లి టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ ఈ సమస్యపై దృష్టి సారించి పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు

# సాయిలు కుటుంబాన్ని పరామర్శించిన రెడ్యా



**డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి , సెప్టెంబర్ 19, ప్రజావాణి :**కురవి మండలం మోదుగులగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గునిగంటి సాయిలు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, బీఆర్ఎస్వీ జిల్లా యువజన నాయకులు రవి నాయక్, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు ఐలి నరహరి, గండి వెంకటమల్లు, యువజన నాయకులు ఐలి వీరేందర్ గౌడ్, వల్లపు యాకన్న, తీగల రఫీ, గునిగంటి వీరన్న తదితరులు

# వినాయక మండపాల్లో వడ్డెపల్లి రాజేశ్వర్ రావు సందడి.. ప్రత్యేక పూజలు

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 19 (ప్రజావాణి):**కూకట్‌పల్లి డివిజన్‌లో పలు వినాయక మండపాలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డెపల్లి రాజేశ్వర్ రావు, డివిజన్ నాయకులు పి. దుర్గా ప్రసాద్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి ఆశీర్వాదం పొందారు.ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులను అభినందిస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు..



# నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి . ఈ కార్యక్రమానికి నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శ్రీ మహా గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు భారతీయ సంస్కృతి , సంప్రదాయాలను కూడా అలవర్చుకోవాలని సూచించారు . వినాయకుడు జ్ఞానానికి , విజయానికి ప్రతీక అని , విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో ఏ.జీ.ఎం.యస్ రాంకీ , ఆర్.ఐ క్రాంతి కుమార్ పాఠశాల ప్రిన్సిపల్ జి.నవీన్ కుమార్ , ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు . గణపతి మండపాన్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తిమయ వాతావరణంలో పూజలు నిర్వహించారు చివరిగా అందరూ గణపతి బప్పా మోరియా నినాదాలతో స్వామివారి ఆశీస్సులు పొందారు . విద్యార్థుల విద్యాభివృద్ధి , సంస్థ ప్రగతి సమాజ శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# గణేష్ మండపాల వద్ద పరిశుభ్రంగా ఉంచండి

- డిప్యూటీ కమిషనర్ కు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి విజ్ఞప్తి
- మండపాల వద్ద ప్రత్యేక చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ హామీ



**మేడిపల్లి సెప్టెంబర్ 19( మన ప్రజావాణి)** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని వినాయక మండపాల వద్ద మున్సిపల్ కార్మికుల చేత పరిశుభ్రంగా చేయుట గురించి బోడుప్పల్ భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి కన్వీనర్ ఉప్పరి విజయ్ ఆధ్వర్యంలో బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ శైలజకు వినతిపత్రం అందించారు.భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది,అన్ని మండపాల వద్ద అన్న ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిత్యం జరుగుతుంటాయి కాబట్టి అన్ని మండపాల వద్ద పరిశుభ్రత,మంచినీటి సౌకర్యం గురించి మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి సభ్యులు డిప్యూటీ కమిషనర్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమిషనర్ అన్ని మండపాల వద్ద శుభ్రత పరిశుభ్రత గురించి మండప నిర్వహణ ప్రత్యేక అవగాహన కల్పించామని, మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సలహాదారులు బజార్ కిరణ్ గౌడ్, కోకోన్వీనర్స్ ఆసర్ల బీరప్ప, ఎస్ఎంఎస్ ప్రగతి, గొల్లపూడి శ్రీనివాసరావు, పద్మ మహేశ్వర్ రెడ్డి, పారిపల్లి రాజేష్ చారి,డి నర్సింగ్ నాయక్,జక్కుల అరుణ్ కుమార్,జడిగే మురళి యాదవ్, నాయకులు దొంతి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# నేపాల్ వరద బాధితులకు సహాయం అందించిన ఖమ్మం వాసులు...!



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** గత నెల ఆగస్టు 26వ తేదీన నేపాల్ దేశమంతా వరదలు సంభవించి అతలాకుతలమై అనేకమంది ప్రజలు మరణించి మిగిలిన కొందరు సహాయం కోసం ఎదురుచూస్తూ నిరాశలైన విషయం మనకు తెలిసినదే . ఖమ్మం ప్రాంతానికి చెందిన డాక్టర్ మాచర్ల శేఖర్ బాబు వెంటనే స్పందించి తనతో కొందరిని బృందముగా తీసుకుని నేపాల్ దేశముకు స్వయంగా వెళ్లి బాధితులను పరామర్శించి సహాయం చేసి వచ్చారు . గతంలో నేపాల్ దేశం అంతా భూకంపం వచ్చినప్పుడు కూడా మీరు వెళ్లి సహాయం అందించారు . ఈసారి సంభవించిన వరదలు చాలా భయంకరమైనవని ఐదు జిల్లాల్లో విపరీతమైన ప్రాణ ఆస్తి నష్టం జరిగిందని వారు తెలిపారు . బాగా నష్టపోయిన ప్రాంతాల్లో నాలుగు రోజులు పర్యాటించి స్వదేశముకు చేరుకున్న సందర్భంగా వారికి స్థానికులు ఘన స్వాగతం పలుకుతూ సన్మానించారు . ఈ సందర్భంగా డాక్టర్ మాచర్ల శేఖర్ బాబు మాట్లాడుతూ బాధితులకు వంట సామాగ్రి , నిత్యవసర వస్తువులు మరియు వైద్య సామగ్రి అందించామని అన్నారు . కొండంత వారి నష్టంలో గోరంతైన మనం సహాయం చేయడం చాలా తృప్తినిచ్చిందని పేర్కొన్నారు . వీరితో బృందంగా వెళ్లినవారు జిల్లెపల్లి కిరణ్ , ఆంటోటి ప్రకాష్ , పెనుగూరి జార్జి , కొమ్ము శ్రీకాంత్ లు ఉన్నారుద

# ఘనంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పి.రాహుల్ జన్మదిన వేడుకలు



**మేడిపల్లి సెప్టెంబర్ 19( మన ప్రజావాణి)** బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు పి. రాహుల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్ హాజరై రాహుల్ కు శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సురేష్,అరవింద్,అనిల్, నాగరాజ్,ముత్యాలు,సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులను ముందస్తుగా బుక్ చేసుకోవాలి

- నడికూడ వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్



**ప్రజావాణి హనుమకొండ జిల్లా నవీన్ బ్యూరో నడికూడ, సెప్టెంబర్ 19:** పంటల సాగు సమయంలో ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తుగానే అవసరమైన ఎరువులను బుక్ చేసుకోవాలని నడికూడ మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ సూచించారు. ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఎరువుల ముందస్తు నమోదు, బుకింగ్‌కు అవకాశం కల్పించిందని తెలిపారు.

సేవా కేంద్రాల ద్వారా ముందస్తు నమోదు

నడికూడ మండలంలోని రైతులు తమ పంట విస్తీర్ణం, ప్రస్తుతం పంట ఉన్న దశ, అవసరమైన ఎరువుల పరిమాణాన్ని దృష్టిలో ఉంచుకుని ముందుగానే నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎరువుల ముందస్తు బుకింగ్ యాప్ ద్వారా సమీపంలోని మీ–సేవ కేంద్రాలు, సామాన్య సేవా కేంద్రాల్లో వివరాలు నమోదు చేసుకుని ఎరువులను బుక్ చేసుకోవచ్చని తెలిపారు.

కేవలం రూ.15 సేవా రుసుము

మీ–సేవ, సామాన్య సేవా కేంద్రాల ద్వారా ఎరువులను ముందస్తుగా బుక్ చేసుకునే రైతులు కేవలం రూ.15 సేవా రుసుము మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని జైసింగ్ పేర్కొన్నారు. వరి, పత్తి, మొక్కజొన్న తదితర పంటలకు అవసరమైన ఎరువులను సకాలంలో పొందేందుకు ఈ ముందస్తు బుకింగ్ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.పంటల సాగు సమయంలో ఎరువుల కొరత కారణంగా ఇబ్బందులు ఎదురుకాకుండా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నడికూడ మండల వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.

# జీఎంఆర్ జన్మదిన వేడుకల్లో.. సేవే ప్రత్యేక ఆకర్షణ!

- పరమేష్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్..
- ముఖ్య అతిథులుగా గూడెం మధుసూదన్ రెడ్డి
- ఈఎస్ఐ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ






**రామచంద్రాపురం, సెప్టెంబర్ 19 (ప్రజావాణి):** పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రామచంద్రాపురం 268 డివిజన్‌లో బీఆర్ఎస్ పటాన్‌చెరు సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం రామచంద్రాపురంలోని ఈఎస్ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తూ రోగులకు అండగా నిలిచారు.ఈ సందర్భంగా పరమేష్ యాదవ్ మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులు సమీకృత వ్యవసాయంపై దృష్టి సారించాలి

- మండల వ్యవసాయ అధికారి రజిత బన్న



**నల్లబెల్లి, సెప్టెంబర్ 19 ప్రజావాణి :** సమగ్ర యాజమాన్య పద్ధతులు, అనుబంధ రంగాల సమన్వయంతోనే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని అధికారులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో శనివారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రేలకుంట గ్రామానికి చెందిన రైతులకు 'రికగ్నిషన్ ఆఫ్ ప్రియర్ లెర్నింగ్'(ఆర్‌పీఎల్) కింద సమీకృత వ్యవసాయ విధానంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.వ్యవసాయంతో పాటు పాడిపరిశ్రమ, పశుపోషణ, ఉద్యాన పంటల పెంపకం వంటి అనుబంధ రంగాలను సమన్వయం చేసుకుంటే నిలకడైన రాబడి సాధించవచ్చని స్పష్టం చేశారు. పంటల అవసరాలకు అనుగుణంగా నానో ఎరువులను, నేల సారాన్ని పెంచే జీవన ఎరువులను సమతుల్యంగా వినియోగించాలని సూచించారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి, శాస్త్రీయ పద్ధతుల్లో జీవన ఎరువులను వాడటం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో రేలకుంట సర్పంచ్ వాంకుడోత్ హేమలత, ముఖ్య అతిథిగా పీఏసీఎస్ చైర్మన్ ఎర్రబెల్లి రఘుపతిరావు, డీఎఫ్ఏసీ సభ్యుడు పసుల స్వామి, బీఎఫ్ఏసీ సభ్యులు పరికి త్యాగరాజు, కాసం మాధవి, పశు వైద్యాధికారి వేణు, మండల వ్యవసాయ అధికారి బన్న రజిత, ఎన్ఎఫ్ఎస్ఎం జిల్లా కన్సల్టెంట్ సారంగం, ఇఫ్కో మేనేజర్ విశాల్, హెచ్ఈఓ త్రివేణి, ఏఈఓలు, ఆత్మ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్స్.వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుడి సన్నిధిలో మహా అన్నదానం

- మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి రాజమౌళి ఆధ్వర్యంలో





**జమ్మికుంట సెప్టెంబర్ 19 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారుఅసోసియేషన్ అధ్యక్షులు జి రాజమౌళి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారుగణనాథుడి సన్నిధిలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులకు నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదాన్ని వడ్డించారు గణపతి నవరాత్రుల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు భక్తులకు అన్నదానం చేయడం ద్వారా సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. గణేష్ మండపం వద్ద భక్తులతో సందడి నెలకొనగా స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుడి ఆశీస్సులు పొందారుఅన్నదాన కార్యక్రమానికి వచ్చిన భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నప్పటికీ కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది అన్నప్రసాదాన్ని స్వీకరించిన భక్తులు నిర్వాహకులను అభినందించారు. గణపతి నవరాత్రుల సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారుఈ సందర్భంగా మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి. రాజమౌళి మాట్లాడుతూ గణపతి నవరాత్రులను పురస్కరించుకుని భక్తులు ప్రజల భాగస్వామ్యంతో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారుగణనాథుడి ఆశీస్సులతో జమ్మికుంట పట్టణ ప్రజలు, పరిసర ప్రాంతాల ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తి కార్యక్రమాలతో పాటు సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను కొనసాగించేందుకు అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారుగణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రజలను ఒకచోట చేర్చి భక్తి భావంతో పాటు సామాజిక ఐక్యతను పెంపొందిస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసిందిపాల్గొన్న అసోసియేషన్ సభ్యులుమహా అన్నదాన కార్యక్రమంలో మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి. రాజమౌళి, బచ్చు తిరుపతి, వోల్లాల మల్లన్న, ముక్క జితేందర్, జుగురు సదానందం, దిండిగాల మల్లయ్య, యాద సతీష్, పుల్లూరి శ్రీనివాస్, వై. సంపత్, ఎల్. మధు తదితర అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, నిర్వాహకులు భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కేసముద్రం బీజేవైఎం నూతన రథసారథిగా 'భూక్య విజయ్'.. నియామక ఉత్తర్వులు జారీ!



**కేసముద్రం, సెప్టెంబర్ 19, ప్రజావాణి.** భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) కేసముద్రం మండల రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మండల నూతన అధ్యక్షుడిగా డైనమిక్ యువ నాయకుడు భూక్య విజయ్ నియమితులయ్యార.బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు ఆశీస్సులు, ఆదేశాల మేరకు.. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దిడ్డి మహేష్ ఈ మేరకు అధికారిక నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ ప్రకటన వెలువడటంతో కేసముద్రం మండల వ్యాప్తంగా ఉన్న యువజన శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం, ఊపు కనిపిస్తోంది.తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించినందుకు భూక్య విజయ్ పార్టీ అగ్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ముఖ్యంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జతోత్ హుస్సేన్ నాయక్, జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు, బీజేవైఎం జిల్లా బాస్ దిడ్డి మహేష్‌లకు ఆయన రుణపడి ఉంటానని పేర్కొన్నారు. అలాగే పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తున్న జిల్లా ప్రధానకార్యదర్శులు చీకటిమహేష్, గుగులోత్ మధన్ నాయక్, గడ్డం అశోక్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల నరసింహారెడ్డి, మరియు కేసముద్రం బీజేపీ మండల ప్రెసిడెంట్ ఉప్పునూతల రమేష్‌లకు తన హృదయపూర్వక ధన్యవాదాలు సమర్పించారు.ఈ సందర్భంగా భూక్య విజయ్ విలేకరులతో మాట్లాడుతూ.. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, నిబద్ధతతో పనిచేస్తానని శపథం చేశారు. రాబోయే రోజుల్లో కేసముద్రం మండలంలో బీజేవైఎం జెండాను రెపరెపలాడించడమే తన ఏకైక లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గ్రామ గ్రామాన తిరుగుతూ భారతీయ జనతా పార్టీ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తానని వివరించారు. నేటి యువత దేశ భవిష్యత్తు అని, వారిని జాతీయవాదం వైపు, బీజేపీ వైపు ఆకర్షించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తానని హామీ ఇచ్చారు.ముఖ్యంగా మండలంలోని యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ, స్థానిక సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తానని విజయ్ గర్జించారు.యువతకు ఏ కష్టం వచ్చినా తాను ముందుండి పోరాడతానని, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని ఉద్ఘాటించారు. ఈ నియామక వార్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. కేసముద్రం మండలంలోని బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.ముఖ్య ప్రతినిధులు ఆయనను కలిసి, శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరిస్తూ అభినందనల వర్షం కురిపించారు. భూక్య విజయ్ నాయకత్వంలో కేసముద్రం బీజేవైఎం సరికొత్త చరిత్ర సృష్టించడం ఖాయమని స్థానిక రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# గుంజపడుగు గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ఈరోజు రెవెన్యూ డిపార్ట్మెంట్ నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డులు కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుక లక్ష్మి వార్డు సభ్యుల చేతుల మీదుగా గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఊదరి కవిత దేవళ్ళ లక్ష్మి భోగ రాజేశ్వరి భోగే సంపత్ దేవరకొండ పోచం సింగిల్ విండో డైరెక్టర్ దేవళ్ళ విజయ్ కుమార్ గ్రామ జిపిఓ రవీందర్ మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కేటీఆర్‌కు శ్రీశైలం నిర్వాసితుల 98 జీవో ఉద్యోగుల కొరకు వినతి

- కేటీఆర్‌ను కలిసి గోడు వెళ్లబోసుకున్న శ్రీశైలంనిర్వాసితులు!
- చిన్నంబావి మండల నాయకుల చొరవతో కేటీఆర్‌కు నిర్వాసితుల వినతి
- 98 జీవో పరిధిలో 2 వేల ఉద్యోగాలు కల్పించాలని శ్రీశైల నిర్వాసితులవిజ్ఞప్తి!





**చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 19** చిన్నంబావి: శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యను పరిష్కరించి 98 జీవో పరిధిలో 2 వేల ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ శ్రీశైలం నిర్వాసితులు కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగాల కోసం ఏళ్లుగాఎదురుచూస్తున్నామని, పలువురు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించాలని కేటీఆర్‌ను కోరారు.చిన్నంబావి మండల నాయకుల ఆధ్వర్యంలో: అభిలాష్‌రావు, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, జడ్పీటీసీ వెంకటరమణమ్మ, మాజీ సర్పంచ్ గోవిందు, శ్రీధర్‌రెడ్డి తదితర మండల నాయకుల ఆధ్వర్యంలో నిర్వాసితులు కేటీఆర్‌ను కలిశారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చొరవ చూపిన మండల నాయకులకు నిర్వాసితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నిర్వాసితులు వివరించిన సమస్యలను కేటీఆర్ సానుకూలంగా విన్నారని, 98 జీవో నిర్వాసితుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అసెంబ్లీలో ప్రస్తావించే విషయంపై సానుకూలంగా స్పందించారని నిర్వాసితులు తెలిపారు. తమ సమస్యను ఓపికగా విని సానుకూలంగా స్పందించిన కేటీఆర్‌కు శ్రీశైలం నిర్వాసితులు కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో గణపయ్యకు ఘన వీడ్కోలు



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయ ఆవరణలో ప్రతిష్ఠించిన మట్టి గణపయ్యకు శనివారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఐదు రోజులపాటు విశేష పూజలు అందుకున్న గణనాథుడిని భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేశారు.క్యాంప్ కార్యాలయ ఆవరణలో గణపతి ఉత్సవాలతో పండుగ శోభ నెలకొంది. ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు, నైవేద్యాలు, హారతులతో గణనాథుడిని కొలిచారు. శనివారం క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విఘ్నేశ్వరుడిని కదిలించారు.అనంతరం భక్తులు, నాయకులు, సిబ్బంది వెంట రాగా భక్తి పారవశ్యంతో వీ. వెంకటాయపాలెం చెరువుకు తరలించారు. 'గణపతి బప్పా మోరియా' నినాదాల మధ్య సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేశారు. దీంతో క్యాంప్ కార్యాలయంలో ఐదు రోజులపాటు కొనసాగిన గణపతి ఉత్సవాలకు ఘనంగా ముగింపు పలికారు.

# కేజీబీవీలో ఘనంగా 'స్వచ్ఛత హీ సేవ' -- మొక్కలు నాటిన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బిందు ప్రియ




**ముదిగొండ సెప్టెంబర్ 19 ప్రజావాణి ప్రతినిధి**'స్వచ్ఛత హీ సేవ' కార్యక్రమంలో భాగంగా స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఖమ్మం జిల్లా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బిందు ప్రియ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (డీఎల్ఎస్ఏ) ఆధ్వర్యంలో విద్యార్థినులకు న్యాయ విజ్ఞాన సదస్సు (లీగల్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్) నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్రతి విద్యార్థి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. చట్టాలపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండటం వల్ల సమాజంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవచ్చని, లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా సామాన్యులకు లభించే ఉచిత న్యాయ సేవలను గురించి వివరించారు.అనంతరం ఆమె పాఠశాలలోని స్టోర్ రూమ్‌ను, భోజన శాలను, నిల్వ ఉంచిన నిత్యావసర సరుకుల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సీఐ మురళి విద్యార్థినులకు మాదకద్రవ్యాల నివారణ (యాంటీ డ్రగ్స్), సైబర్ సెక్యూరిటీ, బాలల హక్కులు (చైల్డ్ రైట్స్) తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సోషల్ మీడియా వినియోగంలో ఎదురయ్యే సైబర్ మోసాలు, ప్రమాదాలపై అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఏదైనా ఆపద లేదా సమస్య ఎదురైతే పోలీసుల దృష్టికి తీసుకురావాలని లేదా సంబంధిత హెల్ప్‌లైన్‌లను ఆశ్రయించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవి కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కళ్యాణి, మండల విద్యాశాఖ అధికారి రమణయ్య, కస్తూరిబా ప్రత్యేక అధికారి (ఎస్ఓ) బండారు ఇందిర, ఇంచార్జి ఎంపీఓ రామకృష్ణ, ఏపీఓ రమాదేవి, స్థానిక సర్పంచ్ సలీమా ఖాసీం బాబు, ఉప సర్పంచ్ రమాదేవి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వెంకట లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ స్వరూపతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# బాలుర గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం



**బీర్కూర్:** మండల కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాలలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. మండల వైద్యాధికారి బాపురెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు చర్మవ్యాధులతో బాధపడుతున్నట్లు పరీక్షల్లో గుర్తించినట్లు వైద్యాధికారి తెలిపారు. ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులు ఒకే ప్రాంగణంలో ఉండటం, తడి బట్టలు ధరించడం, ఒకే గదుల్లో ఎక్కువ మంది కలిసి ఉండటం వల్ల చర్మవ్యాధులు వ్యాపించే అవకాశం ఉందన్నారు.చర్మవ్యాధులతో బాధపడుతున్న విద్యార్థులకు అవసరమైన మందులు, మాత్రలు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, తడి బట్టలు ధరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గోపీచంద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# యువ టూరిజం క్లబ్ పోటీల్లో దాచారం పాఠశాలకు ప్రథమ స్థానం




**బెజ్జంకి, సెప్టెంబర్ 19 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో ఎంఈఓ మహతి లక్ష్మి అధ్యక్షతన మండల స్థాయి యువ టూరిజం క్లబ్ (YTC) పోటీలు నిర్వహించారు. ఉపన్యాసం, వ్యాసరచన, డ్రాయింగ్, డ్యాన్స్, స్కిట్ తదితర పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీల్లో దాచారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రథమ స్థానం, తోటపల్లి రెండో స్థానం, రేగులపల్లి మూడో స్థానంలో నిలిచిన విజేతలను ఎంఈఓ మహతి లక్ష్మి అభినందించారు. విద్యార్థులను పోటీలకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులను కృతజ్ఞతలు తెలిపారు.

# లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం

- లారీ అసోసియేషన్ స్థాపించిన విఘ్నేశ్వర స్వామి మండపం ఆవరణలో మడికొండ రవీందర్ రావు ఆధ్వర్యంలో మహా అన్నదానం
- భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు భారీగా తరలివచ్చిన భక్తులు
- లారీ ఓనర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం





**జమ్మికుంట సెప్టెంబర్ 19 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో జమ్మికుంట లారీ ఓనర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శ్రీ విఘ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. లారీ ఓనర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు లారీ యజమానులు డ్రైవర్లు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారుఉదయం నుంచే ఆలయ ప్రాంగణం లో భక్తి వాతావరణంనెలకొందిస్వామివారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్నిప్రారంభించారుభక్తులుస్వామివారినిదర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం నిర్వాహకులు భక్తులకు ప్రజలకుఅన్నప్రసాదాన్ని వడ్డించారు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారుఈ మహాఅన్నదానకార్యక్రమానికిలారీఅసోసియేషన్ అధ్యక్షులు పొన్నగంటి మల్లయ్య, హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కంచి వేణు, కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్, జమ్మికుంట మున్సిపల్ చైర్‌పర్సన్ ములుగు ప్రశాంత్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి రాజమౌళి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ముక్క జితేందర్ మాజీ కౌన్సిలర్ జుగురు సదానందం తదితరులు పాల్గొన్నారుఅలాగే హుజురాబాద్ చింతలపల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రతినిధులు సభ్యులు ప్రత్యేకంగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారులారీ రంగానికి చెందిన యజమానులు డ్రైవర్లు కార్మికులు ఒకే వేదికపై పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారుఈ సందర్భంగా లారీ ఓనర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మారేపల్లి రామస్వామి ఉపాధ్యక్షులు వజ్జపెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మారేపల్లి దేవేందర్, అన్నదాన నిర్వాహకులు మడికొండ రవీందర్ రావు కార్యవర్గ సభ్యులు కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారులారీ ఓనర్స్ డ్రైవర్లు, సంఘం సభ్యులు ఉత్సాహంగా పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందించారులారీ ఓనర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారునవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మహా అన్నదానం నిర్వహించడం ద్వారా భక్తులకు సేవ చేసే అవకాశం లభించిందని పేర్కొన్నారుఅన్నదానం గొప్ప సేవా కార్యక్రమమని భక్తులకు అన్నప్రసాదం అందించడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారుమహా అన్నదాన కార్యక్రమానికి పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు మహిళలు యువత వృద్ధులు లారీ యజమానులుడ్రైవర్లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారుకార్యక్రమం ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో కొనసాగింది నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమం విజయవంతం కావడంతో లారీ ఓనర్స్ సంక్షేమ సంఘం సభ్యులు నిర్వాహకులు హర్షంవ్యక్తంచేశారుకార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు లారీ యజమానులు డ్రైవర్లు సంఘం ప్రతినిధులు భక్తులు పట్టణ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్లేపల్లిలో నూతన గౌడ సంఘం కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షుడిగా బుర్ర లింగం గౌడ్



**బెజ్జంకి, సెప్టెంబర్ 19 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని కళ్లేపల్లి గ్రామంలో గౌడ సంఘం శనివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.సంఘం అధ్యక్షుడిగా బుర్ర లింగం గౌడ్, ఉపాధ్యక్షుడిగా కోరుకొప్పుల వెంకటేశం, కార్యదర్శిగా బుర్ర తిరుపతి, కోశాధికారిగా గైనీ కానుకయ్య ఎన్నికయ్యారు.డైరెక్టర్లుగా గొట్టిపర్తి సత్తయ్య, కోరుకొప్పుల నర్సయ్య, వడ్లకొండ భూమయ్య, ఉత్తుకం నాగయ్య, కొండా శ్రీను ఎంపికయ్యారు. నూతన కార్యవర్గం ఎంపికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు.గౌడ సంఘం అభివృద్ధికి ఐక్యంగా కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

# మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడి కుటుంబానికి పరామర్శ

- పాల్గొన్న విద్యాసాగర్ రావు, దావ వసంత





**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి సెప్టెంబర్ 19 (ప్రజావాణి):**ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సింహాచలం జగన్ ఇటీవల అకాల మరణం చెందగా, వారి కుటుంబాన్ని శనివారం ఆ పార్టీ నాయకులు పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ లు గుల్లకోటలోని జగన్ నివాసానికి చేరుకుని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జగన్ ఆత్మహత్యకు పాల్పడటం తీవ్ర దిగ్భ్రాంతికి, విచారానికి గురిచేసిందన్నారు. బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసానిస్తూ, కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, సీనియర్ నాయకులు కల్వాల గంగాధర్ రావు, మాజీ మండల కో–ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్, తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ పార్టీ నాయకులు పడిదం నారాయణ, చుంచు మల్లేశం, పడిదం వెంకటేష్, రామగిరి మల్లేష్, దుర్గం కృష్ణ, అరెల్లి బాబా రాజు, భూసారపు రమేష్, పొన్నం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక వేడుకల్లో ముస్లిం దంపతులు

**ప్రజావాణి,నంగునూరు, సెప్టెంబర్ 19:**వినాయక వేడుకల్లో మతసామరస్యం వెల్లివిరిసింది. సిద్ధిపేట నంగునూరు మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గఫూర్--షబానా దంపతులు ఆదర్శంగా నిలిచారు. గఫూర్ బాల్యం నుంచే వినాయక వేడుకల్లో పాల్గొంటున్నారు. ప్రతి సంవత్సరం వేడుకల్లో ఆయన పాల్గొంటున్నారు. ఈ ఏడాది తన భార్య షబానాతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శనివారం ఉదయం, సాయంత్రం జరిగిన పూజలకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో కలిసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.గఫూర్--షబానా దంపతులు స్వయంగా ప్రసాదాన్ని తయారు చేశారు. ఇంట్లో పులిహోర, సిరా తయారు చేశారు.వాటిని వినాయక భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. దంపతుల సేవను భక్తులు అభినందించారు. మతాలకు అతీతంగా పండుగల్లో పాల్గొనడం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రేమ, సోదరభావం, పరస్పర గౌరవమే సమాజానికి బలమని దంపతులు చాటి చెప్పారు. వినాయక వేడుకల వేదికగా మత సామరస్య సందేశాన్ని అందించారు.గఫూర్--షబానా దంపతుల సేవలు పలువురికి ఆదర్శంగా నిలిచాయి. పండుగలు కేవలం మతపరమైన వేడుకలు మాత్రమే కావని రాంపూర్ గ్రామానికి చెందిన షబానా – గఫూర్ దంపతులు చాటి చెప్పారు. పండుగలు మనుషులను కలిపే వేదికలని నిరూపించారు. మతాలు వేరైనా మనసులు ఒక్కటే అనే సందేశాన్ని అందించారు. ప్రేమ, సోదరభావం, పరస్పర గౌరవమే సమాజానికి నిజమైన బలమని చాటారు. షబానా -- గఫూర్ దంపతుల మత సామరస్య స్ఫూర్తి అందరికీ ఆదర్శంగా నిలిచింది. "మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే" అనే సందేశాన్ని రాంపూర్ వినాయక వేడుకలు చాటి చెప్పాయి.



# భూభారతి రీ-సర్వేలో ప్రజల భాగస్వామ్యం కీలకం: కలెక్టర్ సత్య శారద



**నల్లబెల్లి, సెప్టెంబరు 19 ప్రజావాణి :** మండల పరిధిలోని అర్శనపల్లి గ్రామంలో భూభారతి రీ-సర్వేపై శనివారం నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా రీ-సర్వే ప్రక్రియ, భూ వివరాల నమోదు, సర్వే సమయంలో భూయజమానులు వహించాల్సిన జాగ్రత్తలు, దీని ద్వారా చేకూరే ప్రయోజనాలపై గ్రామస్థులకు సమగ్రంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.రీ-సర్వే ప్రక్రియలో గ్రామస్థులందరూ భాగస్వాములై పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, ఏవైనా తేడాలు లేదా అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాసులు, నల్లబెల్లి తహసీల్దార్ కృష్ణతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**చిలుకూరు సెప్టెంబర్ 19 (ప్రజావాణి):** పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. నో బ్యాగ్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన డాక్టర్ సజ్జనకుమారి, కైలాస వెంకటేశ్వర్లు, అమీదా, క్రాఫ్ట్ టీచర్ ఎం. ఝాన్సీరాణిలను ప్రధానోపాధ్యాయులు రాజారాం సత్కరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సృజనాత్మకత, నైపుణ్యాలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులకు చేతివృత్తుల పరిచయం, జానపద నృత్యాలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. స్కిల్ డెవలప్‌మెంట్, వ్యక్తిగత పరిశుభ్రత, స్వయం పరిపాలన తదితర అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోదండరామయ్య, ఆదినారాయణ, రవికుమార్, రామారావు, శాంసన్, రామకృష్ణ, అప్పారావు, రేణుక, కృష్ణ, సీఆర్‌పీ కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**చిలుకూరు సెప్టెంబర్ 19 (ప్రజావాణి):** ఆచార్యుల గూడెంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదానం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఐక్యత, భక్తిభావం పెంపొందుతుందని తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో ఘన అన్నదాన కార్యక్రమం

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 19 (ప్రజావాణి):** శ్రీ వినాయక చవితి మహోత్సవాలను పురస్కరించుకుని కూకట్‌పల్లి శ్రీ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 20 ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు జరిగే ఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించాలని వారు కోరారు.వినాయక చవితి సందర్భంగా భక్తి, సేవా భావంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.




# ఆధునిక జీవనంలో మూలాలను మరవొద్దు

- ప్రకృతితో అనుబంధం ఆరోగ్యకర జీవనశైలికి ప్రాధాన్యం ఇవ్వాలి
- సామాజికవేత్త ఎల్క శశిధర్ రెడ్డి



**జమ్మికుంట సెప్టెంబర్ 19 (ప్రజావాణి)** ఆధునిక జీవనశైలిలో వచ్చిన మార్పులు సమాజంపై ప్రభావం చూపుతున్నాయని సాంకేతికతను వినియోగించుకుంటూనే ప్రకృతి ఆరోగ్యం కుటుంబ ఆత్మీయతలకు ప్రాధాన్యం ఇవ్వాలని సామాజికవేత్త ఎల్క శశిధర్ రెడ్డి సూచించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆధునిక సౌకర్యాలు పెరుగుతున్న కొద్దీ సహజమైన ఆరోగ్యం మానసిక ప్రశాంతతకు దూరమవుతున్న పరిస్థితి కనిపిస్తోందన్నారు సాంకేతికతను సమాజహితం నిత్యజీవిత అవసరాలకు సాధనంగా ఉపయోగించుకోవాలే తప్ప, మన మూలాలను, ప్రకృతితో ఉన్న అనుబంధాన్ని విస్మరించరాదని పేర్కొన్నారుప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను తమ జీవన విధానంలో భాగం చేసుకోవాలని ఇంటి పరిసరాల్లో మొక్కలు పెంచుతూ పచ్చదనాన్ని కాపాడాలని సూచించారు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స పొందడం కంటే ముందస్తు జాగ్రత్తలు సమతుల్య పోషకాహారం నిత్య వ్యాయామం ఒత్తిడి లేని జీవనశైలి ఎంతో అవసరమని తెలిపారుఅలాగే స్మార్ట్‌ఫోన్లు టీవీలకు అధిక సమయం కేటాయించడం వల్ల కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయతలు తగ్గుతున్నాయని అన్నారు. డిజిటల్ పరికరాల వినియోగాన్ని పరిమితం చేసి కుటుంబ సభ్యులతో పిల్లలతో కొంత సమయం మనసు విప్పి మాట్లాడాలని సూచించారు.గతాన్ని తలచుకుంటూ నిట్టూర్చడం వల్ల ప్రయోజనం లేదని, గతంలోని ఆరోగ్యకరమైన సంప్రదాయాలు, సహజ అలవాట్లను ఆధునిక ఆలోచనలతో సమన్వయం చేసుకుని జీవించడమే నేటి సమాజానికి అవసరమైన నిజమైన చైతన్యమని శశిధర్ రెడ్డి పిలుపునిచ్చారు

# రాష్ట్ర ప్రభుత్వం రజక జాతిని గుర్తించాలి...

- కొమురవెల్లి మండల కమిటీ ఏర్పాటు
- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య...

**రాయపోల్ 19 సెప్టెంబర్ (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లాలో నిర్వహించబోయే 4వ మహాసభ ఏర్పాటు లో భాగంగా కొమురవెల్లి మండల కమిటీ జిల్లా అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, యూత్ అధ్యక్షుడు చింతకింది కరుణాకర్, అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక, ఉప అధ్యక్షుడు సాంబరాజు కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ చిన్నరంగారి, జిల్లా నాయకులు డీటీ రాజు, హాజరయ్యారు.. నూతన కమిటీ మండల అధ్యక్షుడిగా పొట్లచెరువు యాదయ్య, గౌరవ అధ్యక్షులు పొట్లచెరువు శివయ్య,



యూత్ అధ్యక్షులు పి.బాబు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా పొట్లచెరువు రమేష్, మండల ప్రధాన కార్యదర్శిగా బి. పరశు రాములు, కోశాధికారి వైనాల యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సంపత్ నియమించడం జరిగిందని తెలిపారు.

జిల్లా అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య మాట్లాడుతూ... సిద్దిపేటలో జరిగే 4వ మహాసభను ప్రతి ఒక్క రజక కులస్తులు చైతన్యంతో చాటి చెప్పాలని, సిద్దిపేట జిల్లా పేరు ప్రఖ్యాత కలిగిన జిల్లాగా రాష్ట్రంలో గుర్తించబడిందని పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జిల్లా అధ్యక్షుడు పిలుపునిచ్చారు..

ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ లో ఎందుకు కేటాయించట్లేదో చెప్పాలని అన్నారు.. జిల్లాలో రజకులు ఇంతమంది ఉన్నారా అని రాష్ట్ర ప్రభుత్వాలకు సాటి చెప్పాలని అన్నారు..

రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక మాట్లాడుతూ....

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కేటగిరిలో ఎందుకు చేర్చడం లేదో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి సభ్యత్వాలు 40వేల పై చిలుకు కలిగి ఉన్నదని తెలిపారు...

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆనమాన్ల మనోహర్, మండల అధ్యక్షులు జంగపల్లి రాజమల్లు(చిన్నకోడూరు) బిక్షపతి(రాయపోల్) మేడ్చల్ జిల్లా చాగంటి వెంకటేష్, యాదగిరి, మరియు మండల రజక సంఘాల నాయకులు పాల్గొన్నారు..

# ప్రజల మనిషి శంకర్ నాయక్... కార్యకర్త కుటుంబానికి కొండంత అండ!

**కేసముద్రం సెప్టెంబర్ 19,ప్రజావాణి.** నాయకుడంటే కేవలం ఓట్లు, ఎన్నికల అప్పుడే కనిపించేవాడు కాదు... కష్టాల్లో ఉన్నప్పుడు కంటి తుడుపుగా మారి, గుండె నిబ్బరాన్ని ఇచ్చేవాడే నిజమైన ప్రజా నాయకుడు అని మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బానోత్ శంకర్ నాయక్ గారు మరోసారి నిరూపించారు. ఈరోజు మధ్యాహ్నం 12:30 గంటలకు కేసముద్రం స్టేషన్‌లో గొట్టం దామోదర్ హఠాన్మరణం చెందారనే వార్త వినగానే శంకర్ నాయక్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. రాజకీయాలకు అతీతంగా, తన నియోజకవర్గ పరిధిలోని ఒక కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయిందని తెలియగానే, ఆయన తన బిజీ షెడ్యూల్‌ను పక్కన పెట్టి తక్షణమే కేసముద్రం చేరుకున్నారు. దామోదర్ భౌతికకాయాన్ని (చిత్రపటాన్ని) సందర్శించిన శంకర్ నాయక్, పుష్పాంజలి ఘటించి అత్యంత భావోద్వేగంతో ఘన నివాళులర్పించారు.

కేవలం అంజలి ఘటించడమే కాకుండా, పుట్టెడు దుఃఖంలో ఉన్న దామోదర్ కుటుంబ సభ్యుల దగ్గరకు వెళ్ళి, వారి చేతులు పట్టుకుని ఓదార్చిన తీరు అక్కడ ఉన్న ప్రతి ఒక్కరినీ కదిలించింది. నేనున్నాను.. మా పార్టీ మీకు అండగా ఉంటుంది అంటూ ఆయన ఇచ్చిన భరోసా ఆ కుటుంబానికి కొండంత ధైర్యాన్ని ఇచ్చింది. పరామర్శ కార్యక్రమంలో శంకర్ నాయక్ వెంట పార్టీ శ్రేణులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ లతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు సుజాత హరినాయక్, ఆగే రాము, ఫైరాల శరత్, పురం రాజమణి రమేష్, దూడపాక కృష్ణ పాల్గొన్నారు. అలాగే నాయకులు బానోత్ వెంకన్న, గణేష్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ గొట్టం లక్ష్మణ్, గొట్టం సుభాష్, మరియు గూడూరు మండల నాయకులు నరసింహ నాయక్ తదితరులు దామోదర్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులర్పించారు.





# కాగితాల్లో 50... క్షేత్రస్థాయిలో శూన్యం: 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాల్సిందే!

- వెంకటాపురం ఏరియా ఆసుపత్రికి పట్టిన గ్రహణం...
- ప్రజాప్రతినిధుల హామీలపై ఏజెన్సీ ప్రజల నిరసన బానాగ్ని!

**వెంకటాపురం (నూగూరు), సెప్టెంబర్ 19 (ప్రజావాణి):** గతంలో ప్రభుత్వం అధికారికంగా మంజూరు చేసిన 50 పడకల ఆసుపత్రి హామీ ఏమైంది? నిధుల కేటాయింపులు, ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమై ఏళ్లు గడుస్తున్నా క్షేత్రస్థాయిలో ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడంపై వెంకటాపురం మండల ప్రజలు, గిరిజన సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాయి. మంజూరైన 50 పడకల నిర్మాణ పనులను తక్షణమే చేపడుతూనే, ఏజెన్సీ పరిధిలోని పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా మరో 50 పడకలు అదనంగా మంజూరు చేసి, మొత్తం 100 పడకల పూర్తిస్థాయి ఏరియా ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అరిగోస పడుతున్న ఏజెన్సీ గ్రామాలు -- 120 కి.మీ. సుదూర ప్రయాణం!

వెంకటాపురం, వాజేడు మండలాల పరిధిలోని వందలాది ఏజెన్సీ




గ్రామాలకు ఈ ఆసుపత్రే ఏకైక ఆధారం. అయితే ఇక్కడ సరైన మౌలిక వసతులు,(ఐసియు) అత్యవసర విభాగాలు లేకపోవడంతో చిన్నపాటి ప్రమాదాలు లేదా తీవ్ర అనారోగ్యం సంభవించినా 120 కిలోమీటర్ల దూరంలో ఉన్న హనుమకొండ లేదా భద్రాచలం ఆసుపత్రులకు పరుగులు తీయాల్సి వస్తోంది. సుదూర ప్రాంతాలకు తరలించే లోపే ఎంతోమంది రోగులు మార్గమధ్యంలోనే ప్రాణాలు వదులుతుండటం నిత్యకృత్యమైంది.

ప్రజాసంఘాలు, స్థానికుల ప్రధాన డిమాండ్లు: 100 పడకల ఆసుపత్రిగా జీవో విడుదల: గతంలో మంజూరైన 50 పడకలకు తోడు కొత్తగా మరో 50 పడకలను కలుపుతూ మొత్తం 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి తక్షణమే జీవో విడుదల చేయాలి.

నిధుల తక్షణ విడుదల ఓ నిర్మాణం: ప్రతిపాదనల దశలోనే ఆగిపోయిన భవన నిర్మాణ నిధులను వెంటనే విడుదల చేసి పనులు ప్రారంభించాలి.

స్పెషలిస్ట్ వైద్యుల నియామకం: గైనకాలజిస్ట్, పీడియాట్రీషియన్ (పిల్లల వైద్యుడు), జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్ నిపుణులతో పాటు 24 గంటల ట్రౌమా కేర్, బ్లడ్ బ్యాంక్ మరియు ఉచిత ల్యాబ్ సేవలు అందుబాటులోకి తేవాలి.

కలెక్టర్ స్పందించాలి -- లేకుంటే భారీ ఆందోళనలు!

ప్రాంతీయ ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ములుగు జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు రాష్ట్ర ఆరోగ్య శాఖ తక్షణమే స్పందించి 100 పడకల ఆసుపత్రి మంజూరుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. లేని పక్షంలో ఏజెన్సీ పరిధిలోని గ్రామాలను ఏకం చేసి, కలెక్టరేట్ ముట్టడికి వెనుకాడబోమని హెచ్చరిస్తున్నారు.

# ఉపాధ్యాయుల డిప్యూటేషన్ విరమించుకోవాలి

- 273 మంది విద్యార్థులున్న పాఠశాలలో సర్దుబాటు ఎలా..?
- డీఈవో కార్యాలయంలో గ్రామస్తులు, తల్లిదండ్రుల వినతి
- బిజెపి మండల అధ్యక్షులు మంకిడి స్వామి

**రాయపోల్ సెప్టెంబర్ 19 (ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేగంపేట నుంచి ఉపాధ్యాయులను సర్దుబాటు పేరుతో డిప్యూటేషన్‌పై ఇతర పాఠశాలలకు పంపించే నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని బేగంపేటతో పాటు పరిసర గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం డీఈవో కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మంకిడి స్వామి మాట్లాడుతూ బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం 273 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఇప్పటికే సరిపడా ఉపాధ్యాయులు లేరని తెలిపారు. ఉన్న ఉపాధ్యాయులే అదనపు బాధ్యతలు చేపట్టి రెండు సబ్జెక్టులు బోధించాల్సిన పరిస్థితి ఉందన్నారు. గతంలో పాఠశాల నుంచి ఒక ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్‌పై పంపించారని, ప్రస్తుతం మరో ఇద్దరు ఉపాధ్యాయులను సర్దుబాటు పేరుతో డిప్యూటేషన్‌పై పంపేందుకు డీఈవో కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలిసిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. బేగంపేట పాఠశాలకు రాయపోల్ మండలంలోని బేగంపేట, ఎల్కల్, దొడ్లపల్లి గ్రామాలతో పాటు దౌల్తాబాద్ మండలం మాచిన్‌పల్లి, శేరిల్ల, అప్పాయిపల్లి, మెదక్ జిల్లా తూప్రాన్ మండలం మల్కాపూర్,



కోనాయిపల్లి గ్రామాల నుంచి విద్యార్థులు ప్రతిరోజూ వచ్చి చదువుకుంటున్నారని తెలిపారు. మారుమూల ప్రాంతం కావడంతో పరిసర గ్రామాల్లో తగిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు లేకపోవడంతో బేగంపేట పాఠశాలపైనే విద్యార్థులు ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులే చదువుకుంటారని, అలాంటి పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను మరింత పెంచడం వల్ల విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం పడుతుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేయకుండా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో పోస్టులు భర్తీ చేసే వరకు తాత్కాలికంగా విద్యా వాలంటీర్లను నియమించి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా విద్యాబోధన కొనసాగించాలని కోరారు. అంతేకాని ఉన్న కొద్దిమంది ఉపాధ్యాయులను కూడా ఇతర పాఠశాలలకు డిప్యూటేషన్‌పై పంపితే విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. బేగంపేట పాఠశాలకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని, ప్రజాప్రతినిధుల సహకారంతో మౌలిక వసతులు కల్పిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. ఇలాంటి సమయంలో ఉపాధ్యాయుల కొరత ఏర్పడితే పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల విద్యా ప్రమాణాలపై కూడా ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపాధ్యాయుల సర్దుబాటు డిప్యూటేషన్‌ను విరమించుకోవాలని, లేకపోతే విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులతో కలిసి డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కృష్ణ, గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో భూకబ్జాల లెక్కలు బయటపెడతాం

- బీఆర్ఎస్ నేతలు ఆక్రమించిన భూములను పేదలకు పంచుతాం: ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి





**రంగారెడ్డి ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్19 (ప్రజావాణి )**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన భూకబ్జాల వివరాలను ఏ విధంగా వెలుగులోకి తీసుకువచ్చారో, అదే విధంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భూకబ్జాల వివరాలను కూడా బయటపెడతామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు.ఇబ్రహీంపట్నంలో భూకబ్జాలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఎమ్మెల్యే సమాధానమిస్తూ.. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కబ్జాకు గురైనట్లు ఆరోపణలు ఉన్న భూములను ఇప్పటికే గుర్తించామని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు, వారి అనుచరులు గత పదేళ్లలో ఆక్రమించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మిగతా భూముల వివరాలను కూడా వెలుగులోకి తీసుకువస్తామని తెలిపారు.పేద ప్రజలకు న్యాయం జరిగేలా, ఆక్రమణలకు గురైన భూములపై పూర్తి వివరాలు సేకరించి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు గత పదేళ్లలో కబ్జా చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రతి గుంట భూమి వివరాలను బయటకు తీస్తామని స్పష్టం చేశారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు

ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి ప్రభుత్వం నుంచి వస్తున్న నిధులు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి కొందరు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. బట్టకాల్చి మీద వేసినట్లుగా తనపై ఆరోపణలు. ప్రజల కోసం ఓపికగా పనిచేస్తున్నామని తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికి తాము తీసుకువచ్చిన నిధులు, గతంలో జరిగిన అభివృద్ధిపై అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు.

# 7"ప్రజా యుద్ధ భేరి కళాజాతరను జయప్రదం చేద్దాం"

- "కామ్రేడ్ విమలక్క పాటల ప్రస్థానానికి 50 ఏండ్లు"
- అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుడుం స్వామి.



**రాయపోల్, సెప్టెంబర్ 19(ప్రజావాణి)**ప్రజా యుద్ధభేరి పాటల పెద్దక్క కామ్రేడ్ విమలక్క పాటల ప్రస్థానం మొదలై 50 ఏళ్ళు నిండిన సందర్భంగా ఈనెల 26 .27 .28 తేదీలలో హైదరాబాదులోని ఆర్టీసీ కళ్యాణమండపం నందు ప్రజా కళా జాతరను జయప్రదం చేద్దామని రాయపోలు గ్రామంలో యువత కరపత్రం రిలీజ్ చేశారు ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుడుం స్వామి రాయపోలు గ్రామ యువకులు గూని నందు మాసనపల్లి ఎమోజి గూని కుమార్ తిప్పారం యాదగిరి దయ్యాల కరుణాకర్ కూచిగారి నరేష్ మాసనపల్లి బాలయ్య జోగు శ్రీకాంత్ మాసన్పల్లి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

- మాజీ కార్పొరేటర్ రసాల వెంకటేష్ యాదవ్
- ఇందిరా నగర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద పంపిణీ పాల్గొన్న నాయకులు





**మేడిపల్లి సెప్టెంబర్ 19( మన ప్రజావాణి)**ప్రథమ పూజ్యుడైన శ్రీ గణేశుడి ఆశీస్సులతో విఘ్నాలు తొలగి సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ప్రజల జీవితములో వెలుగులు నిండాలని మాజీ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్ ఆకాంక్షించారు.శనివారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ఇందిరా నగర్ కాలనీ లో ఇందిరా యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాజీ కార్పొరేటర్లు రాసాల వెంకటేష్ యాదవ్,జె పద్మ రాములు,మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్, నాయకులు జె రాములు,బద్దుల సత్యనారాయణ యాదవ్ పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోడుప్పల్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు.వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎ రాములు,బాలరాజు, ఆంజనేయులు,ఇందిరా యూత్ క్లబ్ సభ్యులు పి అనిల్ చారి,రాజు, సాయిని విష్ణు,రాజేష్ చారి,శ్రీను,అరుణ్ రెడ్డి, మాధవరెడ్డి,నందు రెడ్డి,మంగ సతీష్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్ వెరిఫికేషన్ కు సహకరించండి - మధ్యవర్తులకు డబ్బులు ఇచ్చి మోసపోకండి





**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి** చండూరు మున్సిపాలిటీ పరిధిలో చేయూత పింఛన్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియ ప్రస్తుతం నిర్వహిస్తున్నారు. వెరిఫికేషన్ అధికారులు లబ్ధిదారుల ఇంటి వద్దకు వచ్చి క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ చేస్తున్నారు. ఈ వెరిఫికేషన్ ప్రక్రియ (25.09.2026) శుక్రవారం వరకు నిర్వహించడం జరుగుతుంది. కావున పింఛన్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు తమ ఇంటి వద్ద అందుబాటులో ఉండి, వెరిఫికేషన్‌కు అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మల్లేశం సూచించారు. ముఖ్యంగా ప్రజలు మధ్యవర్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. వెరిఫికేషన్ చేయిస్తామని, పింఛన్ మంజూరు చేయిస్తామని లేదా దరఖాస్తు త్వరగా పూర్తిచేస్తామని చెప్పే వ్యక్తులకు ఎలాంటి డబ్బులు ఇవ్వవద్దు. డబ్బులు ఇచ్చి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. పింఛన్‌కు సంబంధించిన ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే నేరుగా చండూరు మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# కందిరీగ --- ప్రకృతి మేస్త్రీ



**రాయపోల్ సెప్టెంబర్ 19(ప్రజావాణి)**మేస్త్రీ లేదు... కూలీలు లేరు,కొలతలు లేవు... పనిముట్లు లేవు...అయినా మట్టితో అద్భుతమైనగూడు కట్టే చిన్న జీవి... కందిరీగ చుక్క చుక్కగా మట్టిని తెచ్చి,శ్రమ శ్రమగా గోడను మలిచి,తన పిల్లల కోసం గూడు కట్టి ప్రకృతిలోనే ఓ కళాకారిగా నిలిచింది.చేతిలో సుత్తి లేదు, నోటిలో మాట లేదు, కానీ తన పనిలో మాత్రం అద్భుతమైన నైపుణ్యం ఉంది.! మనిషి గొప్పవాడినని గర్వపడతాడు...కానీ ఈ చిన్న పురుగు చెబుతున్న సందేశం "పరికరాలు ఉండటం గొప్ప కాదు...పట్టుదలతో పని చేయడమే అసలైన గొప్పతనం.!"చిన్నదైన శరీరం...పెద్దదైన సృష్టి...ప్రకృతి పాఠశాలలోకందిరీగే ఒక అద్భుతమైన మేస్త్రీ.! డా. మహమ్మద్ సుల్తాన ఉమర్..సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు ఉసామాజిక ప్రజాసేవకురాలు.

# తంగళ్లపెల్లి లో "ప్రజావాణి"ప్రభంజనం

- ప్రజావాణి కథనానికి అధికారుల స్పందన.
- 169 సర్వే నంబర్‌లో వెంచర్‌పై చర్యలు.. ప్లాట్ల ఖనీలు తొలగింపు
- అధికారుల దృష్టి కి తీసుకువెళ్లిన ప్రజావాణి దిన పత్రిక కు స్థానికుల హర్షం.




ప్రజావాణి

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

అక్రమంగా వెలిసిన వెంచర్....!

- 169 సర్వే నంబర్‌లో అనుమతులు లేకుండానే ప్లాట్ల విక్రయాలు
- అధికారుల పర్యవేక్షణపై స్థానికుల ప్రశ్నలు.
- అక్రమాలపై నోరు మెదుపుతారా... విడిచిపెడుతారా ..?

తంగళ్లపల్లి, ప్రజావాణి సెప్టెంబర్ 18,తంగళ్లపల్లి మండలం పద్మనగర్ గ్రామ శివారులోని 169 సర్వే నంబర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండానే వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్ల విక్రయాలు చేపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

epaper.prajavaani.net | 2026-09-19 | Page: 9

For more details, visit epaper.prajavaani.net

**తంగళ్లపల్లి, సెప్టెంబర్ 19, ప్రజావాణి:**తంగళ్లపల్లి మండలం పద్మనగర్ గ్రామ శివారులోని 169 సర్వే నంబర్‌లో అనుమతులు లేకుండా అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్ల విక్రయాలు చేపడుతున్నారనే ఆరోపణలపై "ప్రజావాణి" ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. "అక్రమంగా వెలిసిన వెంచర్" అనే కథనం వెలువడిన అనంతరం సంబంధిత అధికారులు వెంచర్ వద్దకు వెళ్లి పరిశీలన చేపట్టినట్లు సమాచారం. ఈ క్రమంలో ప్లాట్ల లో వేసిన హద్దు రాళ్లను ట్రాక్టర్ సహాయం తో ఖనిలను గ్రామ సర్పంచ్ పంచాయతీ పాలకవర్గం, అధికారులు తొలగించినట్లు గ్రామ పంచాయతీ కి తరలించారు.వెంచర్‌కు సంబంధించిన అనుమతులు, లే అవుట్ నిబంధనలు తదితర అంశాలపై అధికారులు పరిశీలన చేపడుతున్నారు. వెంచర్‌కు అనుమతులు ఉన్నాయా.. నిబంధనలకు అనుగుణంగా లే అవుట్ ఏర్పాటు చేశారా..? అనే అంశాలపై సమగ్రంగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రజావాణి కథనానికి అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేకుండా వెంచర్ల ఏర్పాటు, ప్లాట్ల విక్రయాలపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# బాలు కన్నుమూత కాంగ్రెస్ కు తీరని లోటు..

- సర్పంచ్ కళావతి శ్రీనివాస్ రెడ్డి



**ప్రజావాణి,ఇనుగుర్తి:**ఇనుగుర్తి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన తేజావత్ బాలు అకాల కన్నుమూత బాధాకరమని ఆ గ్రామ సర్పంచి ముదిరెడ్డి కళావతి శ్రీనివాస్ రెడ్డి విచారం వ్యక్తంచేశారు. బాలు మృతదేహాన్ని సర్పంచి శనివారం సందర్శించి పార్థివ దేహానికి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషిచేసిన బాలు మృతి చెంది మన మధ్య లేకపోవడం పార్టీకి తీరని లోటు అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.బాధితులకు ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలోఉప సర్పంచ్ బద్రి నాయక్,వార్డ్ మెంబర్స్ అశోక్, వీరన్న,సావిత్ర,హారిక,నాయకులు లాలు నాయక్,వెంకన్న నాయక్,కీమా,ఎల్ వెంకన్న, ముత్యాల మల్లయ్య,లచ్చయ్య,రమేష్,వెంకట్ రెడ్డి గ్రామస్తులు ఉన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్య పోరాటమే శరణ్యం

- కరపత్రాలు ఆవిష్కరించిన నాయకులు
- ముఖ్య అతిధులుగా రాష్ట్ర నేతలు హాజరు



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం కలమెత్తి పోరాడే జర్నలిస్టులు, నేడు తమ మనుగడ కోసమే పోరాడాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. ఉదయరాఘవేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ నెల 28వ తేదీ (సోమవారం) ఉదయం 11:00 గంటలకు స్థానిక కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్‌లో అశ్వారావుపేట నియోజకవర్గ ప్రథమ మహాసభను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ సురేష్ యాదవ్ హాజరవుతున్న ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన ప్రచార కరపత్రాలను యూనియన్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.యూనియన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఇనపనూరి ప్రభాకర్ ఆదేశాల మేరకు ఈ సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉదయరాఘవేంద్ర మాట్లాడుతూ, సమాజ రక్షణలో అహర్నిశలు ముందుండే జర్నలిస్టులకు నేడు వృత్తి భద్రత, ఆరోగ్య రక్షణ కరువైందని తెలిపారు. సొంత గూడు లేక ఎంతో మంది పాత్రికేయులు అద్దె ఇళ్లలోనే జీవితాలను వెళ్లదీస్తున్నారని చెప్పారు. వార్తా సేకరణ రంగంలో ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న విలేకరులపై బెదిరింపులు, అక్రమ కేసులు నిత్యకృత్యంగా మారడం అత్యంత విచారకరమన్నారు.

రాజకీయ, వ్యక్తిగత భేదాలను పక్కనపెట్టి, మన హక్కుల సాధనకు వర్కింగ్ జర్నలిస్టులంతా ఏకతాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. మన సమస్యలను మనమే గొంతెత్తి చాటాలని, ఇందుకోసం ఈనెల 28న నిర్వహించే మహాసభలు వేదిక కానున్నాయని చెప్పారు. అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన పాత్రికేయ మిత్రులందరు ఆహ్వానితులేనని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ముఖ్య నాయకులు నూనె హనుమంతరావు, పెనుగొండ సత్యనారాయణ, నార్లపాటి సుబ్బారావు, బి రాము, మద్దు రవి కుమార్, దాది చంటి, ముల్లగిరి రమేష్, ముళ్లగిరి విజయ్, రాయల పోలయ్య, సలార్, గణేష్, కార్యవర్గ సభ్యులు, స్థానిక జర్నలిస్టులు పాల్గొన్నారు.

# విర్నపెల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన విద్యార్థులు

- ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా.





**వీర్నపల్లి, ప్రజావాణి** ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా వీర్నపల్లి మండల కేంద్రంలోని మండల ప్రైమరీ స్కూల్ విద్యార్థులు వీర్నపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా వీర్నపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై వి. లక్ష్మణ్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే విధులు, పోలీసుల బాధ్యతలు, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర గురించి వివరించారు.అదేవిధంగా పోలీసు అధికారులు, సిబ్బంది ఎలా విధులు నిర్వహిస్తారు, ఫిర్యాదులు ఎలా స్వీకరిస్తారు, కేసుల నమోదు, దర్యాప్తు, ప్రజలకు సహాయం అందించడం, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు ఎలా స్పందిస్తారు వంటి అంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు.పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలు, రికార్డుల నిర్వహణ, పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ఉపయోగించే పరికరాలను విద్యార్థులకు పరిచయం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై వి. లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని తెలిపారు.ఈ పోలీస్ స్టేషన్ సందర్శన ద్వారా విద్యార్థులకు పోలీసుల విధులు, బాధ్యతలపై అవగాహన కలిగింది. పోలీసు విధుల గురించి తెలుసుకోవడం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని విద్యార్థులు తెలిపారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు అవసరం: ఎస్సై వివేక్



**నంగునూరు, సెప్టెంబర్ 19 :** నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని రాజగోపాల్‌పేట ఎస్సై టీ. వివేక్ అన్నారు. నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఏర్పాటు చేసిన 10 అధునాతన సీసీ కెమెరాలను శనివారం గ్రామ సర్పంచ్ చారగొండ మానస ప్రభాకర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై వివేక్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రధాన కూడళ్లు, రహదారులు, వ్యాపార సముదాయాలు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను అరికట్టడంతో పాటు నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు సీసీ కెమెరాల దృశ్యాలు దర్యాప్తులో కీలక ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు.ప్రతి దుకాణదారు, వ్యాపార సంస్థల నిర్వాహకులు తమ దుకాణాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామ భద్రత కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. కోనాయిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన 10 అధునాతన సీసీ కెమెరాలకు రూ.1.50 లక్షల విలువైన పరికరాలను వ్యాపారవేత్త బెజగామ రవీందర్ ప్రసాద్ అందించారు. గ్రామంలో భద్రతను పెంచేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పోలీసులు పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ వారు కబ్జా చేసిన ప్రతీ గుంటనూ పేదలకు పంచుతామ్



● ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి:

**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సెప్టెంబర్ 19 (ప్రజావాణి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏ విధంగా కేసీఆర్ కుటుంబం చేసిన భూకబ్జా లెక్కలు బయటపెట్టారో అదే మాదిరిగా ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ నేతలు చేసిన భూ దోపిడిని బయటికి తీస్తామని ఇబ్రహీంపట్నం శాసనభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నంలో భూకబ్జాల విషయంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన ఎమ్మెల్యే ఇప్పటికే చాలా చోట్ల కబ్జాకు గురైన భూములను గుర్తించినట్లు చెప్పారు. అసలైన వారు వారి అనుచరులు ఆక్రమించిన మిగతా భూముల వివరాలు బయట పెడతామని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు పదేళ్లలో ఆక్రమించిన ప్రతీ గుంటనూ పేద ప్రజలకు పంచనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. నియోజకవర్గానికి వస్తున్న నిధులు జరుగుతున్న అభివృద్ధిని చూసి కొందరు ఓర్వలేక పోతున్నారని మల్‌రెడ్డి మండిపడ్డారు బట్టకాల్చి మీదేసే తీరుగా ప్రవరిస్తున్న ప్రజల కోసం ఓపికతో ఉంటున్నట్లు చెప్పారు. రెండున్నరేళ్లలో తమ అభివృద్ధి పదేళ్లలో బీఆర్ఎస్ నేతలు చేస్తున్న అభివృద్ధిపై అంబేద్కర్ చౌరస్తాలో తమ పార్టీ నేతలతో చర్చకు రావాలని సూచించారు. ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవటమే అంతిమ లక్ష్యం అని ఆయన తెలిపారుద

## సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం



**రంగారెడ్డి జిల్లా మంచాల సెప్టెంబర్ 19 (ప్రజావాణి):** సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని, పేదలు ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.మంచాల మండలం చీదేడు గ్రామానికి చెందిన ఐతరాజు ముత్యాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఈ విషయాన్ని డీసీసీ అధికార ప్రతినిధి బైరిక రమాకాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేయించారు.దరఖాస్తును పరిశీలించిన ప్రభుత్వం ఐతరాజు ముత్యాలకు రూ.38 వేల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. మంజూరైన చెక్కును శనివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తన నివాసంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి లబ్ధిదారుడికి అందజేశారు.ఈ సందర్భంగా కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నిరుపేదలకు సీఎం సహాయనిధి ఎంతో అండగా నిలుస్తుందని అన్నారు. అర్హులైన పేదలు సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత్‌లోతు శ్రీనివాస్ నాయక్, మార సురేష్, చేతళ్ల సతీష్, ఓరుగంటి లింగంగౌడ్, ముత్యాల ఐలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్ మండల కేంద్రంలోని భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు.






**రాయపోల్, సెప్టెంబర్ 19(ప్రజావాణి)**రాయపోల్ కేంద్రంలో యువ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు 6వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు..యువ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..యూత్ సభ్యులందరూ కలిసి ఇరుముడి మూవీ ఎల్ఈడి స్క్రీన్ పై పెట్టారు భక్తులు చిన్నారులు పెద్దలు అధిక సంఖ్యలో హాజరయ్యారు... సభ్యులు భక్తి గీతాలు,భజన కార్యక్రమాలు నిర్వహించారు..

## పిడుగు కాటుకు రైతు ఎద్దు బలి

- పిడుగుపాటుతో ఎద్దు మృత్యువాత
- రైతుకు రూ.50 వేల ఆర్థిక నష్టం
- వ్యవసాయ ఆధారం కోల్పోయిన రైతు
- ప్రభుత్వ పరిహారం కోసం వేడుకోలు



**కొమురంభీమ్/సిర్పూర్ (టి), సెప్టెంబర్ 19, (ప్రజావాణి)**సిర్పూర్(టి): మండలంలోని పారిగాం గ్రామ సమీపంలో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. పిడుగుపాటుకు రైతు చన్నాపురే దిలీప్ (దేవాజీ)కు చెందిన వ్యవసాయ ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. వ్యవసాయ పనుల్లో కీలకంగా ఉపయోగించే ఎద్దు మృతితో రైతు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. మృతిచెందిన ఎద్దు విలువ సుమారు రూ.50 వేల వరకు ఉంటుందని దిలీప్ తెలిపారు. ఎద్దు మృతితో ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లిందని పేర్కొంటూ, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఘటనను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందించాలని కోరారు. ఘటన స్థలంలో పశువైద్యులు రాజేశ్వర్, సర్పంచ్ చన్నాపురే లావణ్య, కుర్మాజీతో పాటు గ్రామస్తులు ఉన్నారు.

## అనారోగ్య బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి





**సెప్టెంబర్ 19 (ప్రజావాణి):** మానూర్ మండల పరిధిలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన పలువురిని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి పరామర్శించారు.గట్టులింగంపల్లి గ్రామానికి చెందిన అప్పారావు అనారోగ్యంతో నారాయణఖేడ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న భూపాల్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అలాగే ఎల్గోయి గ్రామానికి చెందిన దావూద్, బేల్లాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ రాజశేఖర్ రెడ్డి, పులుకుర్తి గ్రామానికి చెందిన విట్టల్ రెడ్డి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకుని వారి నివాసాలకు వెళ్లారు.ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మాజీ జడ్పీటీసీ నాగేందర్, సర్పంచ్ తుకారాం, మాజీ సర్పంచులు నాగప్ప, విట్టల్ రెడ్డి, ఖదీర్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ కో–ఆప్షన్ సభ్యులు సలీం, ఉప సర్పంచ్ అయ్యుబ్, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ ముజీబ్ మియా, నజీర్ మియా, దత్తు రెడ్డి, నర్సింహా రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్రీకాంత్, ఇస్మాయిల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చౌడేపల్లిలో విషాదం.. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

- రెండు స్కూటర్లు ఢీకొని దుర్ఘటన.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు





**మన ప్రజావాణి చౌడేపల్లి:** మండలంలో శనివారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. రెండు స్కూటర్లు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన చౌడేపల్లి--పలమనేరు ప్రధాన రహదారిలోని చిట్టిరెడ్డిపల్లి వద్ద చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. ఇరువైపుల నుంచి వస్తున్న రెండు స్కూటర్లు చిట్టిరెడ్డిపల్లి సమీపంలో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో చౌడేపల్లి పట్టణంలోని కుమ్మరవీధికి చెందిన మహేష్ (26), చౌడేపల్లి మండలం గోసులకురపల్లికి చెందిన సంతోష్ (22) అక్కడికక్కడే మృతి చెందారు. మరో స్కూటర్‌పై ఉన్న చౌడేపల్లి ఇండియన్ బ్యాంక్ మేనేజర్ నరేంద్ర, గోసులకురపల్లికి చెందిన చంద్రశేఖర్ తీవ్రంగా గాయపడ్డారు.

సమాచారం అందుకున్న వెంటనే పుంగనూరు రూరల్ సీఐ సాయి ప్రసాద్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, మృతదేహాలను పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిని తొలుత మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, నరేంద్రకు కుడి కన్ను, తలకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించినట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**ఆరు నెలల క్రితమే మహేష్ వివాహం**

ప్రమాదంలో మృతి చెందిన మహేష్ చౌడేపల్లిలోని ఇండియన్ బ్యాంకులో స్కావెంజర్‌గా పనిచేస్తున్నాడు. అందరితో కలివిడిగా ఉండే మహేష్ మృతితో స్థానికంగా విషాదఛాయలు అలుముకున్నాయి. మహేష్‌కు ఆరు నెలల క్రితమే వివాహం కాగా, ప్రస్తుతం అతని భార్య నాలుగు నెలల గర్భవతి అని కుటుంబ సభ్యులు తెలిపారు.

**కుటుంబానికి పెద్దదిక్కుగా సంతోష్**

మరో మృతుడు సంతోష్ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతని ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఇరు కుటుంబాల్లోనూ సంపాదించే వ్యక్తులు మృతి చెందడంతో వారి కుటుంబాలకు తీరని లోటు ఏర్పడింది. ఈ ఘటనతో చౌడేపల్లిలో విషాద వాతావరణం నెలకొంది.

## ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- అనుమతులు లేని విద్యాస సంస్థలను వెంటనే మూసివేయాలి
- నిబంధనలు ఉల్లంఘించే సంస్థల గుర్తింపు రద్దు చేయాలి
- స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి
- ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్ డిమాండ్ చేశారు.







**ప్రజావాణి హనుమకొండ జిల్లా నవీన్ బ్యూరోహనుమకొండ, సెప్టెంబర్ 19:**హనుమకొండ నగరంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను గుర్తించి వెంటనే మూసివేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం హనుమకొండ నగరంలోని రాంనగర్‌లో ఉన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన దామెర కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను గుర్తించి, వాటి గుర్తింపును రద్దు చేయాలని కోరారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని ఆయన ఆరోపించారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ, సరైన మౌలిక వసతులు కల్పించని విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి**

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని దామెర కిరణ్ కోరారు. బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు.

**విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న యాజమాన్యాలపై చర్యలు**

విద్యాభ్యాసం పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన విద్యా సర్టిఫికెట్లను యాజమాన్యాలు నిలిపివేయడం వల్ల ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల విషయంలో విద్యార్థులు నష్టపోతున్నారని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సర్టిఫికెట్లను వెంటనే అందజేయాలని కోరారు.

విద్యార్థుల నుంచి అక్రమంగా లేదా అధిక ఫీజులు వసూలు చేయడం, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించడం, సర్టిఫికెట్లను నిలిపివేయడం వంటి చర్యలకు పాల్పడుతున్న విద్యాసంస్థలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థుల హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని, విద్యను వ్యాపారంగా మార్చే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన నియంత్రణ తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్, జిల్లా కమిటీ సభ్యులు చెన్నూరి సాయికుమార్, ఎం.డి. ఇస్మాయిల్, బొచ్చు ఈశ్వర్, పవన్ కుమార్, సాల్మన్ రాజ్, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులు వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌లను ఘనంగా సన్మానించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేనికుసుమ

**కోదాడ, సెప్టెంబర్ 19/ ప్రజావాణి :** కోదాడ పట్టణంలో శనివారం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా జాబ్ మేళా ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర మంత్రులను స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు ఘనంగా సన్మానించారు.ఈ ఉపాధి మేళా ప్రాంగణానికి విచ్చేసిన రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మరియు రాష్ట్ర ఎస్సీ సంక్షేమ, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మున్సిపల్ చైర్‌పర్సన్ కుసుమ మున్సిపాలిటీ తరఫున ఘన స్వాగతం పలికారు. అనంతరం జాబ్ మేళా ప్రధాన వేదికపై మంత్రులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలను బహూకరించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు అండగా నిలుస్తూ కోదాడలో ఇంతటి భారీ




మెగా జాబ్ మేళా విజయవంతం కావడానికి మరియు వేలాది మందికి ఉపాధి దొరకడానికి సహకరించిన మంత్రి వర్యులందరికీ




ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎంఆర్ భారంపై మిల్లర్ల గళం

- .షార్ట్‌ఫాల్ 15--20 శాతానికి పరిమితం చేయాలి...
- 2025--26 బాయిల్డ్ ధాన్యం సమస్యలు పరిష్కరించాలి

రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, మిల్లింగ్ ప్రక్రియను సులభతరం చేయాలని కోరుతూ తెలంగాణ రైస్ మిల్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీర్కూర్ తహసీల్దార్ సవాయి సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ సమక్షంలో బాన్సువాడ డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తమ డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

**మిల్లర్ల ప్రధాన డిమాండ్లు..**

సీఎంఆర్ షార్ట్‌ఫాల్‌ను 15 నుంచి 20 శాతానికి పరిమితం చేయాలి.

2025--26 బాయిల్డ్ ధాన్యం మిల్లింగ్‌లో ఎదురవుతున్న సమస్యలకు పరిష్కారం చూపాలి.

ధాన్యం మిల్లింగ్, సీఎంఆర్ బియ్యం అప్పగింతపై స్పష్టమైన విధానం ప్రకటించాలి.

మిల్లింగ్ ప్రక్రియలో మిల్లర్లకు ఎదురవుతున్న ఇబ్బందులను ప్రభుత్వం పరిశీలించాలి.

సీఎంఆర్ బియ్యం అప్పగింతలో ఆచరణ సాధ్యమైన విధానాలను అమలు చేయాలి.



సీఎంఆర్ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యల కారణంగా మిల్లర్లు ఇబ్బందులు పడుతున్నారని సంఘం ప్రతినిధులు తెలిపారు. క్షేత్రస్థాయిలో మిల్లింగ్ ప్రక్రియను పరిశీలించి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నిబంధనలు అమలు చేయాలని కోరారు. మిల్లర్ల సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకుని, ధాన్యం సేకరణ నుంచి సీఎంఆర్ బియ్యం అప్పగింత వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.రైస్ మిల్లింగ్ రంగంపై ఆధారపడిన మిల్లర్లు, కార్మికులు, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంఘం ప్రతినిధులు కోరారు. ప్రభుత్వం తమ డిమాండ్లను సానుకూలంగా పరిశీలిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో. సర్పంచ్ అరిగే ధర్మతేజతో పాటు తెలంగాణ రైస్ మిల్లింగ్ అసోసియేషన్, బాన్సువాడ డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కోదాడలో ఘనంగా మెగా జాబ్ మేళా:

● ప్రారంభించిన మంత్రి ఉత్తమ్, స్పీకర్ ప్రసాద్ కుమార్, చైర్మన్ సుఖేందర్ రెడ్డి.

**కోదాడ, సెప్టెంబర్ 19/ ప్రజావాణి** స్థానిక సీసీ రెడ్డి కాన్వెంట్ ఆవరణలో శనివారం నిర్వహించిన భారీ మెగా జాబ్ మేళా అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ఈ ఉపాధి నియామక కార్యక్రమాన్ని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు. కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పలువురు కీలక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ మేళాకు గౌరవ అతిథులుగా ఎమ్మెల్యేలు అనిల్ కుమార్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తదితరులు హాజరై నిరుద్యోగ యువతను ఉద్దేశించి మాట్లాడారు.





గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఇలాంటి వేదికలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని కొనియాడారు. ఈ సందర్భంగా వివిధ ప్రముఖ కంపెనీల ఇంటర్వ్యూలలో ప్రతిభ కనబరిచి, ఉద్యోగాలకు ఎంపికైన పలువురు అభ్యర్థులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు ఇతర ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఆఫర్ లెటర్లను (ఉద్యోగ నియామక పత్రాలను) అందజేశారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ఏర్పాటు చేసిన ఈ మెగా జాబ్ మేళాకు ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి వేలాది సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారు. అభ్యర్థుల తాకిడితో జాబ్ మేళా ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

# దేవాలయ నిర్మాణ సంకల్పంతో సర్కార్ దవాఖానా పనులు

● ప్రభుత్వాస్పత్రిని మోడల్‌గా తీర్చిదిద్దుతాం..
● ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి:

**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సెప్టెంబర్ 19 (ప్రజావాణి న్యూస్):** నియోజకవర్గంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఏ సంకల్పంతో అయితే నిర్మిస్తున్నానో అదే సంకల్పంతో ప్రభుత్వా స్పత్రి నిర్మాణం చేపడుతున్నట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. శనివారం ఇబ్రహీంపట్నంలో పర్యటించిన ఆయన ప్రభుత్వాస్పత్రి నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులతో అయన మాట్లాడుతూ వీలైనంత త్వరగా పనులు పూర్తయ్యేలా దిశానిర్దేశం చేశారు. తాత్కాలిక ఆస్పత్రిలో సేవలు మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై వైద్యులతో చర్చించారు. పేదలకు పైసా ఖర్చులేకుండా కార్పొరేట్ ఆస్పత్రి తరహాలో వైద్యసేవలందించే దిశగా ఇబ్రహీంపట్నం సర్కార్ దవాఖాను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఇందులో



భాగంగానే పనుల పురోగతిని ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతూ పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. వీలైనంత త్వరగా పనులు పూర్తిచేస్తామన్న మల్‌రెడ్డి ఆస్పత్రికి కావాల్సిన సౌకర్యాల ను వైద్యులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇబ్రహీంపట్నం పెద్దచెరువు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దటంపై దృష్టిసారించినట్లు ఎమ్మెల్యే మల్‌రెడ్డి చెప్పారు. బోటింగ్, రెస్టారెంట్‌లాంటి వాటి ఏర్పాటుతో టూరిజం స్పాట్‌గా మార్చేందుకు చర్యలు చేపడుతున్న ట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని ప్రతీ గల్లీతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల రోడ్ల బాగుకు దృష్టి సారించినట్లు మల్‌రెడ్డి చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానని నిర్మాణంలో ఉన్న రోడ్లన్నీ త్వరలోనే పూర్తవుతా యని తెలిపారు. అనంతరం జె ఆర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీనివాస కల్యాణ మహోత్సవానికి హాజరై వేదపండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. తదుపరి అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన గణేష్ మండపం దగ్గర వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెఆర్ ఫ్రెండ్స్ ను అభినందించిన ఆయన ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సంస్కృతి సంప్రదాయాలను మన భావి తరాలకు అందించేందుకు దోహదపడుతాయని తెలిపారు.

# పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరం

● సర్పంచ్ సపావట్ కవిత దేవునాయక్



**నల్లబెల్లి, సెప్టెంబర్ 19 ప్రజావాణి :** విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి, పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమన్వయం ఎంతో అవసరమని గ్రామ సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ పేర్కొన్నారు. మండలంలోని మూడు చెక్కలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో శనివారం నిర్వహించిన తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా రాజేందర్ అధ్యక్షతన వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ విద్యార్థులందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉచిత యూనిఫాంలు, షూస్, టై, బెల్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంక్షించారు. పాఠశాల నిర్వహణకు, విద్యాభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇస్లావత్ స్వరూప నెహ్రూ, వార్డు మెంబర్ బానోతు ప్రేమ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డిజిటల్ భూ ‘ రీ ‘సర్వేను వేగవంతం చేయాలి

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్



**బూర్గంపాడు ( ప్రజావాణి) న్యూస్ సెప్టెంబర్,20,** .భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొనసాగుతున్న భూ ‘ రీ ‘సర్వే ను వేగవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. అందులో భాగంగా బూర్గంపాడు మండలంలోని అంజనాపురం గ్రామంలో జరుగుతున్న డిజిటల్ భూ , రీ’ సర్వే పనులను శనివారం అయన పరిశీలించరు. ఈసందర్భంగా సర్వేలో ఎదురవుతున్న సమస్యలను రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియకూ ప్రజలు సహకరించలని, నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పనులను పూర్తి చెయ్యాలని సూచించారు. అనంతరం సర్వేలో ఎదురవుతున్న సమస్యలు, రైతులు మరియు భూ యజమానులు నుండి వస్తున్న సందేహాలను అడిగి తెలుసుకున్నరు. జిల్లాలో 118 సర్వే నెంబర్ల పరిధిలో 1863 ఎకరాలకు గాను 1698 ఎకరాల భూమి సర్వే పూర్తయినట్లు అధికారులు కలెక్టర్ కు తెలియజేశారు. మిగిలిన భూముల సర్వేను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ నేరు గా సర్వే సజావుగా పూర్తి అవ్వడానికి ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. ఈ పరిశీలనలో బూర్గంపాడు తహసిల్దార్ ప్రసాద్ , పినపాక పట్టి నగర్ సర్పంచ్ బానోత్ పద్మ , ఉప సర్పంచ్ తోటమల్ల వెంకటరమణ సర్వే సిబ్బంది స్థానిక భూ యజమానులు పాల్గొన్నారు

# వేళపాటూ లేదు... నియంత్రణా లేదు: ఏజెన్సీలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు!

■ పాఠశాలల దారిలోనే బెల్ట్ షాపుల రాజ్యం!
■ తెల్లవారుజాము నుంచే మద్యం సరఫరా.. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ!
■ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు, మహిళలు.

**వెంకటాపురం (నూగూరు), సెప్టెంబర్ 19 (ప్రజావాణి):** వెంకటాపురం, వాజేడు మండలాల పరిధిలో మద్యం వ్యాపారుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. ప్రభుత్వ నిబంధనలను, ఎక్సైజ్ శాఖ వేళలను తుంగలో తొక్కుతూ వైన్ షాపుల నిర్వాహకులు, బెల్ట్ షాపుల నిర్వాహకులు విచ్చలవిడిగా దందా సాగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు, విద్యాసంస్థలకు వెళ్లే ప్రధాన రహదారుల పక్కనే బెల్ట్ షాపులు వెలియడంతో విద్యార్థులు, మహిళలు, కాలినడకన వెళ్లే బాటసారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తెల్లవారుజాము నుంచే రవాణా -- రాత్రి వేళల్లో నిబంధనలకు తిలోదకాలు:

ఎక్సైజ్ నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే వైన్ షాపుల విక్రయాలకు అనుమతి ఉంది. అయితే ఏజెన్సీ పరిధిలోని కొన్ని షాపుల నిర్వాహకులు అర్ధరాత్రి దాటినా వెనుక తలుపుల గుండా అధిక ధరలకు మద్యం విక్రయాలు సాగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాకుండా ఉదయాన్నే 6 గంటలకే ద్విచక్ర వాహనాలు, ఆటోల్లో గ్రామాల్లోని




బెల్ట్ షాపులకు మద్యం సీసాలను యథేచ్ఛగా సరఫరా చేస్తున్నారు.

పాఠశాలల దారిలోనే బెల్ట్ షాపుల రచ్చ!

విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే దారుల్లోనే బెల్ట్ షాపులను ఏర్పాటు చేసి మద్యం విక్రయాలు సాగిస్తుండటంతో ఉదయమే తాగుబోతుల రచ్చ మొదలవుతోంది. విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ప్రార్థనా మందిరాలకు 100 మీటర్ల పరిధిలో మద్యం అమ్మకాలు నిషేధమని చట్టాలు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదు. మద్యం మహమ్మారి వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, గ్రామాల్లో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని గిరిజన మహిళలు, గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల పర్యవేక్షణా లోపంపై అనుమానాలు:



కళ్లముందే ఇన్ని అక్రమాలు జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు కనీసం తనిఖీలు చేపట్టకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఫిర్యాదులు చేసినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, మామూళ్ల మత్తులోనే చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.

తక్షణమే బెల్ట్ షాపులను రద్దు చేయాలి:

తెలంగాణ ఎక్సైజ్ చట్టాల ప్రకారం విచ్చలవిడిగా సాగుతున్న బెల్ట్ షాపులపై తక్షణమే దాడులు నిర్వహించి సీజ్ చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వైన్ షాపుల లైసెన్స్‌లను రద్దు చేయాలని ప్రజాసంఘాలు, మహిళా మండళ్లు డిమాండ్ చేస్తున్నాయి. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించకపోతే ఎక్సైజ్ స్టేషన్ ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# మల్కాపూర్ 4వ వార్డులో ఘనంగా గణనాథుని శోభాయాత్ర

● భజనలు, భక్తి గీతాలతో కన్నులపండువగా గణేశ్ నిమజ్జనం







**మల్కాపూర్, సెప్టెంబర్ 19 (ప్రజావాణి):** మల్కాపూర్ గ్రామంలోని 4వ వార్డులో గణనాథుని నిమజ్జన శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వార్డు మెంబర్ శ్వేత అనంతయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఊరేగింపులో వార్డు ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు భజనలు, భక్తి గీతాలు, జై గణేశ్ నినాదాలతో ఉత్సాహంగా శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు, యువత, చిన్నారులు సైతం భక్తిశ్రద్ధలతో పాల్గొని గణనాథునికి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్ శ్వేత అనంతయ్య మాట్లాడుతూ.. గణనాథుని ఆశీస్సులతో 4వ వార్డు ప్రజలతో పాటు గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని గణనాథుని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం భక్తుల జయజయధ్వానాల మధ్య గణనాథుని విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు, భక్తులు సమన్వయంతో నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు.

# మహిళలు, బాలికలపై దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం

■ అత్యాచారాలు, దాడులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలి
■ నిందితులకు కఠిన శిక్షలు విధించేలా చట్టాలను పటిష్ఠం చేయాలి
■ కేవీపీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్

**ప్రజావాణి హనుమకొండ జిల్లా నవీన్ బ్యూరో హనుమకొండ, సెప్టెంబర్ 19:** దేశవ్యాప్తంగా మహిళలు, మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ ఆరోపించారు. మహిళలు, బాలికలకు పూర్తి రక్షణ కల్పించడంతో పాటు నేరాలకు పాల్పడుతున్న నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

అత్యాచారాలకు అడ్డుకట్ట వేయాలి

శనివారం హనుమకొండ రాంనగర్‌లోని సుందరయ్య భవన్‌లో కేవీపీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంద సంపత్ మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల్లో మహిళలు, మైనర్ బాలికలపై అత్యాచారాలు, దాడులు నిరంతరం కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కులం,




మతం, ప్రాంతం, ప్రేమ పేరుతో మహిళలపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నా నిందితులను కఠినంగా శిక్షించడంలో ప్రభుత్వాలు, పోలీసు వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

చట్టాలు పటిష్ఠం చేసి నిందితులకు కఠిన శిక్షలు

ఇటీవల ఢిల్లీలో మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కోరారు. నిర్భయ, దిశ వంటి చట్టాలు ఉన్నప్పటికీ మహిళలపై నేరాలు కొనసాగుతుండటం ఆందోళనకరమన్నారు. నేరాలను ముందుగానే గుర్తించేలా నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయడంతో పాటు నిందితులను త్వరితగతిన గుర్తించి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణలోనూ కుల వివక్ష, కుల దురహంకారంతో జరుగుతున్న హత్యలు, దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంద సంపత్ కోరారు. మహిళలు, బాలికలు నిర్భయంగా జీవించే పరిస్థితులు కల్పించేలా ప్రభుత్వాలు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, ఇస్లావత్ రవీందర్, కోడెపాక సదయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనం కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్

**మల్యాల , సెప్టెంబర్ 19 (ప్రజావాణి):** మల్యాల మండలంలో సంచలనం సృష్టించిన ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనాల కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.




ఎస్సై ఎస్. సందీప్ తెలిపిన వివరాల ప్రకారం, మల్యాల లకు చెందిన తపాలా బాబు (42) తండ్రి సాయిలు, వడ్డెర, అనే వ్యక్తి తన ముగ్గురు సహచరులు కోట శ్రీను, పల్లెపు సురేష్, సూర సురేష్ లతో కలిసి రాత్రి వేళల్లో ట్రాన్స్‌ఫార్మర్లను ప్రత్యేక సామగ్రితో పగులగొట్టి అందులోని కాపర్ వైర్లను దొంగిలిస్తున్నాడు. దొంగిలించిన వైర్లను ఆటోలో తరలించి ముద్దలుగా చేసి విక్రయించి వచ్చిన డబ్బును నలుగురు పంచుకుంటున్నారు. ఈ ముఠాలోని ముగ్గురిని ఇప్పటికే ఈ నెల 17వ తేదీన అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించగా, ప్రధాన నిందితుడు తపాలా బాబు పరారీలో ఉన్నాడు. శుక్రవారం ఉదయం నిందితుడు మల్యాల శివారు బైపాస్ దారిలో బైక్ పై వెళ్తున్నాడన్న పక్కా సమాచారంతో ఎస్సై సిబ్బందితో వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. అతని నుండి 15 కిలోల కాపర్ వైర్, ఒక అపాచీ టూ వీలర్ బైక్, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని ఎస్సై తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

● సీఐ డి.వెంకట్‌రెడ్డి



**కంగ్టి, సెప్టెంబర్ 19 (ప్రజావాణి):**కంగ్టి మండల కేంద్రంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా భక్తులు, నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని,సీఐ వెంకట్‌రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిమజ్జన ఊరేగింపులో డీజేలకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఊరేగింపు సమయంలో తల్లిదండ్రులు చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యుత్ తీగలు ఉన్న ప్రాంతాల్లో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. చెరువుల వద్ద విగ్రహాల నిమజ్జనం సమయంలో నీటి లోతు తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి జాగ్రత్తగా నిమజ్జనం చేయాలని సూచించారు.రెవెన్యూ, పోలీసు అధికారులు అందించే సూచనలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా గణేష్ నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించాలని సీఐ వెంకట్‌రెడ్డి కోరారు.

## నియామకాల హామీ ఏమైంది? యువతకు సమాధానం చెప్పాలి

● గత పదేళ్ల పాలనలో నిరుద్యోగ సమస్యపై కేసీఆర్, కేటీఆర్‌ను ప్రశ్నించిన

● ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి సెప్టెంబర్ 19** తెలంగాణ ఉద్యమ సమయంలో నీళ్లు--నిధులు--నియామకాల పేరుతో ప్రజలకు, ముఖ్యంగా పేదలు, నిరుద్యోగులు, యువతకు ఎన్నో హామీలు ఇచ్చిన గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం పదేళ్ల పాటు అధికారంలో ఉన్న కేసీఆర్, కేటీఆర్‌లు రాష్ట్ర యువతకు ఇచ్చిన హామీలపై ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఉద్యోగాలు, నిరుద్యోగ సమస్య, పేదలకు ఇళ్ల కేటాయింపు, భూముల పంపిణీ వంటి అంశాల్లో గత ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజల ముందుకు వచ్చి వివరించాలని ఎంపీ వంశీకృష్ణ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పేద కుటుంబాలు, నిరుద్యోగ యువత సమస్యలను ప్రధానంగా ప్రస్తావించిన అప్పటి నాయకత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా సమస్యల పరిష్కారానికి ఎంతవరకు చర్యలు తీసుకుందో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఎన్నో సంవత్సరాలుగా ఉద్యోగాల కోసం ఎదురుచూశారని వంశీకృష్ణ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో 'నియామకాలు' ప్రధాన నినాదంగా ఉన్నప్పటికీ, గత పదేళ్ల పాలనలో నిరుద్యోగ యువత ఎదుర్కొన్న సమస్యలకు తగిన పరిష్కారం లభించలేదని ఆయన అన్నారు.యువతకు ఉద్యోగ అవకాశాలు, పేదలకు ఇళ్లు, భూములు కల్పిస్తామని ఇచ్చిన హామీల అమలుపై గత ప్రభుత్వాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఎంపీ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన వెనుక ఉన్న ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రస్తుత ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన తెలిపారు.గత ప్రభుత్వ పాలనలో జరిగిన అంశాలపై ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత అప్పటి పాలకులపై ఉందని వంశీకృష్ణ అన్నారు. ముఖ్యంగా ఉద్యోగాలు, నియామకాలు, నిరుద్యోగ సమస్యపై కేసీఆర్, కేటీఆర్‌లు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## తిరుమలగిరి గణనాథుని సేవలో రేగొండ ఎస్సై



**రేగొండ, సెప్టెంబర్ 19 (మన ప్రజావాణి )** తిరుమలగిరి గ్రామంలో కొలువుదీరిన వినాయకుడిని రేగొండ ఎస్సై డి. సుధాకర్ దర్శించుకున్నారు.శుక్రవారం సాయంత్రం గణేష్ మండపానికి విచ్చేసిన ఆయన వినాయకుడికి ప్రత్యేక పూజలు, అర్చన చేయించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని సూచించారు. పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించాలి



● బెజ్జంకి ఎస్సై తోట తిరుపతి

**బెజ్జంకి, సెప్టెంబర్ 19 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని దాచారం గ్రామంలో కుర్మ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని బెజ్జంకి ఎస్ఐ తోట తిరుపతి, పీఏసీఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్, గ్రామ సర్పంచ్ బైరా మానస రాజేందర్ కూడా మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎస్ఐ తోట తిరుపతి, పీఏసీఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్, సర్పంచ్ బైరా మానస రాజేందర్ అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై తోట తిరుపతి మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రజలందరూ సోదరభావంతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కుర్మ సంఘం సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి

● సర్పంచ్ సుభాష్ చంద్రబోస్



**నాగల్‌గిద్ద, సెప్టెంబర్ 19 ( ప్రజావాణి ):** నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నాగల్ గిద్ద మండల పరిధిలోని ముక్టాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బాబుశెట్టి ఆధ్వర్యంలో శనివారం పేరెంట్స్-టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ...ప్రతి విద్యార్థిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి సరైన ప్రోత్సాహం అందించడం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యత అని అన్నారు.చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వాములను చేస్తే వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ,పాఠశాల ఉపాధ్యాయులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేరికర్ రమేష్, సంగమేశ్వర్, లింగమేశ్వర్, ఆశా వర్కర్ రేణుకతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బ్యాగ్‌లెస్ డేలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు

● పోలీసు విధులు, వ్యవసాయంపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన





**పోత్కపల్లి, సెప్టెంబర్ 19:**పోత్కపల్లి ఎంపీపీ ఎస్ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఏబీసీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బ్యాగ్‌లెస్ డే కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహించారు. పుస్తకాలు, తరగతి గదులకే పరిమితం కాకుండా విద్యార్థులకు క్షేత్రస్థాయిలో వివిధ అంశాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ అనుమతితో హెడ్ కానిస్టేబుల్ విద్యార్థులతో మాట్లాడి పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల విధులు, ప్రజల భద్రత కోసం పోలీసులు అందించే సేవలు, చట్టాలపై విద్యార్థులకు పూర్తి సమాచారాన్ని వివరించారు.

విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ పోలీసు శాఖ పనితీరుపై అవగాహన కల్పించారు.

అనంతరం విద్యార్థినీ, విద్యార్థులను రైతు వేదికకు తీసుకెళ్లి వ్యవసాయ రంగంపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ అధికారి మౌనిక విద్యార్థులతో మాట్లాడి వివిధ రకాల పంటలు, పంటల సాగు విధానాలు, విత్తనాల ఎంపిక, పంటల సంరక్షణ, రైతులకు అందుతున్న వ్యవసాయ సేవలు తదితర అంశాలను వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వ్యవసాయానికి సంబంధించిన అనేక ప్రశ్నలను అడగగా, వ్యవసాయ అధికారి మౌనిక ప్రతి ప్రశ్నకు సరళంగా, స్పష్టంగా సమాధానాలు అందించారు. పుస్తకాల్లో చదివే విషయాలను ప్రత్యక్షంగా నిపుణులను కలిసి తెలుసుకోవడం వల్ల విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం మరింత పెరుగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు.బ్యాగ్‌లెస్ డే సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ, వ్యవసాయ రంగం, సామాజిక బాధ్యతలపై ప్రత్యక్ష అవగాహన కలిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎబుషి సతీష్ కుమార్ తెలిపారు. విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని, పరిశీలనా శక్తిని పెంపొందించేందుకు ఇలాంటి క్షేత్రస్థాయి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

## కొప్పునూరు గ్రామంలో 'పెద్దనట్టు' భూముల కబ్జాపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

■ రైతుల సమిష్టి భూమిని లాక్కుంటే ఊరుకోం

■ అక్రమ కేసులు, జీవో 99 రద్దు చేసే వరకు విడిచేది లేదు

■ కొప్పునూరు రైతుల ధర్మపోరాటానికి బీఆర్‌ఎస్ సంపూర్ణ మద్దతు



**చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 19**చిన్నంబావి మండలంకొప్పునూరు గ్రామ ప్రజల సమిష్టి ఆస్తి అయిన 'పెద్దనట్టు' (మొదిరాయిని బర్కా) ను పశుగ్రాస కొరకు అప్పటి పెద్ద మనుషులు కొనుగోలు చేశారు. పెద్దన్నట్టు భూములను ఆక్రమించేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం మండల కేంద్రంలోనీ అభిలాష్ రావు నివాసంలో కొప్పునూరు గ్రామ రైతు కమిటీ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆయనను కలిసి భూ సమస్యలపై ప్రభుత్వం తెచ్చిన జీవో 99 అన్యాయాన్ని వివరించారు.గ్రామంలోని పశువుల మేత కోసం ఆనాడు పెద్దలు చందాలు వేసుకొని కొనుగోలు చేసిన 116 ఎకరాల 10 గుంటల సమిష్టి భూమిని కాపాడుకునేందుకు పోరాడుతున్న రైతులపై అక్రమ కేసులు బనాయించడం, రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్‌కు పాల్పడటంపై రైతులు కేటీఆర్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కుట్రలపై రైతులు హైకోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడాన్ని కేటీఆర్ అభినందించారు. గ్రామ ప్రజల సమిష్టి ఆస్తి రక్షణ కోసం బీఆర్‌ఎస్ సంపూర్ణంగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి, జీవో 99ను రద్దు చేసేవరకు పోరాటాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

?ఈ కార్యక్రమంలో రైతు కమిటీ అధ్యక్షుడు నంది నిరంజన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డేగ శేఖర్ యాదవ్, ఉల్పాల బిచ్చారెడ్డి, మాజీ జెడ్పీటీసీ కేసిరెడ్డి వెంకట్రామమ్మ, చిన్నారెడ్డి, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మాజి సర్పంచు శ్రీధర్ రెడ్డి ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షురాలు లక్ష్మీ కురుమయ్య,చెలపాడు సర్పంచు పెద్ద నరసింహా, తగరం ఉగ్ర నరసింహ, వడ్డమాన్ రామకృష్ణ. అంజి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమిష్టి చర్చ

● పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పోత్కపల్లిలో పీటీఎం సమావేశం







**పోత్కపల్లి, సెప్టెంబర్ 19:**విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ, ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం, పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పోత్కపల్లి పాఠశాలలో సెప్టెంబర్ నెల మూడో శనివారం సందర్భంగా నెలవారీ తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశం (పీటీఎం) నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు సంబంధించిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లల చదువులో పురోగతి, పాఠశాలకు హాజరు, తరగతి గదిలో విద్యార్థుల అభ్యసన స్థాయి, ఉపాధ్యాయుల బోధనా విధానం తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఏయే విషయాల్లో మెరుగ్గా ఉన్నారు, ఇంకా ఏయే అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ అవసరం అనే విషయాలను ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు పాఠశాల స్థాయిలో చేపడుతున్న చర్యలను కూడా వివరించారు.

మధ్యాహ్న భోజనంపై తల్లిదండ్రుల ఆరా

పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతపై కూడా తల్లిదండ్రులు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడంతో పాటు భోజనం తయారీలో పాటిస్తున్న పరిశుభ్రతా ప్రమాణాలు, వంటశాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. తల్లిదండ్రుల ప్రశ్నలకు ఉపాధ్యాయులు, వంట సిబ్బంది సానుకూలంగా స్పందిస్తూ అవసరమైన వివరాలను అందించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా చూడాలని సూచించారు.

పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక చర్చ

పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై కూడా తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలలో ఎక్కువ సమయం గడుపుతున్నందున వారికి పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.పాఠశాల ఆవరణలో చెత్త పేరుకుపోకుండా చూడటం, తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచడం, విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై చర్చించారు.

మొబైల్ ఫోన్ల వినియోగంపై తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల చర్చ

విద్యార్థుల మొబైల్ ఫోన్ల వినియోగంపై సమావేశంలో ప్రత్యేకంగా చర్చ జరిగింది. విద్యార్థులు అవసరానికి మించి మొబైల్ ఫోన్లు ఉపయోగించకుండా తల్లిదండ్రులు ఇంటివద్ద ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఉపాధ్యాయులు సూచించారు. మొబైల్ ఫోన్లను అనవసరంగా వినియోగించడం వల్ల చదువుపై దృష్టి తగ్గే అవకాశం ఉన్నందున విద్యార్థుల వయస్సు, చదువు, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వినియోగాన్ని నియంత్రించాలని చర్చించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పుస్తక పఠనం, సృజనాత్మక కార్యక్రమాల వైపు దృష్టి సారించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి కృషి చేయాలని నిర్ణయించారు. ఇంటివద్ద తల్లిదండ్రులు, పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తే వారి విద్యా ప్రగతి మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.

తల్లిదండ్రుల చేతుల మీదుగా ఏకరూప దుస్తుల పంపిణీ

పీటీఎం సమావేశం అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు తల్లిదండ్రుల చేతుల మీదుగా ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసి పాఠశాల కార్యక్రమంలో భాగస్వాములు కావడం పట్ల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల విద్యలో తల్లిదండ్రుల భాగస్వామ్యం మరింత పెరగడం వల్ల విద్యార్థుల్లో బాధ్యతా భావం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు.

సమిష్టి కృషితోనే విద్యార్థుల సమగ్ర అభివృద్ధి

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో పాఠశాల, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ముగ్గురి పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పేర్కొన్నారు. విద్యార్థుల చదువుతో పాటు వారి ప్రవర్తన, ఆరోగ్యం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, వ్యక్తిత్వ వికాసంపై కూడా సమానంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పాఠశాలతో సంప్రదింపులు కొనసాగిస్తూ తమ పిల్లల అభ్యసన ప్రగతిని తెలుసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎబుషి శ్రీనివాస్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఆది తిరుపతి, తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. పీటీఎం సమావేశం ద్వారా విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు పాఠశాల అభివృద్ధి, పరిశుభ్రత, మధ్యాహ్న భోజనం నాణ్యత, మొబైల్ వినియోగం వంటి అంశాలపై తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల మధ్య సమన్వయం మరింత బలోపేతమైంది.

## మున్సిపల్ కౌన్సిల్ సాధారణసర్వసభ్య సమావేశం

● మున్సిపల్ చైర్‌పర్సన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ అధ్యక్షతన ● మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి





**జమ్మికుంట సెప్టెంబర్ 19 (ప్రజావాణి)**జమ్మికుంట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అధ్యక్షతన నిర్వహించబడిందిసమావేశంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆదేశాల మేరకు సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ అజెండాలోని అంశాలను వినిపించగా సభ్యులు సమగ్రంగా చర్చించి మూడు ప్రతిపాదనలకు ఏకగ్రీవ ఆమోదం తెలిపారు. సద్దుల బతుకమ్మ, చిన్న బతుకమ్మ, పెద్ద బతుకమ్మ వేడుకల నిర్వహణతో పాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో విస్తృత ఏర్పాట్ల కోసం రూ.25 లక్షల పరిపాలనా ఆర్థిక అనుమతులు మంజూరు చేశారు. అలాగే గాంధీ జయంతి వేడుకల నిర్వహణ, పూల అలంకరణ, రంగుల వేత కోసం రూ.10,000, సానిటేషన్ విభాగం అవసరాల నిమిత్తం బ్లీచింగ్ పౌడర్, మలాథియన్ ఆయిల్, గడ్డి మందు కొనుగోలు కోసం రూ.2.85 లక్షల వ్యయానికి కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించిందిసమావేశ ప్రారంభానికి ముందు ఈనెల 10వ తేదీన అకాల మరణం చెందిన మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ కొలుగురి సురేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ కౌన్సిల్ సభ్యులు, అధికారులు ఒక నిమిషం పాటు మౌనం పాటించి సంతాపం తెలిపారుఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ ముంతాజ్ అలీ (జావిద్), మేనేజర్ జి. రాజిరెడ్డి ఏఈ వికాస్ టీపీఎస్ వి. రమేష శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఐ. రమేష్ ఆర్ఐ ఎ. భాస్కర్ కౌన్సిలర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# భూ రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి..

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్
- బూర్గంపాడు మండలంలో భూ రీ సర్వే పనులు
- పినపాక పట్టీ నగర్ రెవెన్యూ పరిధి అంజనాపురం ప్రాంతంలో డిజిటల్ భూ రీ సర్వే పనుల పరిశీలన..




**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (సెప్టెంబర్ 19):** భద్రాద్రి జిల్లాలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అందులో భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలను వినియోగిస్తూ చేపడుతున్న డిజిటల్ భూ రీ సర్వే ప్రక్రియను బూర్గంపాడు మండలంలోని పినపాక పట్టీ నగర్ రెవెన్యూ విలేజ్ అంజనాపురం ప్రాంతంలో డిజిటల్ భూ రీ సర్వే పనుల జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సర్వేలో అనుసరిస్తున్న విధానం, భూముల కొలతలు, వివరాల నమోదు తదితర అంశాలను బూర్గంపాడు తహసీల్దార్ ప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తయిన సర్వే పనుల పురోగతిపై సమీక్షించి, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత లైసెన్సు సర్వేయర్లు యుగేందర్, అనూష లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ క్రమంలో 118 సర్వే నెంబర్ లో 1863 ఎకరాలకు గాను, 1698 ఎకరాలు రీ సర్వే పూర్తయిందని జిల్లా కలెక్టర్ కు సర్వేర్లు తెలియజేశారు. అటవీశాఖకు సంబంధించిన భూములు సుమారు 200 ఎకరాలు ఉండగా, వాటికి అనుమతులు వస్తే సరిహద్దులు సర్వే పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ కు సర్వేయర్లు తెలిపారు.

అనంతరం స్థానిక రైతులు తమ్మినేని వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, కొట్టే వెంకటేశ్వర్లు, భానోత్ రాజు, దాసరి ఆదినారాయణ జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి భూ రీ సర్వేకు సంబంధించి వారి అభిప్రాయాలు, సమస్యలు, సందేహాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే సమయంలో భూ యజమానులు తమ భూములకు సంబంధించిన వివరాలను అధికారులకు అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపడుతున్న రీ సర్వే ద్వారా భూముల వివరాలు మరింత కచ్చితంగా నమోదు కావడంతో పాటు భవిష్యత్‌లో భూ సంబంధిత సమస్యలను తగ్గించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అధికారులు, సర్వే సిబ్బంది, రైతులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ రీ సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేలా సహకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో పినపాక పట్టీ నగర్ సర్పంచ్ బాణోత్ పద్మ, ఉప సర్పంచ్ వెంకటరమణ, అధికారులు, సిబ్బంది, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాగారంలో ఘనంగా మహాన్న ప్రసాద వితరణ..



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మండలంలోని చిన్ననాగారం గ్రామంలోని హనుమాన్ ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుని వద్ద శనివారం మహాన్నప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ ఉడుత గోపాలు–సాలమ్మ దంపతుల పేరున వారి కుమారుడు ఉడుత కొమరుమల్లు యాదవ్– పద్మ దంపతులు, వీరి కుమారుడు కోడలు సంతోష్ మంజుల మహాన్న ప్రసాద వితరణ చేశారు. సుమారు 500 మంది భక్తులు అన్నప్రసాద వితరణను స్వీకరించారు. బైరు సుధాకర్ రాజమణి, మురళి కవిత, చిర్రబోయిన శిరీష కుమార్, మునిగంటి చందన నరేష్, బొబ్బల అరుణ ఎలేందర్,బైరు నాగమణి శ్రీనివాస్,కొయ్యడి శోభ యాకాంతం గౌడ్ దంపతులతో పాటు పోలోజు కలమ్మ,బండారి యాకలక్ష్మి,బింగి విజయ,బైరు హరిప్రసాద్ గౌడ్,బైరు శ్రీరాములు గౌడ్ అన్నప్రసాద తయారీలో సేవలందించగా వీరితోపాటు వార్డ్ మెంబర్ వై.శ్రీనివాస్ యాదవ్,ఆర్టీసీ కండక్టర్ పోలోజు సుధాకరాచారి,బొబ్బల ముత్తయ్య, పంజాల నాగరాజు గౌడ్, దేవరాజు గౌడ్ కవిత దంపతులు బింగి శరత్ గౌడ్,నవనందుల సాంబయ్య తదితరులు సేవలలో పాల్గొన్నారు.

# పేదల ఇండ్లకు పట్టాలు ఇవ్వండి

- మంత్రి పొంగులేటికి సిపిఐ వినతి



**ప్రజావాణి, సెప్టెంబర్19 హన్మకొండ హనుమకొండ :** హనుమకొండ నగరంలోని సర్వే నంబర్ 964,966, దీన్ దయాల్ నగర్,బంధం చెరువు,కోట చెరువు, ఇందిరమ్మ కాలనీల లో గత అనేక సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న సుమారు 1000 మంది నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ సిపిఐ ప్రతినిధి బృందం శనివారం హైదరాబాదులోని మంత్రి పొంగులేటి నివాసంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కలిసి వినతి పత్రం అందజేశారు. సిపిఐ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ నాయకులు కిషోర్,అలకుంట్ల మల్లన్న, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు,జోగుదుర్గ,కనకం కావ్య తదితరులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ,ఇల్లు లేనటువంటి నిరుపేదలకు పట్టాలు ఇచ్చి పక్క గృహాలు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు.

# గిరిజన మ్యూజియంలోని కళాఖండాలు భళా..

- కేజీబీవీ పాఠశాలల (ఏలూరు జిల్లా) ఎస్‌ఓలు హారిక, సుశీల




**భద్రాచలం/మన ప్రజావాణి (సెప్టెంబర్ 19):** గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, పాతకాలపు వస్తువులను గిరిజన మ్యూజియంలో పొందుపరచడంతో విద్యార్థినీలకు పాతతరం గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన పెంచుకొని, ఈ తరం గిరిజన పిల్లలు ఆచరించడానికి మార్గం సులభం అవుతుందని ఏలూరు జిల్లా, కుక్కునూరు మండలం కేజీబీవీ ఎస్‌ఓలు హారిక, సుశీల అన్నారు. శనివారం రోజు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఏలూరు జిల్లాలోని కుక్కునూరు మండలం కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలు, అధ్యాపకులు, సిబ్బంది విహారయాత్రలో భాగంగా ట్రైబల్ మ్యూజియం సందర్శించి, మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్షుణ్ణంగా తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం బాల బాలికలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటి యొక్క చరిత్రను విద్యార్థినిలకు అర్థమయ్యే విధంగా తెలుగులో ముద్రించి ప్రదర్శించడం వలన విద్యార్థిని, విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగతమైందని, మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం విద్యార్థులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందని అన్నారు. పాఠశాలలకు మ్యూజియం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీ ద్వారా అవకాశం కల్పించి, విద్యార్థిని లకు ఆటవీడుపుగా ఇటువంటి సందేశాలు ఉన్న గిరిజన కళాఖండాలు చూపెట్టడం వలన వారిలో మేధాశక్తి పెరిగి గిరిజన సంస్కృతి సాంప్రదాయాల గురించి పూర్తిస్థాయిలో తెలుసు కుంటారని అలాగే పాతతరం గిరిజనులు వాడే పనిముట్లు, ఆదివాసి గిరిజనుల సంస్కృతి భాష, గిరిజనుల వేషధారణ కనుమరుగు కాకుండా కోయ భాషను పిఓ బి.రాహుల్ నేర్చుకొని భాష యొక్క అంతర్యాన్ని గిరిజనులు మరిచిపోకుండా అందరూ ఆచరించే విధంగా ఆయన చేస్తున్న కృషికి మా కళాశాల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయినీలు నాగలక్ష్మి, ఉషారాణి, మంగతాయారు, రమాదేవి కృష్ణవేణి పార్వతి, సిబ్బంది 170 మంది విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు అవసరం: ఎస్సై వివేక్



**నంగునూరు, సెప్టెంబర్ 19 (ప్రజావాణి ):** నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని రాజగోపాల్‌పేట ఎస్సై టీ. వివేక్ అన్నారు. నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఏర్పాటు చేసిన 10 అధునాతన సీసీ కెమెరాలను శనివారం గ్రామ సర్పంచ్ చారగొండ మానస ప్రభాకర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై వివేక్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రధాన కూడళ్లు, రహదారులు, వ్యాపార సముదాయాలు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను అరికట్టడంతో పాటు నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు సీసీ కెమెరాల దృశ్యాలు దర్యాప్తులో కీలక ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి దుకాణదారు, వ్యాపార సంస్థల నిర్వాహకులు తమ దుకాణాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామ భద్రత కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. కోనాయిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన 10 అధునాతన సీసీ కెమెరాలకు రూ.1.50 లక్షల విలువైన పరికరాలను వ్యాపారవేత్త బెజగామ రవీందర్ ప్రసాద్ అందించారు. గ్రామంలో భద్రతను పెంచేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పోలీసులు పేర్కొన్నారు.

# గురుకుల కిరాణా టెండర్ రద్దు చేయాలి

- నాకోఫ్ సంస్థకు రాష్ట్రస్థాయి టెండర్ కేటాయింపుపై బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కాంట్రాక్టర్ల జేఏసీ అభ్యంతరం




**ప్రజావా ణి హనుమకొండ జిల్లా నవీన్ బ్యూరోహనుమకొండ:** తెలంగాణ గురుకుల విద్యాసంస్థలకు కిరాణా సరుకుల సరఫరా కోసం నాకోఫ్ సంస్థకు రాష్ట్రస్థాయిలో టెండర్ కేటాయించడంపై తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కాంట్రాక్టర్ల జేఏసీ అభ్యంతరం వ్యక్తం చేసింది. టెండర్ ప్రక్రియను పునఃపరిశీలించి, గతంలో మాదిరిగా జిల్లా స్థాయిలో సరుకుల సరఫరా టెండర్లు నిర్వహించాలని జేఏసీ డిమాండ్ చేసింది.

హనుమకొండ జిల్లా కన్వీనర్ బొల్లె మధుకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జేఏసీ చైర్మన్ మంద శ్యామ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుకులాల్లో కిరాణా సరుకుల కొనుగోలు, టెండర్ విధానం, చిన్న సరఫరాదారులకు కలిగే అవకాశాలపై జేఏసీ ప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

కొన్ని సరుకుల ధరలపై జేఏసీ వివరాలు

గతంలో సరఫరా చేసిన ధరలతో పోలిస్తే ప్రస్తుత టెండర్‌లో కొన్ని కిరాణా సరుకులకు ఎక్కువ ధరలు ఉన్నట్లు జేఏసీ ప్రతినిధులు తెలిపారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం కిలో శనగపప్పు రూ.125 నుంచి రూ.148కు, శనగపిండి రూ.70 నుంచి రూ.120కు, గోధుమపిండి రూ.50 నుంచి రూ.66కు, చక్కెర రూ.40 నుంచి రూ.60కు ధరలు ఉన్నట్లు పేర్కొన్నారు.

అదేవిధంగా పల్లీలు కిలో రూ.145 నుంచి రూ.175కు, పెసరపప్పు రూ.125 నుంచి రూ.148కు, రవ్వలు రూ.40 నుంచి రూ.60కు, ఎండుకొబ్బరి రూ.130 నుంచి రూ.230కు, బ్లీచింగ్ పౌడర్ రూ.30 నుంచి రూ.70కు, ఎండుమిర్చి రూ.221 నుంచి రూ.350కు, వంటనూనె రూ.30 నుంచి రూ.60కు ధరలు ఉన్నట్లు జేఏసీ వివరించింది.

ఈ ధరల వ్యత్యాసాలకు సంబంధించి సంబంధిత శాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని జేఏసీ కోరింది. మార్కెట్ ధరలు, నాణ్యత, బ్రాండ్, సరఫరా పరిమాణం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ధరలను పరిశీలించాలని విజ్ఞప్తి చేసింది.

బ్రాండ్లు, ధరల నిర్ణయంపై స్పష్టత కోరిన జేఏసీ

కారం, పసుపు, ధనియాల వంటి కొన్ని వస్తువులకు నిర్దిష్ట ధరలను పేర్కొనకుండా మార్కెట్ ధరతో పోల్చి శాతం తగ్గింపు విధానాన్ని అనుసరిస్తున్నట్లు జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ఈ విధానంలో సరుకుల వాస్తవ కొనుగోలు ధర, నాణ్యత, బ్రాండ్ వివరాలు స్పష్టంగా ఉండేలా నిబంధనలు పాటించాలని కోరారు. గతంలో కొన్ని సరుకులు బ్రాండెడ్ ప్యాకెట్లలో సరఫరా అయ్యేవని, ప్రస్తుతం కొన్ని వస్తువులు పెద్ద పరిమాణంలోని సంచుల్లో సరఫరా చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందని జేఏసీ పేర్కొంది. సరుకుల నాణ్యత, ప్యాకేజింగ్, బ్రాండ్ వివరాలపై సంబంధిత అధికారులు స్పష్టమైన ప్రమాణాలను వెల్లడించాలని కోరింది.

పౌష్టికాహారంపై ప్రభావం ఉండకూడదు

కిరాణా సరుకుల కొనుగోలు ధరలు పెరిగితే గురుకుల విద్యార్థులకు కేటాయించే మొత్తం బడ్జెట్‌పై ప్రభావం పడే అవకాశం ఉందని జేఏసీ అభిప్రాయపడింది. ముఖ్యంగా విద్యార్థులకు అందించాల్సిన గుడ్లు, పండ్లు, చికెన్, మటన్ వంటి పౌష్టికాహార పదార్థాల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరింది.




అయితే ధరల వ్యత్యాసాల వల్ల వాస్తవంగా బడ్జెట్‌పై ఎంత మేర ప్రభావం పడుతుందనే అంశాన్ని సంబంధిత శాఖ అధికారికంగా వెల్లడించాల్సి ఉందని జేఏసీ ప్రతినిధులు పేర్కొన్నారు.

టెండర్ ప్రక్రియను పునఃపరిశీలించాలని డిమాండ్

నాకోఫ్ సంస్థకు కేటాయించిన టెండర్‌కు సంబంధించి అర్హతలు, నిబంధనల అమలు, గతంలో ఆ సంస్థపై తీసుకున్న చర్యలు తదితర అంశాలను ప్రభుత్వం పరిశీలించాలని జేఏసీ కోరింది. సంస్థకు టెండర్ కేటాయింపు నిబంధనలకు అనుగుణంగానే జరిగిందా అనే విషయంపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది.

గతంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన విధానాన్ని కొనసాగిస్తూ చిన్న, మధ్య తరహా సరఫరాదారులకు కూడా అవకాశం కల్పించాలని జేఏసీ కోరింది. టెండర్ ప్రక్రియలో పారదర్శకత, నాణ్యత, ధరల సముచితతకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

ఈ సమావేశంలో తెలంగాణ జేఏసీ న్యాయ సలహాదారు మారపల్లి మనోజ్, భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చందు గౌడ్, పోటీ చేసిన శాసనసభ అభ్యర్థి పుష్ప తలయ్య, పోటీ చేసిన కౌన్సిలర్ ఒంటేరు చక్రి, గోవిందరాజు, మంద సత్యం, స్టాలిన్, మహిపాల్, శ్రీహర్ష, రోహిత్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాలు ఏ రూపంలోనైనా ఉండవచ్చు జాగ్రత్త:

- జనగామ జిల్లా కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి జి.శశి




**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19(ప్రజావాణి):** విద్యార్థులు మాదకద్రవ్యాలు ఏ రూపంలో నైనా ఉండవచ్చునని జాగ్రత్తగా ఉండాలని జనగామ జిల్లా కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి జి.శశి సూచించారు. శనివారం జనగామ జిల్లా కేంద్రం రైల్వేస్టేషన్ సమీపంలోని ప్రభుత్వ జడ్పీ హై స్కూల్లో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల పై పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి జి.శశి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు ఏ రూపంలోనైనా ఉండవచ్చు ఉదాహరణకు చాక్లెట్స్, ఈ చాక్లెట్స్ రూపంలో ఉండవచ్చని, వాటిని అపరిచితుల దగ్గర నుంచి తీసుకో రాదని విద్యార్థులకు సూచించారు. అలాంటి డ్రగ్ చాక్లెట్లను అది మనం వేరే వాళ్ల దగ్గర నుంచి తీసుకున్నా, మన దగ్గర ఉంచుకున్నా, వేరే వాళ్ళకి ఇచ్చిన నేరమే అని తెలిపారు. అలాంటివి ఎవరి దగ్గరైనా ఉన్నవి అని తెలిసిన యెడల దగ్గరలోని ఉపాధ్యాయులకు చెప్పండని అన్నారు. అలాగే బాల్య వివాహాల గురించి మాట్లాడుతూ బాలికలు ముఖ్యంగా మొబైల్ కి దూరంగా ఉండాలని జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ నరసింహారెడ్డి, పిఎల్వి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అసౌకర్యాల నడుమ ఆసియా క్రీడలు ప్రారంభం

### నగోయోలో వసతి ఏర్పాట్లకు తీవ్ర కొరత

### ఐఓఏ రూ.3కోట్లతో అథ్లెట్లకు బస ఏర్పాటు

**నగోయో:** 20వ ఆసియా క్రీడలు జపాన్‌లోని ఐచి-నగోయో వేదికగా శనివారం నుంచి ప్రారంభం కాగా.. వసతి ఏర్పాట్లు, ప్రయాణ, భోజన ఏర్పాట్లపై అథ్లెట్లనుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇక భారత షాట్‌పు టర్ తజిందర్‌పాల్ సింగ్ తూర్‌తో పాటు అథ్లెట్లకు నిర్ణీత సమయానికి అందాల్సిన కిట్ అందకపోవడంతో తజిందర్ స్థానంలో కబడ్డీ క్రీడాకారుడు పవన్ సెహ్రావత్ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొనాల్సి వచ్చింది. ఈ విషయంపై తజిందర్ పాల్ స్పందిస్తూ.. 'నా అఫీషియల్ కిట్ భారత్‌లోనే ఉంది. అది మధ్యాహ్నం 3 గంటల కు నగోయాకు వస్తుందన్నారు. నగోయా విమానాశ్రయానికి వెళ్లి ఆ కిట్ అందుకొని ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొనడం చాలా కష్టం. ఈ నేపథ్యంలో ప్రారంభోత్సవాలకు రాలేనని భారతీయ ఒలింపిక్ సంఘానికి(ఐఓఏ) సమాచారం అందించా.. అలాగే అథ్లెటిక్స్ టీమ్‌లో ఎవరికీ ఇప్పటివరకు కిట్లు అందలేదని' తెలిపాడు.

**వసతి ఏర్పాట్లపైనా తీవ్ర విమర్శలు..**వసతి, భోజన సాధన ఏర్పాట్లపై అథ్లెట్లు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా నగోయోలో ఉన్న అథ్లెట్లు అక్కడి సౌకర్యాలు, ఏర్పాట్లు సరిగా లేకపోవడంతో నిద్రపోవడం కష్టంగా ఉందంటూ పోస్ట్‌లు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆసియా క్రీడల కమిటీ చైర్మన్ తయ్యబ్ ఇక్రమ్ మాట్లాడుతూ.. పెద్ద క్రీడా ఈవెంట్ల నిర్వహణలో పలు సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందని, గత కొన్ని రోజులుగా వసతి, ఇతర సౌకర్యాల విషయంలో అథ్లెట్లు తీవ్ర విమర్శలు చేస్తున్న మాట వాస్తవమేనని, కొన్ని సమస్యలు ఉన్న మాట వాస్తవమేనని, దీనిని రాజకీయం చేయడం సరికాదన్నారు. వాటన్నింటిని సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని, అథ్లెట్ల ప్రాక్టీస్‌కు వసతి గదుల వద్ద సాధన కిట్లను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే 2030,



2034 ఆసియా క్రీడల్లో గేమ్స్ విలేజ్‌లు కూడా ఇలానే ఉంటాయని చెప్పడం, ఖర్చులు తగ్గించుకోవడానికి ఇలా చేశామని ఆయన బహిరంగంగా ప్రకటించడం పలు విమర్శలకు దారితీసింది.

**ఐఓఏ సొంత ఖర్చులతో...**నగోయాలో గదుల కొరత తీవ్రంగా ఉండటంతో భారత ఒలింపిక్ అసోసియేషన్(ఐఓఏ) దాదాపు రూ.3కోట్ల రూపాయల సొంత ఖర్చులతో ఆఘమేఘాలమీద ఏర్పాట్లు చేసింది. ప్రారంభోత్సవ వేడుకల నాటికి భారత పూర్తి బృందం(503మంది అథ్లెట్లు) నగోయాకు చేరుకోనున్న క్రమంలో ఐఓఏ ఈ ఏర్పాట్లు చేసింది. అలాగే అథ్లెట్లు తీసుకొనే ఆహారం(డైట్) విషయంలోనూ కొరత ఉంది. అథ్లెట్లకు నిర్దిష్టమైన క్యాలరీల అవసరం ఉంటుంది కాబట్టి అందులో ఏమైనా సమస్య ఉంటే అది నిర్వాహకులపై చెడు ప్రభావం చూపుతుందని, అవసరమైన మెనూల రకాలపై సంప్రదించిన తర్వాతే క్యాటరింగ్‌కు ఆర్డర్ చేయనున్నట్లు సమాచారం. ఇక 2038 ఆసియా క్రీడలకు ఆతిథ్య హక్కుల రేసులో ముందంజలో ఐఓఏకి ఇది పెద్ద ఎదురుదెబ్బ అని చెప్పవచ్చు. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు పి.టి. ఉష, క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవియా ముఖ్య అతిథులుగా హాజరైన ఆసియా క్రీడల ప్రారంభోత్సవం నాటికి త్రివర్ణ పతకం, అథ్లెట్ల కిట్స్ సరైన సమయానికి అందరకపోవడం పలు విమర్శలకు దారి తీసింది.

**మను బకర్ భావోద్వేగం...** ప్రారంభోత్సవ వేడుకల్లో భారత త్రివర్ణ పతకాన్ని మోసిన ఒలింపిక్ పతక విజేత మను బకర్ భావోద్వేగానికి గురైంది. తనకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన రోజున తన దివంగత కోచ్ జస్పాల్ రాణా లేకపోవడం తనను కలచివేసిందని ఆమె పేర్కొంది. "ఈ రోజు జస్పాల్ సార్‌ను చాలా మిస్ అయ్యాను. నా పక్కన ఆయన లేకపోవడం నిజంగా ఒక భావోద్వేగ భరితమైన రోజుగా అనిపించింది," అని ప్రారంభోత్సవ వేడుకల అనంతరం ఆమె తెలిపింది. మాజీ ఒలింపిక్ ఛాంపియన్ షూటర్, కోచ్ జస్పాల్ రాణా, జూన్ 11న 49 ఏళ్ల వయసులో కన్నుమూశా రు. భాకర్ కెరీర్‌లో ఆయన ఎంతో కీలక పాత్ర పోషించడమే కాకుండా, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో రెండు కాంస్య పతకాలు సాధించేలా మార్గనిర్దేశం చేశారు.



# తెలంగాణ షో జంపింగ్ చాంపియన్‌షిప్ షురూ

హైదరాబాద్: నాసర్ పోలో -- ఈక్వెస్ట్రియన్ అకాడమీ వేదికగా తెలంగాణ షో జంపింగ్ చాంపియన్‌షిప్ శనివారం ఉత్సాహంగా ప్రారంభమైంది. యువ రైడర్లు తమ గుర్రాలతో ప్రదర్శించిన విన్యాసాలు అలరించాయి. 115-120 సెం.మీ షో జంపింగ్ ఓపెన్ కేటగిరీలో ది అశ్వ కలెక్టివ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన మహమ్మద్ హాషమ్ కాని కాంగ్ గుర్రంపై అద్భుత ప్రదర్శన చేసి మొదటి స్థానంలో నిలిచాడు. డెల్లానో డబ్ల్యూ గుర్రంపై స్వారీ చేసిన స్నేథిల్ (కోవై స్టేబుల్స్) రెండో స్థానం సాధించగా, ది అశ్వ కలెక్టివ్ కే చెందిన మహమ్మద్ అమాన్ అలీ మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు.

# స్టేట్ ర్యాంకింగ్ టీటీ విజేత జతిన్



హైదరాబాద్: జేఈఈ, ఈఏమ్‌సెట్ పోటీ పరీక్షల కోసం రెండేళ్ల పాటు క్రీడలకు దూరంగా ఉన్న తెలంగాణ యువ ప్యాడ్లర్ జతిన్ దేవ్ అద్భుత పునరాగమనం చేశాడు. తెలంగాణ స్టేట్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో అండర్-19 బాలుర విభాగంలో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఎల్బీ స్టేడియంలో జరిగిన ఫైనల్లో జతిన్ 4-1 తేడాతో ప్రియాన్‌పై విజయం సాధించాడు. 2024 నేషనల్ స్కూల్ గేమ్స్ చాంపియన్‌గా, వివిధ కేటగిరీల్లో ఆరుసార్లు స్టేట్ చాంపియన్‌గా నిలిచిన జతిన్ దేవ్ ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీలో బీటెక్ (ఏఐఎంఎల్) చదువుతున్నాడు. రీఎంట్రీ ఇచ్చిన తొలి టోర్నీలోనే అండర్-19 టైటిల్ గెలిచి తన సత్తాను చాటుకున్నాడు.



# తెక్‌బాల్ సెమీస్‌లో కంగుతిన్న డిసౌజా..

# ఇక ఆశలన్నీ కాంస్యంపైనే..!

జపాన్ వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల్లో పసిడి పతకంపై ఆశలు రేపిన క్వింసీ డిసౌజా నిరాశపరిచింది. ఆరంభ వేడుకల రోజే తను 'తెక్‌బాల్' సెమీస్‌లో అనూహ్యంగా ఓటమి పాలైంది. మహిళల సింగిల్స్‌లో సుమయా(ఇండోనేషియా) చేతిలో పరాజయం చవిచూసిన డిసౌజా ఆదివారం కాంస్యం కోసం పోరాడనుంది. మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్‌కే చెందిన మొహమ్మద్ అనస్ ఇమ్రాన్ బేగ్‌తో కలిసి మూడో స్థానంలో నిలిచేందుకు తను సిద్ధమవుతోంది.అరంగేట్రం ఆసియా క్రీడల్లో గ్రూప్ దశలోనే అత్యధిక పాయింట్లతో చరిత్ర సృష్టించిన క్వింసీ డిసౌజా తెక్‌బాల్ సెమీఫైనల్ దాటలేకపోయింది. వరస సెట్లలో తేలిపోవడంతో తను ఇక కాంస్యంపైనే ఆశలు పెట్టుకుంది. శనివారం సుమయా (ఇండోనేషియా)తో జరిగిన మ్యాచ్ ఆరంభంలో దూకుడు కనబరిచిన 24 ఏళ్ల డిసౌజా తొలి సెట్‌ను 12-7తో గెలుచుకుంది. కానీ, రెండో సెట్‌లో భారత అథ్లెట్ జోరుకు సుమయ అడ్డుకట్ట వేస్తూ.. 12-9తో విజయం సాధించి స్కోర్ సమం చేసింది. నిర్ణయాత్మక మూడో సెట్‌లో డిసౌజా పుంజుకున్నా సరిపోలేదు. చివరకు 12-7తో భారత అథ్లెట్‌ను ఓడించి ఫైనల్‌కు దూసుకెళ్లింది సుమయా.ఫైనల్ బెర్తు చేజారినా నగోయలో పోడియం మీద నిల్చునేందుకు డిసౌజాకు ఇంకా అవకాశముంది. కాంస్య పతక పోరులో భాగంగా.. మూడో స్థానం కోసం కంబోడియాకు చెందిన క్రీడాకారిణి కొయెంయీాన్ డీని డిసౌజా ఎదుర్కోనుంది. గ్రూప్ దశలో కొయెంయూన్‌ను చిత్తు చేసి నేరుగా సెమీస్ చేరిన భారత అథ్లెట్.. ఈసారి కూడా అదిరే ఆటతో ప్రత్యర్థికి చెక్ పెట్టాలనుకుంటోంది. సెప్టెంబర్ 20 ఆదివారం ఉదయం 10 గంటలకు వీరి మ్యాచ్ జరుగనుంది.

# సెమీస్‌లో క్వీమ్సీ ఓటమి



టెక్‌బాల్‌లో భారత ప్లేయర్ క్వీన్సీ డిసౌజా ఫైనల్ చేరే అవకాశాన్ని చేజార్చుకుంది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో 24 ఏండ్ల క్వీమ్సీ 12-7, 9-12, 7-12తో ఇండోనేషియాకు చెందిన సుమయా చేతిలో ఓటమి పాలైంది. తొలి గేమ్ నెగ్గినా అదే జోరు కొనసాగించలేకపోయింది. దాంతో ఆదివారం జరిగే కాంస్య పోరులో పతక అదృష్టాన్ని పరీక్షించుకోనుంది.

# భారత్, శ్రీలంకకు షాకిస్తూ.. టీ20ల్లో అగ్రస్థానానికి ఇంగ్లండ్..!




అంతర్జాతీయ పురుషుల టీ20ల్లో ఇంగ్లండ్ జోరు కొనసాగుతోంది. స్వదేశంలో భారత్‌ను వైట్‌వాష్ చేసిన ఇంగ్లండ్.. ఇప్పుడు శ్రీలంక(రాతీఅశ్రీఖఅఖు)ను క్లీన్‌స్వీప్ చేసి ఐసీసీ నంబర్ 1 ర్యాంక్ పట్టేసింది. రెండు రోజుల క్రితం రెండో స్థానంలో ఉన్న హ్యారీబ్రూక్ సేన మూడో టీ20లో అద్భుత విజయంతో టీమిండియాను వెనక్కి నెట్టింది. 1,1021 పాయింట్లు, 269 రేటింగ్స్‌తో అగ్రస్థానానికి ఎగబాకింది ఇంగ్లండ్.స్వదేశంలో పంజా విసురుతున్న ఇంగ్లండ్ పురుషుల టీ20 టీమ్ ర్యాంకింగ్స్‌లో దుమ్మురేపింది. ఈమధ్యే సొంతగడ్డపై ఐదు టీ20ల సిరీస్‌లో భారత జట్టును వైట్‌వాష్ చేసిన హ్యారీ బ్రూక్ సేన.. ఈసారి శ్రీలంక పని పట్టింది. మూడు టీ20ల సిరీస్‌లో లంకను చిత్తు చిత్తుగా ఓడించిన ఇంగ్లండ్ నంబర్ 1 ర్యాంకు కైవసం చేసుకుంది.



## సినిమాలకు ఇక కఠిన నిబంధనలు..

### డ్రగ్స్ సీన్లపై తప్పనిసరి హెచ్చరిక!

సినిమాల్లో ఏం చూపించాలనే విషయంలో ఇక మరింత కఠిన నిబంధనలు అమల్లోకి వచ్చాయి. డ్రగ్స్, హింస, లైంగిక హింస, చిన్నారులపై వేధింపుల వంటి సున్నిత అంశాల చిత్రీకరణపై కేంద్రం కొత్త మార్గదర్శకాలు తీసుకొచ్చింది. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ శుక్రవారం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ)కు సంబంధించిన సవరించిన మార్గదర్శకాలను ప్రకటించింది. 1991లో జారీ చేసిన నిబంధనల స్థానంలో ఇవి వచ్చాయి.డ్రగ్స్ తీసుకోవడం లేదా అక్రమంగా తరలించే సన్నివేశాలు ఉంటే ఇక తెరపై తప్పనిసరిగా హెచ్చరిక కనిపించాలి. »»Illicit narcotics destroy health and guarantees imprisonment. Say No To Drugs" అనే సందేశాన్ని ప్రదర్శించాలి. మద్యం, డ్రగ్స్, పొగాకు అలవాట్లను సమర్థించేలా లేదా గొప్పగా చూపించే సన్నివేశాలు సినిమాల్లో ఉండొద్దని నిబంధనలు చెబుతున్నాయి.

హింసను సమర్థించేలా కానీ, గొప్పగా చూపించేలా కానీ సన్నివేశాలు ఉండకూడదు. మహిళలను కించపరిచే సన్నివేశాలు, లైంగిక వేధింపులు, లైంగిక హింసను అవసరానికి మించి చూపించకూడదు. కథకు తప్పనిసరిగా అవసరమైన సందర్భాల్లోనూ ఇలాంటి సన్నివేశాలను సాధ్యమైనంత తక్కువగా ఉంచాలని నిబంధనలు చెబుతున్నాయి.చిన్నారులను హింసకు బాధితులుగా, హింసకు పాల్పడేవారిగా చూపించడాన్ని కూడా నివారించాలని సూచించారు. పిల్లలపై ఎలాంటి వేధింపులనూ చూపించకూడదు. దివ్యాంగులను ఎగతాళి చేసేలా, అవమానించేలా సన్నివేశాలు ఉండకూడదు. జంతువులపై అనవసరమైన హింసను కూడా చూపించొద్దని నిబంధనల్లో స్పష్టం చేశారు.మతాలు, వర్గాలను కించపరిచేలా ఉండే మాటలు, దృశ్యాలపై ఆంక్షలు కొనసాగనున్నాయి. సామాజిక విద్వేషం, మూఢనమ్మకాలు, శాస్త్రవిరుద్ధ భావనలు, దేశ వ్యతిరేక ధోరణులను ప్రోత్సహించే కంటెంట్‌కు కూడా చోటు ఉండదు. కోర్టుల గౌరవాన్ని దెబ్బతీసే సన్నివేశాలపైనా నిబంధనలు ఉన్నాయి.

## ఆ హాలీవుడ్ రీమేక్‌లో ఉచితంగానైనా నటిస్తా : విజయ్ సేతుపతి



విలక్షణ నటనతో దక్షిణ భారతదేశంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి తన రాబోయే చిత్రాలు, హాలీవుడ్ రీమేక్ ఆఫర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల దర్శకుడు నిథిలన్ స్వామినాథన్ తనకు 'మహారాజా 2' కథను వినిపించారని, ఆ కథ వినగానే తనకు ఎంతగానో నచ్చిందని వెల్లడించారు. 'మహారాజా' మొదటి భాగం విడుదల కాకముందు కొందరు అనుమానాలు వ్యక్తం చేసినప్పటికీ, తాను మాత్రం సినిమా విజయంపై గట్టి నమ్మకంతో ఉన్నానని గుర్తుచేసుకున్నారు.

అంతేకాకుండా, 'మహారాజా' సినిమాకు సంబంధించి ఇటీవల హాలీవుడ్ నుంచి ఒక భారీ సర్ ప్రైజ్ వచ్చిందని విజయ్ సేతుపతి తెలిపారు. ఈ సినిమా రీమేక్ హక్కులను హాలీవుడ్ సంస్థ దక్కించుకుందని, అందులో ప్రముఖ హాలీవుడ్ స్టార్ నటుడు మాథ్యూ మెక్‌కొనాహే నటించబోతున్నారని నిర్మాత తనకు ఫోన్ చేసి చెప్పినట్లు వివరించారు. ఈ వార్త విన్నవెంటనే తాను ఎంతో థ్రిల్ అయ్యానని... "ఆ హాలీవుడ్ రీమేక్‌లో నాకు ఒక చిన్న పాత్ర ఇప్పించండి. ఉచితంగా నటిస్తాను" అని నిర్మాతతో సరదాగా అన్నట్లు పంచుకున్నారు. మొదటి నుంచి హాలీవుడ్‌లో నటించాలనే కోరిక ఉందని, తన చిత్రం అక్కడ రీమేక్ కావడం ఎంతో గర్వంగా ఉందని చెప్పారు.



## ఆస్కార్ రేసులో మరాఠీ చిత్రం 'గోంధాల్'..

99వ అకాడమీ అవార్డుల (ఆస్కార్) కోసం భారత్ నుంచి అధికారిక ఎంట్రీగా ఏ చిత్రం వెళ్తుందనే ఉత్కంఠకు తెరపడింది. దేశవ్యాప్తంగా పలు భాషల నుంచి వచ్చిన సినిమాలను పరిశీలించిన ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జ్యూరీ, అనూహ్యంగా మరాఠీ థ్రిల్లర్ చిత్రం 'గోంధాల్'ను ఎంపిక చేసింది. ఈ రేసులో గట్టి పోటీదారుగా నిలిచిన, బాక్సాఫీస్ వద్ద సుమారు రూ.3,000 కోట్లు వసూలు చేసిన రణ్‌వీర్ సింగ్ 'ధురంధర్' ఫ్రాంచైజీకి నిరాశే ఎదురైంది.ఈ ఎంపిక ప్రక్రియలో 14 మంది సభ్యులున్న జ్యూరీలో ఒకరైన వివేక్ వాస్వానీ, 'ఎన్డీటీవీ'తో మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. 'ధురంధర్' సినిమాను ఎందుకు ఎంపిక చేయలేదనే ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. "కొంతమంది సభ్యులకు ఆ సినిమా నచ్చింది. కానీ, అది ఆస్కార్ స్థాయి సినిమా అని మేము భావించలేదు. మేము ఆశించిన విధంగా అందులో భారతీయ సంస్కృతి ప్రతిబింబించలేదు" అని స్పష్టం చేశారు. 14 మంది జ్యూరీ సభ్యులలో కేవలం నలుగురు మాత్రమే 'ధురంధర్'కు ఓటు వేశారని ఆయన తెలిపారు. మరోవైపు, భారత్ తరఫున ఆస్కార్ బరిలో నిలవనున్న 'గోంధాల్' చిత్రాన్ని సంతోష్ దవాఖర్ రచించి, దర్శకత్వం వహించారు. మహారాష్ట్రలో అర్ధరాత్రి నిర్వహించే 'గోంధాల్' అనే సంప్రదాయ ఆచారాలు, జానపద కళల నేపథ్యంలో ఈ థ్రిల్లర్ రూపుదిద్దుకుంది. చిత్రంలో భారతీయ సంస్కృతిని, సంప్రదాయాలను బలంగా చూపించడం జ్యూరీని ఎంతగానో ఆకట్టుకుంది.




ఈ చిత్రం ఇప్పటికే పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ప్రశంసలు అందుకుంది. 2025లో జరిగిన 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఐఎఫ్ఎఫ్ఐ)లో దర్శకుడు సంతోష్ దవాఖర్ ఉత్తమ దర్శకుడిగా సిల్వర్ పీకాక్ అవార్డును గెలుచుకున్నారు. ఈ చిత్రంలో కిషోర్ కదమ్, ఇషితా దేశ్‌ముఖ్, యోగేష్ సోహోని ప్రధాన పాత్రలు పోషించగా, ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా సంగీతం అందించారు.

ఈ ఏడాది ఆస్కార్ ఎంట్రీ కోసం మొత్తం 33 చిత్రాలు పోటీపడ్డాయి. వీటిలో 14 హిందీ, 4 మరాఠీ, 4 తెలుగు, 3 గుజరాతీ, 3 తమిళ చిత్రాలతో పాటు మలయాళం, నేపాలీ, నాగాలాండ్ నుంచి ఒక్కో సినిమా ఉన్నాయి. చివరి దశలో 'గోంధాల్', 'అంగ్', 'మైనే వాపస్ ఆయుంగా' అనే మూడు చిత్రాలు నిలవగా, తుది ఎంపికలో జ్యూరీ 'గోంధాల్' వైపే మొగ్గు చూపింది.

ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా వచ్చిన 'ధురంధర్' ఫ్రాంచైజీ, 2025 డిసెంబర్, 2026 మార్చిలో రెండు భాగాలుగా విడుదలై ప్రపంచవ్యాప్తంగా భారీ విజయం సాధించింది. అయినప్పటికీ వాణిజ్య విజయాల కన్నా సాంస్కృతిక ప్రాధాన్యతకే జ్యూరీ పెద్దపీట వేయడంతో ఈ ప్రతిష్ఠాత్మక అవకాశం మరాఠీ చిత్రానికి దక్కింది.

## జీవితంపై అమితాబ్ పాఠం..



బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ తన బ్లాగ్ వేదికగా జీవితానికి సంబంధించిన ఒక ముఖ్యమైన పాఠాన్ని పంచుకున్నారు. నిరంతర ప్రయత్నం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, జీవితంలోని సవాళ్లను ఆయన ఒక ఆటోమేటిక్ లిఫ్ట్ డోర్‌తో పోల్చారు. ఆయన వ్యక్తం చేసిన ఈ అభిప్రాయాలు ప్రస్తుతం ఎంతోమందికి స్ఫూర్తినిస్తున్నాయి.ఈ సందర్భంగా ఆయన ఒక ఆసక్తికరమైన విషయాన్ని ప్రస్తావించారు. "కొన్ని పనులు చెప్పకుండానే జరిగిపోతాయి, మరికొన్ని చెబితే జరుగుతాయి, ఇంకొన్ని కాస్త ఒత్తిడి చేస్తే గానీ పూర్తి కావు. అయితే, ఏదో ఒక మార్గంలో పని జరగడం మాత్రం ఖాయం" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. దీనిని వివరిస్తూ లిఫ్ట్ డోర్ ఉదాహరణను ఆయన వివరించారు. "లిఫ్ట్ ఆటోమేటిక్ డోర్ కొద్దిసేపటి తర్వాత దానంతట అదే మూసుకుపోతుంది. మనం లోపలికి ప్రవేశించడంలో ఆలస్యం చేస్తే, అది మూసుకోబోతుంది. కానీ ఆ సమయంలో ఒక చిన్న వేలు అడ్డుపెట్టినా చాలు, అది తిరిగి తెరుచుకుంటుంది" అని పేర్కొన్నారు.ఈ ఉదాహరణను జీవితానికి అన్వయిస్తూ.. "జీవితంలో కూడా అంతే. ఒక చిన్న ప్రయత్నం సైతం మూసుకుపోయిన తలుపులను తెరుస్తుంది. ఆ ప్రయత్నం ఒక వేలు పెట్టినంత స్వల్పమైనా సరే, ఫలితం ఉంటుంది. ప్రయత్నించకుండా ఏదీ లభించదు! నిరంతరం ప్రయత్నిస్తూనే ఉండండి... ఏదో ఒక రోజు ఆ తలుపు విసిగిపోయి తనంతట తానుగా తెరుచుకుంటుంది" అని అమితాబ్ తన సందేశాన్ని ముగించారు. ఎంత చిన్నదైనా సరే, నిరంతరం చేసే ప్రయత్నం చివరికి మూసుకుపోయిన అవకాశాల తలుపులను సైతం తెరుస్తుందన్నదే ఆయన మాటల సారాంశం.

## ప్రతి సీన్ సర్‌ప్రైజ్ చేస్తుంది...

### 'హతః' చాలా స్పెషల్: కిరణ్ అబ్బవరం



యువ హీరో కిరణ్ అబ్బవరం నటుడిగానే కాకుండా నిర్మాతగానూ ప్రయాణం సాగిస్తుండడం తెలిసిందే. ఆయన తన సొంత నిర్మాణ సంస్థ 'కేఏ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై పౌర్ణమి ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి 'హతః' అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనుష్ గోరక్ దర్శకత్వం వహిస్తున్న ఈ మిస్టికల్ థ్రిల్లర్ మూవీ టీజర్‌ను హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఘనంగా విడుదల చేశారు. నవంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా, ప్రతి ప్రేక్షకుడిని ఆశ్చర్యపరిచేలా ఉంటుందని కిరణ్ అబ్బవరం ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, ""హతః' మాకు చాలా ప్రత్యేకమైన చిత్రం. ఈ దీపావళికి ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని అందించబోతున్నాం. సినిమా చూస్తున్నంత సేపు తర్వాత ఏం జరుగుతుందనే ఉత్కంఠ ప్రతి సన్నివేశంలోనూ ఉంటుంది. సినిమా పూర్తయ్యాక, అందులోని లింక్ పాయింట్స్ గుర్తుకు తెచ్చుకోవడానికి నాకే పది నిమిషాలు పట్టింది. దర్శకుడిని అడిగి మరీ అన్ని విషయాలు తెలుసుకున్నాను. అంత లోతైన కథ ఇది. నేను నిర్మాతగా ఈ ప్రాజెక్టులోకి మధ్యలో అడుగుపెట్టాను. ప్రాంతీయ బేధాలు లేకుండా అందరూ ఆస్వాదించేలా ఈ సినిమా ఉంటుంది, అందుకే అన్ని భాషల్లోనూ విడుదల చేస్తున్నాం" అని వివరించారు.చిత్ర దర్శకుడు అనుష్ గోరక్ మాట్లాడుతూ, "ఇది ఒక మిస్టికల్ థ్రిల్లర్. హారర్ అంశాలు కూడా ఉంటాయి. కథలో చాలా రహస్యాలు ఉన్నాయి, వాటిని థియేటర్లలో చూస్తేనే ఆ అనుభూతి దక్కుతుంది" అని తెలిపారు. మరో నిర్మాత శివశంకర నాయుడు మాట్లాడుతూ, "ఎలాంటి ప్రాంతీయ హద్దులు లేని అరుదైన సినిమా ఇది. ఏ ప్రాంతం వారు చూసినా తమ కథలాగే అనిపిస్తుంది. సాంకేతికంగా ఉన్నత స్థాయిలో ఉంటుంది" అని అన్నారు.బిగ్ బాస్ షోకి వెళ్లకముందే ఈ చిత్రంలో నటించానని నటి తనూజ పుట్టుస్వామి తెలిపారు. మూడేళ్ల తమ ప్రయాణం గురించి, దర్శకుడి విజన్ గురించి ఆమె వివరించారు. కో-ప్రొడ్యూసర్, నటుడు కుష్లు మాట్లాడుతూ, విజువల్స్ హాలీవుడ్ స్థాయిలో ఉన్నాయని, అనుష్ లాంటి దర్శకులు టాలీవుడ్‌కు అవసరమని అన్నారు.రెహమాన్, కుష్లు, తనూజ పుట్టుస్వామి, నమ్రిత కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని కిరణ్ అబ్బవరం సమర్పణలో శివశంకర నాయుడు నిర్మిస్తున్నారు. జేసిన్ జార్జ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నవంబర్ 6న థియేటర్లలో ప్రేక్షకులకు సరికొత్త థ్రిల్‌ను పంచేందుకు సిద్ధమవుతోంది.



## బ్లాక్ డ్రెస్‌లో హీట్ పెంచేసిన మృణాల్ ఠాకూర్..

తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సీతారామం'తో చెరగని ముద్ర వేసుకున్న అందాల భామ మృణాల్ ఠాకూర్, తాజాగా పోస్ట్ చేసిన హాట్ పిక్స్‌తో సోషల్ మీడియాలో సెగలు రేపుతోంది. క్లాసీ బ్లాక్ డ్రెస్‌లో తనదైన స్టైల్ మార్క్ చూపిస్తూ ఈ ముద్దుగుమ్మ ఇచ్చిన పోజులు నెటిజన్లను అవాక్కయ్యేలా చేస్తున్నాయి. సింపుల్ అండ్ ఎలిగెంట్ లుక్‌లో దేవకన్యలా మెరిసిపోతున్న మృణాల్ పిక్స్ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అవుతూ ఫ్యాన్స్‌ను తీవ్రంగా ఆకట్టుకుంటున్నాయి.ఈ ప్రత్యేక ఫోటోషూట్ కోసం మృణాల్ ఠాకూర్ 'షాహిన్ మన్నన్' బ్రాండ్‌కు చెందిన ప్యాపీ ఫ్లవర్ బ్లౌజ్ అండ్ స్టేట్‌మెంట్ స్కర్ట్ అవుట్‌ఫిట్‌ను ఎంచుకుంది. ఇక ఫుల్ స్లీవ్స్ క్రాప్డ్ బ్లౌజ్, దానికి తగ్గట్టుగా ఉన్న హై-వేస్ట్ ఫుల్లీ ఫ్లేర్డ్ స్కర్ట్‌పై కింద భాగంలో ఎరుపు రంగు పూల ఎంబ్రాయిడరీ వర్క్ ఆమె లుక్‌కు గ్రాండ్ అప్పీల్‌ను తెచ్చిపెట్టింది. నడుము వద్ద సన్నని బెల్ట్, డోప్ కట్స్‌తో మృణాల్ ఎంతో రాయల్‌గా మెరిసిపోయింది నెట్టింట లైకుల వర్షం: ఈ అద్భుతమైన పిక్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయగానే ఫ్యాన్స్ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. "బ్రీత్‌టేకింగ్ ప్రిన్సెస్", "అబ్సల్యూట్లీ స్టన్నింగ్ అండ్ గార్జియస్", "బ్లాక్ కలర్‌లో నీ అందం వేరే లెవెల్" అంటూ నెటిజన్లు పొగడ్తలతో నింపేస్తున్నారు. వెలుతురులో చిరునవ్వుతో ఉన్న మృణాల్ పిక్స్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచాయి. బుల్లితెర నుంచి స్టార్ హీరోయిన్ వరకు : మహారాష్ట్రకు చెందిన మృణాల్ ఠాకూర్, 'కుంకుమ భాగ్య' సీరియల్‌తో మంచి పాపులారిటీ సాధించి, 'లవ్ సోనియా' చిత్రంతో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. 'సుపర్ 30', 'బాట్లా హౌస్' చిత్రాల్లో నటిగా మెప్పించిన ఈ భామ, 'సీతారామం'తో పాన్ ఇండియా లెవెల్లో భారీ క్రేజ్ సంపాదించుకుంది. ఇక ఆ తర్వాత 'హాయ్ నాన్న', 'జర్సీ', 'ది ఫ్యామిలీ స్టార్' వంటి చిత్రాలతో వరుస విజయాలు అందుకుంది.! ఇక రీసెంట్ గా సిద్ధాంత్ చతుర్వేదితో కలిసి 'దో దివానే షెహర్ మే', అడివి శేష్ సరసన బైలింగువల్ డ్రామా 'డెకాయిట్: ఏ లవ్ స్టోరీ', వరుణ్ ధావన్‌తో కలిసి 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' చిత్రాల్లో నటించి మంచి సక్సెస్ అందుకుంది..ఇక తన అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్‌తో పాటు విభిన్నమైన పాత్రలతో ఆకట్టుకుంటున్న మృణాల్ ఠాకూర్, రాబోయే రోజుల్లో అన్ని భాషల్లోనూ మరిన్ని భారీ విజయాలు సాధించాలని అభిమానులు కోరుకుంటున్నారు.



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com